PEN POWER 12 YEARS JOURNEY 2014 - 2026 ప్రశ్నించడం మన హక్కు
విశాఖపట్నం | హైదరాబాద్ | ఉభయ గోదావరి | ఎన్. టి. ఆర్ | గుంటూరు | ప్రకాశం | నెల్లూరు | తిరుపతి | చిత్తూరు | కడప

# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక PEN POWER TELUGU DAILY ప్రశ్నించడం మన హక్కు

సంపుటి : 1 సంచిక : 256 పేజీలు :8 సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) ప్రచురణ : చిత్తూరు బుధవారం 23 సెప్టెంబర్ 2026 వెల : 5/-రూ ॥

VOLUME :1 ISSUE :256 PAGES :8 EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) PUBLISHED : CHITTOOR WED 23 SEPTEMBER 2026 PRICE : 5/- RS

Simultaneously Published form Chittoor,Srikakulam,Ongole,Visakhapatnam,Kakinada,West Godavari,Bapatla,Narasarao Peta, Ongole, SPSR Nellore, Tirupati, YSR Kadapa,Circulated by : manyam,Vizianagaram,East Godavari, Eluru,Guntur,Kurnool,Anantapur




## డేట్, టైమ్ ఫిక్స్ చేసుకొని మాట్లాడుకుందాం..

### వైసీపీకి మంత్రి నారా లోకేశ్ సవాల్

- ఎక్కడున్నా పట్టుకొచ్చి జైల్లో వేస్తామని హెచ్చరిక
- తనపై కోపం ఉంటే నేరుగా తేల్చుకోవాలని సవాల్
- డీఎస్సీ, ఏపీపీఎస్సీ, కల్తీ మద్యంపై చర్చకు సిద్ధమని వెల్లడి
- 150 రోజుల్లో 16 వేల టీచర్ పోస్టులు భర్తీ చేశామన్న లోకేశ్
- కార్యకర్తల కోసం ప్రమాద బీమా, రూ.175 కోట్ల సాయం

పెన్ పవర్ డెస్క్:ఉపాధ్యాయులపై దాడికి పాల్పడిన వారిలో ఏ ఒక్కరినీ వదిలిపెట్టబోమని టీడీపీ వర్కింగ్ ప్రెసిడెంట్ నారా లోకేశ్ స్పష్టం చేశారు. ఏపీలోనే కాదు.. అండమాన్, ఆస్ట్రేలియాలో ఉన్నా పట్టుకొచ్చి జైల్లో వేస్తామని హెచ్చరించారు. తనపై కోపం ఉంటే నేరుగా తనతో తేల్చుకోవాలని అన్నారు. డేట్, టైమ్ ఫిక్స్ చేసుకుని మాట్లాడుకుందామని చెప్పారు. డీఎస్సీతో పాటు ఏపీపీఎస్సీ, కల్తీ మద్యంపై కూడా చర్చిద్దామని సవాల్ చేశారు.

- మిగతా 2లో

## పట్టణాలే గ్రోత్ ఇంజిన్లు...

### ఆర్థిక వ్యవస్థకు గ్రోత్ ఇంజన్లుగా మారేలా చర్యలు తీసుకుంటున్నాం






- రూ.11,359 కోట్ల అభివృద్ధి పనులకు చంద్రబాబు శ్రీకారం
- రాష్ట్రంలోని 123 మున్సిపాలిటీలు, కార్పొరేషన్లలో పనులు
- పట్టణాలను ఆర్థిక వ్యవస్థకు గ్రోత్ ఇంజిన్లుగా తీర్చిదిద్దే లక్ష్యం
- 2027 నాటికి టిడ్కో ఇళ్ల నిర్మాణం పూర్తి చేస్తామని వెల్లడి
- ఇప్పటికే రూ.22,330 కోట్ల పనులు కొనసాగుతున్నాయి
- మరో 6 నెలల్లో రూ.17 వేల కోట్ల పనులు ప్రారంభిస్తామని ప్రకటన
- 2047 నాటికి ప్రతి మున్సిపాలిటీని స్వర్ణ మున్సిపాలిటీగా తీర్చిదిద్దే లక్ష్యం

పెన్ పవర్ డెస్క్:పట్టణాలే అభివృద్ధి కేంద్రాలుగా మారుతున్నా యని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వెల్లడించారు. దీన్ని దృష్టిలో పెట్టుకుని ప్రజా ప్రతినిధులు... అధికారులు ఆ దిశగా కృషి చేయాలని సూచించారు. రాష్ట్రంలోని పట్టణ ప్రాంతాల రూపురేఖలు మార్చేలా రూ.11,359 కోట్ల విలువైన అభివృద్ధి పనులకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మంగళవారం కుప్పం నుంచి వర్చువల్‌గా ప్రారంభించారు. రాష్ట్ర వ్యాప్తంగా 123 మున్సిపాలిటీలు, మున్సిపల్ కార్పొరేషన్లలో చేపట్టనున్న పనులకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు శ్రీకారం చుట్టారు.

**మున్సిపల్ చరిత్రలో సువర్ణ అధ్యాయాన్ని లిఖించాం**

రాష్ట్రవ్యాప్తంగా రూ.11,359 కోట్ల విలువైన అభివృద్ధి పనులు చేపట్టి రాష్ట్ర మున్సిపల్ చరిత్రలో సువర్ణ అధ్యాయాన్ని

- మిగతా 2లో



## పిఠాపురంలో రూ.1,500 కోట్ల అభివృద్ధి పండుగ

### నియోజకవర్గాన్ని మోడల్‌గా తీర్చిదిద్దుతామన్న పవన్

- చేబ్రోలులోని శ్రీ సీతారామస్వామి వారిని దర్శించుకున్న పవన్ కల్యాణ్
- కొత్తగా నిర్మించిన రథశాల, యాగశాల, కాలక్షేప మండపం, అన్నదాన హాలు పనులను పరిశీలించిన పవన్
- నాగులపల్లి సమగ్ర రక్షిత మంచినీటి పథకాన్ని ప్రారంభించిన డిప్యూటీ సీఎం

- మిగతా 2లో



## 2026 డిసెంబర్‌లో బంగ్లాదేశ్‌లో ఉంటా..

### జైలుకెళ్లేందుకు సిద్ధం

- ఉరిశిక్ష రాజకీయ ప్రేరేపితమని, జైలుకు వెళ్లేందుకైనా సిద్ధమని స్పష్టం
- అవామీ లీగ్ పార్టీని పునర్నిర్మించి, ప్రజాస్వామ్యాన్ని పునరుద్ధరించడమే లక్ష్యం
- బంగ్లాలో ఉగ్రవాదం ముప్పు తీవ్రంగా ఉందన్న మాజీ ప్రధాని
- తిరిగి వచ్చే విషయంపై ప్రభుత్వాలతో చర్చలు జరపలేదని వెల్లడి

- మిగతా 2లో

## ‘ఇంత పెద్ద ఆరోపణలు వస్తున్నా ఎందుకు మౌనం?’

### జగన్‌పై అచ్చెన్నాయుడు ఫైర్



- మద్యం కుంభకోణంపై జగన్ స్పందించాలన్న అచ్చెన్న
- రూ.3,200 కోట్ల అక్రమాలు జరిగాయని ఆరోపణ
- సత్యప్రసాద్ వాంగ్మూలాన్ని ప్రస్తావించిన మంత్రి
- జగన్ నివాసంలో నిర్ణయాలు జరిగాయని వాంగ్మూలం
- నగదు లావాదేవీలపై అచ్చెన్న ప్రశ్నలు

- మిగతా 2లో

## గురువులపై దాడి.. వైసీపీ దుర్మార్గానికి పరాకాష్ఠ



- ఉపాధ్యాయులపై దాడులు దుర్మార్గమన్న పల్లా శ్రీనివాసరావు
- బాధ్యులను ఉపేక్షించొద్దని ప్రభుత్వానికి విజ్ఞప్తి
- డీఎస్సీపై దుష్ప్రచారంతో అభ్యర్థులను దెబ్బతీసే కుట్ర అని వ్యాఖ్య
- స్పోర్ట్స్ కోటా టీచర్లపై ఆరోపణలు సరికాదన్న పల్లా
- గురువులను అవమానించే రాజకీయాలు మానుకోవాలని హితవు

- మిగతా 2లో



ట్రంప్ ద్వంద్వ ప్రమాణాలకు ఇది నిదర్శనం..

## మాజీ అధికారి విమర్శలు

పెన్ పవర్ డెస్క్: రష్యా నుంచి చమురు కొనుగోలు చేస్తోన్న భారత్‌పై 100 శాతం సుంకం విధిస్తామని హెచ్చరిస్తున్న అమెరికా.. రష్యా మిత్రదేశమైన

- మిగతా 2లో

## నిమ్స్ వైద్యుడి నివాసంలో ఏసీబీ సోదాలు..

# రూ.80కోట్ల ఆస్తుల గుర్తింపు

హైదరాబాద్ పెన్ పవర్ : నిమ్స్ వైద్యుడు, డిప్యూటీ సూపరింటెండెంట్ డాక్టర్ నోరి లక్ష్మీభాస్కర్ వద్ద భారీగా ఆస్తులు ఉన్నట్టు ఏసీబీ అధికారులు గుర్తించారు. లక్ష్మీ భాస్కర్ నివాసంతో పాటు మరో ఏడు ప్రాంతాల్లో ఏకకాలంలో సోదాలు నిర్వహించిన అధికారులు.. దాదాపు రూ.80 కోట్లకుపైగా విలువైన స్థిర, చరాస్తులను గుర్తించినట్టు సమాచారం.కూకట్‌పల్లిలో రెండు విలాసవంతమైన ఫ్లాట్లు, మణికొండ, పేట్ బషీర్‌బాద్, కూకట్‌పల్లిలో 5 అపార్ట్‌మెంట్లలో ఫ్లాట్లు, యాదాద్రి, నందిగామ, శామీర్‌పేట ప్రాంతాల్లో 4 ఓపెన్ ప్లాట్లు, విశాఖలో 800 గజాల స్థలం, బ్యాంకు ఖాతాల్లో రూ.41లక్షలు, పోస్టాఫీస్ ఖాతాల్లో రూ.12 లక్షల డిపాజిట్లు, ప్రైవేటు సంస్థలో రూ.35లక్షల మేర పెట్టుబడులతో పాటు 517 గ్రాముల బంగారం,

- మిగతా 2లో






## ఏఐ కాదు.. ఇకపై ‘సూపర్ ఇంటెలిజెన్స్’

పెన్ పవర్ డెస్క్:అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఐక్యరాజ్యసమితి సర్వసభ్య సమావేశంలో కీలక ప్రకటన చేశారు. కృత్రిమ మేధస్సును ఇకపై ‘సూపర్ ఇంటెలిజెన్స్’గా పిలవాలని ఆయన పేర్కొన్నారు.అమెరికా ప్రభుత్వ పత్రాల్లో ఇకపై ‘కృత్రిమ మేధస్సు’కు బదులుగా ‘సూపర్ ఇంటెలిజెన్స్’ అనే పదాన్ని

- మిగతా 2లో

## అలాగైతే 7 రోజుల్లో హర్మూజ్‌ను తెరుస్తాం



పెన్ పవర్ డెస్క్: అమెరికా–ఇరాన్ మధ్య దౌత్యపరమైన అంశాల్లో కీలక పరిణామాలు చోటుచేసుకుంటున్నాయి. ఇరాన్ అధ్యక్షుడు పెజెష్కియాన్ అమెరికా పర్యటన వేళ టెహ్రాన్ కీలక ప్రకటన చేసింది.

- మిగతా 2లో

## విజయ్ ప్రభుత్వాన్ని కూల్చే ఉద్దేశం లేదు

- విజయ్ ప్రభుత్వాన్ని అస్థిరపరిచే ఆలోచన లేదన్న సీపీఐ
- ప్రజా తీర్పును గౌరవించి బయటి నుంచి మద్దతు ఇస్తున్న వామపక్షాలు
- ఉప ఎన్నికల్లో టీవీకేకు వ్యతిరేకంగా సొంతంగా పోటీ
- విభేదాలు ఉన్నప్పటికీ ప్రభుత్వానికి మద్దతు కొనసాగుతుందని స్పష్టత



పెన్ పవర్ డెస్క్:తమిళనాడులో ముఖ్యమంత్రి విజయ్ నేతృత్వంలోని తమిళగ వెట్రి కళగం (టీవీకే) ప్రభుత్వానికి బయటి నుంచి మద్దతు తెలుపుతున్న వామపక్షాలు కీలక ప్రకటన చేశాయి. ప్రభుత్వ స్థిరత్వానికి ఎలాంటి విఘాతం కలిగించే ఉద్దేశం

- మిగతా 2లో

## ‘వందేమాతరం పాడకపోతే...’

### సుప్రీం కోర్టు సంచలన వ్యాఖ్యలు

- వందేమాతరం పాడనంత మాత్రాన క్రిమినల్ చర్యలు కుదరవన్న సుప్రీంకోర్టు
- మతపరమైన, మనస్సాక్షికి సంబంధించిన అభ్యంతరాలకు రక్షణ
- జాతీయ గీతంగా వందేమాతరం హోదాను ప్రశ్నించలేమని స్పష్టీకరణ
- గాయకుడు టీఎం కృష్ణ పిటిషన్‌పై విచారణ సందర్భంగా కీలక వ్యాఖ్యలు

- మిగతా 2లో






## 2026 డిసెంబర్‌లో బంగ్లాదేశ్‌లో ఉంటా..
# జైలుకెళ్లేందుకు సిద్ధం

బంగ్లాదేశ్ మాజీ ప్రధానమంత్రి షేక్ హసీనా కీలక ప్రకటన చేశారు. 2026 డిసెంబర్ నాటికి తాను తప్పకుండా స్వదేశానికి తిరిగి వెళ్తానని ఆమె స్పష్టం చేశారు. తాను ఎప్పుడు వెళతాననే దానికంటే, ఏ విధంగా వెళతాననేదే అత్యంత ప్రధానమని ఆమె వ్యాఖ్యానించారు. ఒక ఆంగ్ల వార్తా సంస్థకు ఇచ్చిన ప్రత్యేక ఇంటర్వ్యూలో హసీనా ఈ విషయాలను వెల్లడించారు. తన పునరాగమనం శాంతియుత మార్గంలో, చట్టబద్ధంగానే ఉండాలని తాను ఆకాంక్షిస్తున్నట్లు తెలిపారు. 2025 నవంబర్‌లో బంగ్లాదేశ్ ట్రిబ్యునల్ తనకు మరణశిక్ష విధించడాన్ని హసీనా తీవ్రంగా ఖండించారు. అది పూర్తిగా రాజకీయ ప్రేరేపితమని, అన్యాయమైన తీర్పు అని ఆమె ఆరోపించారు. తన నిష్క్రమణ అనంతరం కొలువుదీరిన ప్రస్తుత ప్రభుత్వాన్ని రాజ్యాంగ విరుద్ధమైనదిగా, తనపై జరుగుతున్న విచారణను ఒక ప్రహసనంగా ఆమె అభివర్ణించారు. తన రాజకీయ పోరాటంలో భాగంగా జైలుకు వెళ్లేందుకైనా తాను సిద్ధంగా ఉన్నానని ఈ సందర్భంగా ఆమె తేల్చిచెప్పారు.

ప్రస్తుతం రాజకీయ కార్యకలాపాలపై నిషేధం ఎదుర్కొంటున్న తన 'అవామీ లీగ్' పార్టీని పునర్నిర్మించడం, పార్టీ శ్రేణులతో సంబంధాలను తిరిగి బలోపేతం చేసుకోవడంపై దృష్టి సారిస్తానని హసీనా వివరించారు. బంగ్లాదేశ్‌లో ప్రజాస్వామ్య పాలనను పునరుద్ధరించడమే తన ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. ప్రస్తుతం బంగ్లాదేశ్‌లో ఉగ్రవాద, తీవ్రవాద శక్తుల నుంచి ముప్పు పొంచి ఉందని, ఇది కేవలం ఆ దేశ అంతర్గత సమస్య మాత్రమే కాదని, ఒక తీవ్రమైన ప్రాంతీయ ముప్పు అని ఆమె హెచ్చరించారు. అయితే, తన పునరాగమన ప్రణాళికలకు సంబంధించిన పూర్తి వివరాలు ఇంకా ఖరారు కాలేదని ఆమె వెల్లడించారు. ఈ విషయంపై బంగ్లాదేశ్ లేదా భారత ప్రభుత్వాలతో తాను ఇప్పటి వరకు ఎలాంటి అధికారిక లేదా అనధికారిక చర్చలు జరపలేదని హసీనా స్పష్టం చేశారు.

## గురువులపై దాడి.. వైసీపీ దుర్మార్గానికి పరాకాష్ఠ

విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పి భావితరాలను తీర్చిదిద్దే ఉపాధ్యాయులపై వైసీపీ శ్రేణులు దాడులకు పాల్పడటం దుర్మార్గమని టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు, గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు మండిపడ్డారు. విజయవాడలోని శాప్ కార్యాలయం వద్ద డీఎస్సీ స్పోర్ట్స్ కోటా నియామకాలపై వైసీపీ చేపట్టిన ఆందోళన సందర్భంగా చోటుచేసుకున్న ఉద్రిక్తతపై ఆయన స్పందించారు. పాఠాలు చెప్పే గురువులపై చేయిచేసుకోవడం హేయమని, బాధ్యులను ఉపేక్షించకూడదని అన్నారు. ఉపాధ్యాయులను అవమానించే రాజకీయాలు మానుకోవాలని సూచించారు. ఉపాధ్యాయులు అంటే గౌరవం లేని వైసీపీ నేతలు ఉద్యోగాలు సాధించిన టీచర్లను అవమానించడంతో పాటు దాడులకు దిగారని పల్లా విమర్శించారు. క్రీడల్లో ప్రతిభ చాటి పతకాలు సాధించి, కష్టపడి చదివి డీఎస్సీ ద్వారా ఉద్యోగాలు పొందిన వారిపై అనుమానాలు రేకెత్తించడం సరికాదన్నారు. స్పోర్ట్స్ కోటా టీచర్లు తమ వద్ద ఉన్న ధ్రువపత్రాలు, పతకాలు నిజమైనవేనని వెల్లడించినా రాజకీయ రాద్ధాంతం చేయడం దేనికని ప్రశ్నించారు. ఉపాధ్యాయ వృత్తి సాధారణ ఉద్యోగం కాదని పల్లా అన్నారు. ఒక టీచర్ వెనుక ఎన్నో సంవత్సరాల కఠోర శ్రమ, చదువు, పోటీ, కుటుంబం ఆశలు ఉంటాయని చెప్పారు. విద్యార్థులకు పాఠాలు చెప్పడంతో పాటు వారి వ్యక్తిత్వాన్ని తీర్చిదిద్దే మార్గదర్శకులుగా గురువులు నిలుస్తారని పేర్కొన్నారు. అలాంటి ఉపాధ్యాయులను రోడ్లపైకి లాగి అవమానించడం, దాడులకు పాల్పడటం సరికాదన్నారు.

డీఎస్సీ నియామకాలపై వైసీపీ చేస్తున్న ఆరోపణలు రాజకీయ రాద్ధాంతంగా మారాయని పల్లా అన్నారు. జగన్‌రెడ్డికి విద్యారంగంపై, ఉపాధ్యాయులపై గౌరవం లేదని విమర్శించారు. కరోనా సమయంలో ఉపాధ్యాయులను మద్యం దుకాణాల వద్ద కాపలా పెట్టిన తీరును ఆయన ప్రస్తావించారు. డీఎస్సీపై ఆరోపణలు ఉంటే ఆధారాలతో సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేయాలని సూచించారు. చంద్రబాబు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం డీఎస్సీ ద్వారా 16 వేల ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేసి యువతకు ఉద్యోగ భరోసా కల్పించిందని పల్లా తెలిపారు. మంత్రి నారా లోకేశ్ చొరవతో విద్యారంగంలో సంస్కరణలు చేపడుతున్నామని చెప్పారు. రాజకీయ జోక్యానికి తావులేకుండా పాఠశాలలను అభివృద్ధి చేసే దిశగా ప్రభుత్వం ముందుకు సాగుతోందన్నారు. విద్యార్థుల భవిష్యత్తు, ఉపాధ్యాయుల సంక్షేమం, యువతకు ఉద్యోగ అవకాశాల కల్పనకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. గురువులపై దాడి చేసిన వారిని గుర్తించి చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని పల్లా కోరారు. ఇలాంటి ఘటనలను ఉపేక్షించకూడదని స్పష్టం చేశారు. ఉపాధ్యాయులను కించపరిచే రాజకీయాలు మానుకోవాలని జగన్‌రెడ్డికి హితవు పలికారు. ఎన్ని అడ్డంకులు ఎదురైనా విద్య, ఉద్యోగ రంగాల్లో కూటమి ప్రభుత్వం చేపడుతున్న సంస్కరణలు కొనసాగుతాయని తెలిపారు.

## ట్రంప్ ద్వంద్వ ప్రమాణాలకు ఇది నిదర్శనం.. మాజీ అధికారి విమర్శలు

- మొదటి పేజి తరువాయి

బెలారస్ ( నుంచి పొటాష్ కొనుగోలు ఒప్పందానికి ప్రయత్నిస్తుండటంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఈ నేపథ్యంలో అమెరికా విదేశాంగ శాఖ మాజీ అధికారి ఇవాన్ ఫైగెన్‌బామ్ ఎక్స్ వేదికగా స్పందించారు. "రష్యాతో సన్నిహిత సంబంధాలు కలిగిన బెలారస్‌తో భారీ పొటాష్ డీల్‌కు ప్రయత్నిస్తున్న యూఎస్.. ఆ దేశం నుంచి చమురు కొనుగోలు చేస్తోన్న భారత్‌పై సుంకం విధిస్తామని బెదిరించడం ద్వంద్వ ప్రమాణాలకు నిదర్శనం. ఉక్రెయిన్ యుద్ధానికి భారత్‌ను బాధ్యులుగా చిత్రీకరించడం సరికాదు. రష్యా చమురు కొనుగోళ్లను పూర్తిగా నిలిపివేయాలని అమెరికా ఒత్తిడి చేయడం భారత విదేశాంగ విధానంలో జోక్యం చేసుకోవడమే. మాస్కోను యుద్ధం ఆపేలా చేయడంలో పాశ్చాత్య దేశాలు, ట్రంప్ విఫలమైనందుకు భారత్‌ను నిందించడం సరికాదు. ఇరు దేశాల సంబంధాలపై ఇలాంటి వైఖరి ప్రతికూల ప్రభావం చూపుతుంది. భారత్‌ను చైనాతో కలిపి చూడటం యూఎస్‌కు మేలు చేయదు" అని పేర్కొన్నారు. బెలారస్ నుంచి భారీగా పొటాష్(ఞాశ్ఖుంప్త్ర) కొనుగోలు చేసేందుకు ఒప్పందం చేసుకోనున్నట్లు ట్రంప్ (ఞశీఖుశ్రీస ఎతీబఎజూ) సోమవారం ప్రకటించారు. ప్రస్తుతం కెనడా (ఝుఖుఖు) నుంచి కొనుగోలు చేస్తున్న దానికంటే తక్కువ ధరకు లభిస్తుందని తెలిపారు. అమెరికా పొటాష్ దిగుమతుల్లో కెనడా వాటా 2024లో 79 శాతంగా ఉంది. రష్యా నుంచి 11 శాతం, బెలారస్ నుంచి 4 శాతం దిగుమతులు జరిగాయని అమెరికా జియోలాజికల్ సర్వే వెల్లడించింది. మరోవైపు రష్యా నుంచి భారీగా చము రు కొనుగోలు చేస్తుండటంతో భారత్‌పై అమెరికా కొత్త చట్టం ప్రభావం పడే అవకాశం ఉంది.

## అలాగైతే 7 రోజుల్లో హర్మూజ్‌ను తెరుస్తాం

- మొదటి పేజి తరువాయి

అగ్రరాజ్యం తన సైనిక బలగాల మోహరింపును తగ్గించే దిశగా చర్యలు చేపడితే.. 7 రోజుల్లో హర్మూజ్ జలసంధి ని తిరిగి తెరుస్తామని పేర్కొంది. ఇరాన్, అమెరికాల మధ్య మధ్యవర్తిత్వం వహించే ప్రయత్నాలలో భాగమవుతున్న దేశాలతో సంప్రదింపులు జరపడానికి.. ఈ వారం న్యూయార్క్‌లో జరగనున్న ఐక్యరాజ్యసమితి సర్వసభ్య సమావేశాలను వినియోగించుకోవాలని ఇరాన్ భావిస్తోంది. ఈ ప్రతిపాదనను సుప్రీం లీడర్ మొజ్తబా ఖమేనీ, సుప్రీం నేషనల్ సెక్యూరిటీ కౌన్సిల్ సైతం ఆమోదించారన్నారు. నిర్దేశిత కాలంలోగా వాషింగ్టన్ ఓడరేవుల దిగ్బంధనాన్ని ఎత్తివేయకపోతే..అమెరికా స్థావరాలను మరోసారి లక్ష్యం చేసుకోవాల్సి వస్తుందని హెచ్చరించింది. భద్రతా మండలి నిర్దేశించిన 45 రోజుల గడువు సమీపిస్తున్న నేపథ్యంలో ఈ తాజా ప్రతిపాదన వచ్చింది.

## పిఠాపురంలో రూ.1,500 కోట్ల అభివృద్ధి పండుగ

కాకినాడ జిల్లా పిఠాపురం నియోజకవర్గంలో ఆంధ్రప్రదేశ్ ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ రెండో రోజు విస్తృతంగా పర్యటించారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీల అమలుతో పాటు నియోజకవర్గాన్ని రాష్ట్రంలోనే ఒక మోడల్ నియోజకవర్గంగా తీర్చిదిద్దేందుకు రూ.1,500 కోట్ల అంచనా వ్యయంతో పలు అభివృద్ధి, సంక్షేమ ప్రాజెక్టులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. పర్యటనలో భాగంగా గొల్లప్రోలు మండలం చేబ్రోలులోని శ్రీ సీతారామస్వామి వారిని దర్శించుకుని, ఏకాదశి వ్రతాచరణ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయాభివృద్ధికి కేటాయించిన రూ.90 లక్షల నిధులతో నూతనంగా నిర్మించిన రథశాల, యాగశాల, కాలక్షేప మండపం, అన్నదాన హాలు పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. అనంతరం యు.కొత్తపల్లి మండలంలో రూ.9.59 కోట్లతో పునరుద్ధరించిన నాగులపల్లి సమగ్ర రక్షిత మంచినీటి పథకాన్ని ప్రారంభించి, 52 ఆవాసాలలోని సుమారు 97 వేల మంది ప్రజలకు స్వచ్ఛమైన తాగునీటిని అందుబాటులోకి తెచ్చారు. కొండేవారంలో ఇంటింటి కుళాయి కనెక్షన్లను స్వయంగా పరిశీలించారు. ఆర్ఆర్ బీహెచ్ఆర్ మైదానంలో నిర్వహించిన భారీ బహిరంగ సభలో పాల్గొన్న పవన్ కల్యాణ్, స్వయం సహాయక సంఘాలకు రూ.120 కోట్ల రుణాల చెక్కులు, లబ్ధిదారులకు క్రమబద్ధీకరణ ఇళ్ల పట్టాలు, మత్స్యకారులకు లైఫ్ జాకెట్లు, పదో తరగతి ప్రతిభావంతులకు ల్యాప్‌టాప్‌లను పంపిణీ చేశారు. పిఠాపురం పట్టణంలో శాశ్వత డంపింగ్ యార్డు సమస్య పరిష్కారం, రూ.225 కోట్లతో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థ నిర్మాణం, రూ.34 కోట్లతో దేవాలయాల పునరుద్ధరణ, రూ.323 కోట్లతో ఉప్పాడ తీర ప్రాంత రక్షణ గోడ వంటి కీలక ప్రాజెక్టులను వేగవంతం చేస్తున్నట్లు స్పష్టం చేశారు. ఈ సందర్భంగా రైతులు పవన్ కల్యాణ్‌కు నాగలిని కానుకగా ఇచ్చి తమ కృతజ్ఞతలు తెలిపారు.

# పట్టణాలే గ్రోత్ ఇంజిన్లు...

- మొదటి పేజి తరువాయి

లిఖించామని సీఎం చంద్రబాబు నాయుడు అన్నారు. రెండేళ్లుగా సంక్లిష్ట పరిస్థితులను అధిగమిస్తూ రాష్ట్రాన్ని అభివృద్ధి దిశగా నడిపిస్తున్నామని చెప్పారు. పట్టణ ప్రాంతాలు ఆర్థిక వ్యవస్థకు గ్రోత్ ఇంజన్లుగా మారేలా చర్యలు తీసుకోవాలని సీఎం సూచించారు. పట్టణాల్లో లివబిలిటీ మెరుగుపడటంతో పాటు ఆహ్లాదకరమైన, ఆరోగ్యకరమైన వాతావరణం ఉండేలా అభివృద్ధి చేయాలని చెప్పారు. పట్టణాల్లో వీకెండ్ ఎకానమీ విపరీతంగా పెరుగుతుందని సీఎం వివరించారు. ప్రజలు తమకు వచ్చే ఆదాయంలో 61 శాతం డబ్బును వారాంతాల్లో ఖర్చు పెడుతున్నారని... అలాగే రవాణా నిమిత్తం 71 శాతం ఖర్చు పెడుతున్నారని వెల్లడించారు. దీనిపై అధికారులు.. ప్రజా ప్రతినిధులు మరింత అధ్యయనం చేయాలని సూచించారు. దీనికి అనుగుణంగా వారాంతాల్లో ఆర్థిక కార్యకలాపాలు పెరిగేలా చర్యలు చేపట్టాలని సూచించారు. గృహవసతి, రవాణా వంటి అవసరాలపై పట్టణ ప్రజలు పెద్ద మొత్తంలో ఖర్చు చేస్తున్న నేపథ్యంలో టిడ్కో ఇళ్లతో పాటు స్త్రీశక్తి వంటి కార్యక్రమాలను చేపట్టామని తెలిపారు. మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్-అర్బన్ డెవలప్మెంట్ విభాగం... అర్బన్ ప్రాస్పెరిటీ విభాగంగా పని చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సూచించారు.

### టిడ్కో గృహాలు... ఇంటింటికి తాగు నీరు

2027 నాటికి రాష్ట్రంలోని టిడ్కో గృహాల నిర్మాణాన్ని పూర్తి చేస్తామని సీఎం చంద్రబాబు నాయుడు ప్రకటించారు. విశాఖ నగరంలో 28,500 కుటుంబాలకు ఇప్పటికే ఇళ్ల పట్టాలు ఇచ్చామని, అభ్యంతరాలు లేని ప్రాంతాల్లో మరిన్ని పట్టాలు ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నామని తెలిపారు. పట్టణ ప్రజలకు 24 గంటలూ సురక్షితమైన తాగునీరు అందించే లక్ష్యంతో జల్ జీవన్ మిషన్‌ను పూర్తి చేయాలని సీఎం ఆదేశించారు. భవన నిర్మాణ అనుమతులను వేగంగా మంజూరు చేస్తున్నామని, పట్టణాభివృద్ధిలో పలు సంస్కరణలు చేపట్టామని చెప్పారు. స్వచ్ఛాంధ్ర--స్వర్ణాంధ్ర కార్యక్రమాల ద్వారా పట్టణాలను పరిశుభ్రంగా తీర్చిదిద్దుతున్నామని సీఎం తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా 143 లక్షల టన్నుల చెత్తను తొలగించామని, ప్రస్తుతం రెండు వేస్ట్ టు ఎనర్జీ ప్లాంట్లు పనిచేస్తున్నాయని చెప్పారు. మరో నాలుగు ప్లాంట్ల నిర్మాణాన్ని త్వరలో పూర్తి చేస్తామని వెల్లడించారు. ఘన వ్యర్థాలను రీసైక్లింగ్ విధానంలో శాస్త్రీయంగా నిర్వహిస్తూ మున్సిపాలిటీల్లో మురుగునీరు, చెత్త లేకుండా పరిశుభ్రంగా ఉంచాలని అధికారులను సీఎం చంద్రబాబు నాయుడు ఆదేశించారు.

### హైబ్రీడ్ యాన్యుటీ పద్ధతుల్లో అభివృద్ధి పనులు

ప్రస్తుతం ప్రారంభించిన పనులతో కలిపి పట్టణ ప్రాంతాల్లో రూ.50 వేల కోట్ల విలువైన పనులకు ప్రతిపాదనలు సిద్ధం చేశామని, ఇవన్నీ పూర్తయితే రాష్ట్ర పట్టణ ప్రాంతాల దశ, దిశ మారుతుందని సీఎం చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు. ఇప్పటికే రూ.22,330 కోట్ల విలువైన పనులు కొనసాగుతున్నాయని, మరో ఆరు నెలల్లో రూ.17 వేల కోట్ల పనులను ప్రారంభించనున్నట్లు తెలిపారు. హైబ్రిడ్ యాన్యుటీ మోడల్‌లో తొలిసారిగా పట్టణాభివృద్ధి పనులు చేపడుతున్నామని సీఎం తెలిపారు. పట్టణ స్థానిక సంస్థలపై ఆర్థిక భారం పడకుండా ఈ విధానంలో పనులు చేపడుతున్నట్లు చెప్పారు. 123 మున్సిపాలిటీల పరిధిలో రూ.7,469 కోట్లతో, గ్రేటర్ విశాఖపట్నం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో రూ.3,890 కోట్లతో పనులు చేపడుతున్నట్లు వెల్లడించారు. ఈ ప్రాజెక్టులో భాగంగా రూ.4,656 కోట్లతో రహదారులు, రూ.88 కోట్లతో సెంట్రల్ మీడియన్లు, రూ.247 కోట్లతో వీధి దీపాలు, రూ.509 కోట్లతో పార్కుల అభివృద్ధి చేపట్టనున్నారు. మొత్తం సుమారు 2,165 కిలోమీటర్ల రహదారులు, 502 పార్కులు, 210 కిలోమీటర్ల సెంట్రల్ మీడియన్లు, 391 కిలోమీటర్ల స్ట్రీట్ లైటింగ్, 300 కిలోమీటర్ల సీవరేజీ పనులు చేపట్టనున్నారు. 2047 నాటికి ప్రతి మున్సిపాలిటీని స్వర్ణ మున్సిపాలిటీగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా పనిచేయాలని సీఎం చంద్రబాబు ప్రజాప్రతినిధులు, మున్సిపల్ కమిషనర్లు, అధికారులకు దిశానిర్దేశం చేశారు. పట్టణ ప్రాంతాల్లో పెద్ద ఎత్తున అభివృద్ధి పనులు చేపడుతున్న మున్సిపల్ శాఖ మంత్రి నారాయణ, అధికారులను అభినందించారు.

# డేట్, టైమ్ ఫిక్స్ చేసుకొని మాట్లాడుకుందాం..

### చంద్రబాబుపై ఒక్క కేసైనా నిరూపించారా?

తమది నీతి, నిజాయతీలతో బతికిన కుటుంబమని లోకేశ్ అన్నారు. చంద్రబాబుపై తప్పుడు కేసులు పెట్టి 53 రోజులు జైలులో పెట్టారని చెప్పారు. ఆయనపై పెట్టిన ఒక్క కేసు కూడా నిలబడలేదని పేర్కొన్నారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడే భయపడలేదని, ఇప్పుడు ఎందుకు భయపడతామని ప్రశ్నించారు. జగన్‌పై విమర్శలు చేస్తూ ఈ వ్యాఖ్యలు చేశారు.

### డీఎస్సీపై వైసీపీ 300 కేసులు

ఐదేళ్లలో ఒక్క డీఎస్సీ ప్రకటించలేదని, ఒక్క జాబ్ క్యాలెండర్ ఇవ్వలేదని లోకేశ్ విమర్శించారు. బాబు తొలి సంతకం డీఎస్సీపైనే చేశారని తెలిపారు. దాన్ని ముందుకు సాగనీయకుండా వైసీపీ నాయకులు 300 కేసులు వేశారని చెప్పారు. 150 రోజుల్లో 16 వేల టీచర్ పోస్టులు భర్తీ చేశామని పేర్కొన్నారు. వారికి అమరావతిలో అపాయింట్‌మెంట్ లెటర్లు ఇచ్చామని అన్నారు.

### జగన్‌పై లోకేశ్ తీవ్ర వ్యాఖ్యలు

అబద్ధానికి ప్యాంటు, షర్టు వేస్తే వచ్చే రూపమే జగన్ అంటూ లోకేశ్ వ్యాఖ్యానించారు. నిజం చెబితే తల వెయ్యి ముక్కలు అవుతుందనే శాపం ఆయనకు ఉందంటూ విమర్శించారు. 2019 ఎన్నికలకు ముందు నిరుద్యోగ యువతకు ఇచ్చిన హామీల్లో ఏ ఒక్కటీ నెరవేర్చలేదన్నారు. ఇప్పుడు వచ్చి డీఎస్సీలో అవినీతి జరిగిందని ఆరోపిస్తున్నారని చెప్పారు.

### టీడీపీకి సేవే లక్ష్యం

టీడీపీలో తెలుగు యువత, తెలుగు మహిళ, తెలుగు విద్యార్థి వంటి అనుబంధ విభాగాలు ఉన్నాయని లోకేశ్ తెలిపారు. ప్రజలకు సేవ చేయడమే తమ నాయకత్వ లక్ష్యమని చెప్పారు. పరిటాల శ్రీరామ్ లాంటి యువ నాయకత్వం పార్టీలో ఉందన్నారు. వైసీపీ నాయకత్వానికి, టీడీపీ నాయకత్వానికి తేడాను ప్రజలు గమనించాలని కోరారు. ఎన్టీఆర్, చంద్రబాబు నేర్పిన క్రమశిక్షణతోనే పార్టీ ముందుకు సాగుతోందన్నారు.

### పార్టీ కార్యకర్తలకు ప్రాధాన్యం

కార్యకర్తే అధినేత నినాదాన్ని ఆచరణలో అమలు చేస్తున్నామని లోకేశ్ చెప్పారు. కార్యకర్తల త్యాగాలను చంద్రబాబు మరువరని అన్నారు. కార్యకర్తల కోసం ప్రమాద బీమా తీసుకొచ్చామని తెలిపారు. రూ.175 కోట్లు కార్యకర్తలకు అందించి ఆదుకున్నామని చెప్పారు. కార్యకర్తల ఆరోగ్యాన్ని చూసుకునే బాధ్యత తనదేనని పేర్కొన్నారు.

### పనిచేస్తే పదవులు వస్తాయి

పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొనే వారిని గుర్తిస్తామని లోకేశ్ తెలిపారు. కార్యకర్తలు తాము చేస్తున్న కార్యక్రమాలను మై టీడీపీ యాప్‌లో అప్‌డేట్ చేయాలని సూచించారు. ప్రజల చుట్టూ తిరిగితే పదవులు వెదుక్కుంటూ వస్తాయని అన్నారు. పనిచేయకుండా పదవులు రావాలంటే కుదరదని స్పష్టం చేశారు. పార్టీ ఇచ్చే ప్రతి కార్యక్రమంలో పాల్గొనాలని కోరారు.

### అప్పర్ పెన్నార్ రైతులకు పరిహారం

కూటమి ప్రభుత్వం ప్రాజెక్టులను ఒక్కొక్కటిగా పూర్తి చేస్తూ వెళ్తోందని లోకేశ్ చెప్పారు. అప్పర్ పెన్నార్ రైతులకు పరిహారం అందజేస్తామని తెలిపారు. ఇరిగేషన్ మంత్రితో మాట్లాడి నిధులు కేటాయిస్తామని అన్నారు. రాప్తాడు ప్రాంతానికి పరిశ్రమలు, ఉద్యోగాలు రావాల్సిన అవసరం ఉందన్నారు. పెట్టుబడులు తీసుకురావడంలో స్థానిక నాయకత్వానికి కూడా బాధ్యత ఉందని చెప్పారు.

### అనంతపురంలో సేవాభావం

అనంతపురం జిల్లాలో సేవాభావం ఉందని లోకేశ్ అన్నారు. లేపాక్షి, నెట్టికంటి ఆంజనేయస్వామి ఆలయం, ప్రశాంతి నిలయం ఉన్న నేలగా అనంతపురాన్ని ప్రస్తావించారు. ఆర్‌డీటీ దశాబ్దాలుగా ప్రజలకు సేవలు అందిస్తోందన్నారు. సేవ చేయాలనే భావన తమలో ఉందని చెప్పారు. అందుకే ఎన్టీఆర్ అనంతపురం జిల్లాను సొంతం చేసుకున్నారని పేర్కొన్నారు.

### పరిటాల కుటుంబంతో అనుబంధం

పరిటాల కుటుంబంతో తమ కుటుంబానికి దశాబ్దాల అనుబంధం ఉందని లోకేశ్ తెలిపారు.

అన్యాయం జరిగిన చోట ఎదురొడ్డి నిలబడటం ఇరు కుటుంబాల ధ్యేయమని చెప్పారు. భూస్వాములతో పోరాడి నిరుపేదలకు భూమి పంచారని పరిటాల శ్రీరాములయ్యను గుర్తుచేశారు. పరిటాల రవీంద్ర ఫ్యాక్షన్‌కు ఫుల్‌స్టాప్ పెట్టారని అన్నారు. ఉమ్మడి అనంతపురంలో పలువురు కార్యకర్తలను కోల్పోయామని తెలిపారు.

### రాప్తాడులో కార్యకర్తలకు అండగా

2019 నుంచి 2024 వరకు రాప్తాడులో టీడీపీ కేడర్‌ను ఇబ్బంది పెట్టారని లోకేశ్ ఆరోపించారు. తప్పుడు కేసులు బనాయించారని చెప్పారు. తనపై 23 కేసులు పెట్టారని తెలిపారు. పార్టీ కేడర్‌పై పెట్టిన తప్పుడు కేసులను తొలగించే బాధ్యత తనదేనన్నారు. ఇప్పటికే 80 శాతం తప్పుడు కేసులు తొలగించామని చెప్పారు.

## 'ఇంత పెద్ద ఆరోపణలు వస్తున్నా ఎందుకు మౌనం?'

మద్యం కుంభకోణం ఆరోపణలపై వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సమాధానం చెప్పాలని వ్యవసాయశాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు డిమాండ్ చేశారు. 2019 ఎన్నికలకు ముందు సంపూర్ణ మద్యపాన నిషేధం అమలు చేస్తామని హామీ ఇచ్చిన జగన్.. అధికారంలోకి వచ్చిన తర్వాత మద్యం వ్యాపారాన్ని ప్రోత్సహించారని విమర్శించారు.

ప్రకాశం జిల్లా కొండేపి నియోజకవర్గంలో ఎన్టీఆర్, దామచర్ల ఆంజనేయులు విగ్రహావిష్కరణ కార్యక్రమంలో అచ్చెన్నాయుడు మాట్లాడారు. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో మద్యం విధానంలో రూ.3,200 కోట్ల మేర అక్రమాలు జరిగాయని ఆరోపించారు. ఈ వ్యవహారంపై కూటమి ప్రభుత్వం సిట్ దర్యాప్తు చేపట్టిందని చెప్పారు. సిట్ దర్యాప్తులో మద్యం విధానానికి సంబంధించిన కీలక నిర్ణయాలపై పలు అంశాలు వెలుగులోకి వచ్చాయని తెలిపారు. మాజీ ఏపీఎస్‌బీసీఎల్ ఓఎస్డీ డి.సత్యప్రసాద్ ఏసీబీ కోర్టులో ఇచ్చిన వాంగ్మూలాన్ని అచ్చెన్నాయుడు ప్రస్తావించారు. మద్యం విధానానికి సంబంధించిన కీలక నిర్ణయాలు అప్పటి ముఖ్యమంత్రి నివాసంలోనే తీసుకున్నట్లు ఆయన వాంగ్మూలంలో పేర్కొన్నారని చెప్పారు. ఈ ఆరోపణలపై జగన్ స్పందించాలని డిమాండ్ చేశారు. సత్యప్రసాద్ గతంలో ప్రభుత్వ వ్యవస్థలో కీలక బాధ్యతల్లో పనిచేసిన విషయాన్ని ప్రస్తావిస్తూ.. ఇప్పుడు ఆయన వాంగ్మూలాన్ని ప్రశ్నించడం సరికాదని అన్నారు. మద్యం సరఫరాలో నగదు లావాదేవీలపై కూడా అచ్చెన్నాయుడు ప్రశ్నలు లేవనెత్తారు. 2019-24 మధ్య మద్యం విక్రయాలు, బ్రాండ్ల ఎంపిక, సరఫరా విధానంలో భారీ అక్రమాలు జరిగాయని ఆరోపించారు. మద్యం రవాణా కాంట్రాక్టుల్లోనూ అక్రమాలు

జరిగాయని పేర్కొన్నారు. రవాణా టెండర్లలో అవకతవకలతో రాష్ట్ర ఖజానాకు సుమారు రూ.192 కోట్ల నష్టం జరిగిందన్న దర్యాప్తు ఆరోపణలు ఇప్పటికే వెలుగులోకి వచ్చాయి. ప్రజల ఆరోగ్యానికి సంబంధించిన ఆరోపణలపైనా జగన్ సమాధానం చెప్పాలని అచ్చెన్నాయుడు కోరారు. మద్యం విధానంలో జరిగినట్లు చెబుతున్న అక్రమాలు, నగదు లావాదేవీలు, సరఫరా వ్యవహారాలపై పూర్తి వివరాలు వెల్లడించాలని డిమాండ్ చేశారు. "ఇంత పెద్ద ఆరోపణలు వస్తున్నా ఎందుకు స్పందించడం లేదు?" అంటూ ప్రశ్నించారు.

# 'వందేమాతరం పాడకపోతే...'

వందేమాతరం గీతాన్ని ఆలపించలేదన్న కారణంతో వ్యక్తులపై క్రిమినల్ చర్యలు తీసుకోవడానికి వీల్లేదని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. మతపరమైన విశ్వాసాలు లేదా మనస్సాక్షికి సంబంధించిన కారణాలతో ఎవరైనా ఈ గీతాన్ని పాడటానికి నిరాకరిస్తే, వారిపై ఎటువంటి శిక్షార్హమైన చర్యలు ఉండబోవని అత్యున్నత న్యాయస్థానం తేల్చిచెప్పింది. అదే సమయంలో, జాతీయ గీతంగా వందేమాతరం హోదాను న్యాయస్థానాలు సమీక్షించలేవని కూడా స్పష్టం చేసింది.

ప్రముఖ కర్ణాటక సంగీత విద్వాంసుడు టీఎం కృష్ణ దాఖలు చేసిన పిటిషన్‌పై మంగళవారం సుప్రీంకోర్టు విచారణ చేపట్టింది. భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్య కాంత్, జస్టిస్ జాయ్‌మాల్య బాగ్చి, జస్టిస్ వి.మోహనలతో కూడిన ధర్మాసనం ఈ సందర్భంగా పలు కీలక వ్యాఖ్యలు చేసింది. వందేమాతరంలోని ఆరు చరణాలను ఆలపించాలన్న కేంద్ర ప్రభుత్వ సర్క్యులర్‌ను, అలాగే జాతీయ చిహ్నాలను అవమానించకుండా నిరోధించే చట్టం-2026 సవరణను టీఎం కృష్ణ సవాల్ చేశారు. గీతంలోని చివరి నాలుగు చరణాలలో హిందూ దేవతల ప్రస్తావన ఉండటం రాజ్యాంగబద్ధమైన లౌకిక స్ఫూర్తికి, మత స్వేచ్ఛకు విరుద్ధమని ఆయన తన పిటిషన్‌లో పేర్కొన్నారు. విచారణ సందర్భంగా ధర్మాసనం స్పందిస్తూ, "వందేమాతరం సుదీర్ఘ కాలంగా జాతీయ గీతంగా కొనసాగుతోంది, దాని హోదాను మేము ప్రశ్నించలేము" అని వ్యాఖ్యానించింది. అయితే, ఆర్టికల్స్ 25, 26 ప్రకారం మత విశ్వాసాలు లేదా వ్యక్తిగత విచక్షణ కారణంగా ఎవరైనా ఈ గీతాన్ని పాడటానికి అభ్యంతరం వ్యక్తం చేస్తే, వారిపై క్రిమినల్ చర్యలు తీసుకోలేమని ధర్మాసనం స్పష్టం చేసింది. వ్యక్తులు తమ ఇష్టానుసారం ఒకటి లేదా అంతకంటే ఎక్కువ చరణాలను పాడవచ్చని లేదా అస్సలు పాడకుండా ఉండవచ్చని కోర్టు అభిప్రాయపడింది.

1986 నాటి చరిత్రాత్మక బిజో ఇమ్మాన్యుయేల్ కేసులో, మత విశ్వాసాల కారణంగా జాతీయ గీతాన్ని పాడలేమని కోరిన జెహోవా సాక్షుల విభాగానికి చెందిన విద్యార్థులకు సుప్రీంకోర్టు రక్షణ కల్పించిన విషయాన్ని ఈ సందర్భంగా ధర్మాసనం గుర్తు చేసింది.

ప్రాథమిక హక్కులను ప్రాథమిక విధులు అధిగమించలేవని ఆ తీర్పు స్పష్టం చేసిందని పేర్కొంది. ప్రస్తుత పిటిషన్‌లో కేవలం క్రిమినల్ చర్యలకు సంబంధించిన అంశాన్ని మాత్రమే పరిశీలిస్తామని, గీతంలోని సాహిత్యంపై లేదా దాని అధికారిక హోదాపై ఎటువంటి తీర్పు ఇవ్వబోమని న్యాయస్థానం వెల్లడించింది.

## నిమ్స్ వైద్యుడి నివాసంలో ఏసీబీ సోదాలు..
## రూ.80కోట్ల ఆస్తుల గుర్తింపు

- మొదటి పేజి తరువాయి

3 కార్లు, 4 బైక్‌లు ఉన్నట్టు గుర్తించారు. బహిరంగ మార్కెట్‌లో ఆయన ఆస్తుల విలువ రూ.80 కోట్లకు పైగా ఉంటుందని ఏసీబీ అధికారులు తెలిపారు. సోదాల అనంతరం లక్ష్మీభాస్కర్‌ను అరెస్టు చేసిన ఏసీబీ అధికారులు న్యాయమూర్తి ఎదుట హాజరుపర్చారు. నిమ్స్‌లో డా.లక్ష్మీభాస్కర్ సుమారు 20 ఏళ్లుగా పనిచేస్తున్నారు. గత ఐదేళ్లుగా డిప్యూటీ సూపరింటెండెంట్‌గా బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. గతంలోనూ ఆయనపై పలు ఆరోపణలు వచ్చాయి.

## ఏఐ కాదు.. ఇకపై 'సూపర్ ఇంటెలిజెన్స్'

- మొదటి పేజి తరువాయి

ఉపయోగిస్తామని తెలిపారు. పారిశ్రామిక విప్లవం, అంతర్జాలం కంటే ఈ సాంకేతికత ప్రపంచంలో మరింత పెద్ద మార్పులు తీసుకురానుందని చెప్పారు. సూపర్ ఇంటెలిజెన్స్‌లో ఎవరు ఆధిపత్యం సాధిస్తే వారే ప్రపంచంలో ముందంజలో ఉంటారని ట్రంప్ పేర్కొన్నారు. ఈ విషయంలో అమెరికా, చైనా మధ్య పోటీ కొనసాగుతోందని, అమెరికా తన ఆధిక్యాన్ని కొనసాగిస్తుందని తెలిపారు. కృత్రిమ మేధస్సు వల్ల ముప్పు ఉందనే హెచ్చరికలను ప్రస్తావిస్తూ.. సాంకేతిక అభివృద్ధిని అడ్డుకోబోమని ట్రంప్ స్పష్టం చేశారు. జాగ్రత్తగా వ్యవహరిస్తూనే అమెరికాలో ఈ సాంకేతికతను మరింత అభివృద్ధి చేస్తామని వెల్లడించారు.

## విజయ్ ప్రభుత్వాన్ని కూల్చే ఉద్దేశం లేదు

- మొదటి పేజి తరువాయి

తమకు లేదని భారత కమ్యూనిస్టు పార్టీ (సీపీఐ) స్పష్టం చేసింది. ఉప ఎన్నికల్లో వేర్వేరుగా పోటీ చేస్తున్నప్పటికీ, ప్రభుత్వానికి తమ మద్దతు కొనసాగుతుందని తేల్చిచెప్పింది. 2026 అసెంబ్లీ ఎన్నికల అనంతరం టీవీకే అతిపెద్ద పార్టీగా అవతరించినప్పటికీ, ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడానికి కావాల్సిన స్పష్టమైన మెజారిటీని సాధించలేకపోయింది. ఈ నేపథ్యంలో ప్రజా తీర్పును గౌరవిస్తూ, రాష్ట్రపతి పాలనకు లేదా బీజేపీ పరోక్ష ప్రభావానికి తావు ఇవ్వకూడదనే ఉద్దేశంతో సీపీఐ, సీపీఎం పార్టీలు ప్రభుత్వానికి బయటి నుంచి మద్దతు ప్రకటించాయి. తాము మంత్రివర్గంలో చేరబోమని, అధికార కూటమిలో భాగస్వాములుగా ఉండబోమని ఆ సమయంలోనే అవి స్పష్టం చేశాయి. అయితే ఇటీవల కాలంలో ప్రభుత్వ విధానాలు, అభ్యర్థుల ఎంపిక, ఆర్థికపరమైన అంశాలపై టీవీకే, వామపక్షాల మధ్య కొన్ని విభేదాలు తలెత్తాయి. వీటికి తోడు అక్టోబర్ 6న జరగనున్న మధురాంతకం, ధారాపురం నియోజకవర్గాల ఉప ఎన్నికల్లో వామపక్షాలు సొంతంగా బరిలోకి దిగుతుండటంతో రాజకీయ వర్గాల్లో చర్చ మొదలైంది. ఈ పరిణామాల నేపథ్యంలో సీపీఐ స్పందించింది. ఉప ఎన్నికల్లో స్నేహపూర్వక పోటీ ఉన్నప్పటికీ, విజయ్ ప్రభుత్వానికి ఇస్తున్న మద్దతును ఉపసంహరించుకునే ప్రణాళిక ఏదీ లేదని, ప్రభుత్వాన్ని కూల్చే ఆలోచన అసలే లేదని ఆ పార్టీ నాయకులు స్పష్టం చేశారు. దీంతో విజయ్ ప్రభుత్వ స్థిరత్వంపై నెలకొన్న ఊహాగానాలకు తెరపడింది.

# శ్రీకాళహస్తి అభివృద్ధికి మరో ముందడుగు

## హైబ్రిడ్ యాన్యుటీ మోడల్ పనులకు వర్చువల్ శంకుస్థాపన.. పాల్గొన్న జనసేన నాయకులు





**శ్రీకాళహస్తి, పెన్ పవర్, సెప్టెంబర్ 22:**
పట్టణ అభివృద్ధికి ప్రభుత్వం ప్రాధాన్యతనిస్తూ చేపడుతున్న హైబ్రిడ్ యాన్యుటీ మోడల్ పథకం అభివృద్ధి పనులకు శ్రీకాళహస్తిలో వర్చువల్ విధానంలోశంకుస్థాపన కార్యక్రమం నిర్వహించారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రాష్ట్రవ్యాప్తంగా పురపాలక సంఘాల పరిధిలో చేపట్టనున్న పలు అభివృద్ధి పనులకు వర్చువల్ విధానంలో శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా శ్రీకాళహస్తి పట్టణానికి సంబంధించిన అభివృద్ధి పనులకు కూడా శంకుస్థాపన జరగడంతో పట్టణ ప్రజల్లో సంతోషం వ్యక్తమైంది. మౌలిక వసతుల మెరుగుదల, పట్టణ ప్రగతికి ఈ పనులు దోహదపడతాయని నాయకులు పేర్కొన్నారు.
శ్రీకాళహస్తి పురపాలక సంఘ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో జనసేన పార్టీ ఉమ్మడి చిత్తూరు జిల్లా కార్యదర్శి కళత్తూరు జయప్రకాష్, జనసేన రాయలసీమ కోఆర్డినేటర్ మాధవ మహేష్, ఢిల్లీ బాబుతో పాటు కూటమి ముఖ్య నాయకులు పాల్గొన్నారు. పట్టణఅభివృద్ధికి ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంతో పాటు, అభివృద్ధి పనులు వేగవంతంగా పూర్తయ్యేలా కూటమి నాయకులు సమన్వయంతో ముందుకు సాగాలని ఆకాంక్షించారు.

# చంద్రశేఖరపురంలో 120 వీధిలైట్లు ఏర్పాటు



**గూడూరు, పెన్ పవర్, సెప్టెంబర్ 22:**
కోట మండలం గూడలి పంచాయతీ పరిధిలోని చంద్రశేఖరపురం గ్రామంలో మంగళవారం 120 విద్యుత్ స్తంభాలకు కొత్త వీధిలైట్లు ఏర్పాటు చేశారు. తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, గూడూరు ఎమ్మెల్యే డాక్టర్ పాశం సునీల్ కుమార్ ఆదేశాలతో వీధిలైట్లుఏర్పాటు చేసినట్లు తెలుగుదేశం పార్టీ నాయకులు తెలిపారు. గ్రామంలో వీధిలైట్లు లేని సమస్యను టీడీపీ నాయకులుపల్లెమల్లువెంకటకృష్ణారెడ్డి, షేక్ అక్బర్ బాష, షేక్ మస్తాన్ బాష లు ఇటీవల ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్ ఆదేశాలతో, అధికారుల సహకారంతో 120 విద్యుత్ స్తంభాలకు కొత్త లైట్లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. గ్రామంలో ఏ సమస్య ఉన్నా ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్ వెను వెంటనే స్పందించి పరిష్కారానికి తగిన చర్యలు తీసుకుంటున్నారని చంద్రశేఖరపురం గ్రామస్తులు పేర్కొంటూ ఆయనకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నారు. సమస్యను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికికృషిచేసినటీడీపీనాయకులకుకూడాగ్రామప్రజలుధన్యవాదము లుతెలిపారు. ఈకార్యక్రమంలో పల్లెమల్లువెంకటకృష్ణారెడ్డి వెంట టీడీపీ నాయకుడు బూచి సుబ్రహ్మణ్యం యాదవ్ ఉన్నారు.

# గిరిజన సమస్యలను వెంటనే పరిష్కరించాలి

## గిరిజన సంక్షేమ శాఖ డైరెక్టర్ సదా భార్గవిని కలిసి వినతి





**శ్రీకాళహస్తి , పెన్ పవర్, సెప్టెంబర్ 22:**
నెల్లూరులోని ఐటీడీలో మంగళవారం నిర్వహించిన 11వ గవర్నర్ బాడీ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ డైరెక్టర్, ఐఏఎస్ అధికారి సదా భార్గవిను తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి, రాష్ట్ర గిరిజన సలహా మండలి సభ్యులు, పీలేరు నియోజకవర్గ పరిశీలకులు మాసారపుసుబ్బయ్య మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా శ్రీకాళహస్తి శ్రీ జ్ఞాన ప్రసూనాంబిక సమేత శ్రీకాళహస్తీశ్వర స్వామివారి ప్రసాదాలను సదా భార్గవికి అందజేశారు. అనంతరం గిరిజనులు ఎదుర్కొంటున్న పలు సమస్యలను ఆమె దృష్టికి తీసుకెళ్లి, వాటిని వెంటనే పరిష్కరించేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని వినతిపత్రం ద్వారా కోరారు.
గిరిజనుల సంక్షేమం, వారి హక్కుల పరిరక్షణ, ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన వారికి పూర్తిస్థాయిలో అందేలా చర్యలు తీసుకోవాలని సుబ్బయ్య విజ్ఞప్తి చేశారు. గిరిజన ప్రాంతాల్లో నెలకొన్న సమస్యలపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు.
ఈ కార్యక్రమంలో ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ మెంబర్, రిటైర్డ్ అటవీ శాఖ రేంజ్ ఆఫీసర్ మాకాని వెంకటేశ్వరరావు, పలువురు గిరిజన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఓటమి భయంతో సంజీవయ్య చిల్లర రాజకీయాలు

**అభివృద్ధిపై చర్చకు వచ్చే ధైర్యముందా..? ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ**




**నాయుడుపేట, పెన్ పవర్, సెప్టెంబర్ 22**
ఓటమి భయంతో సంజీవయ్య చిల్లర రాజకీయాలు చేస్తున్నారని ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ ఆరోపించారు.
మంగళవారం సూళ్లూరుపేట పట్టణంలో జరిగిన కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే మాట్లాడారు. తమ కుటుంబాన్ని లాగితే సహించేది లేదని హెచ్చరించారు. రాజకీయంగా ఎదుర్కొనే సత్తా లేక తమ కుటుంబ సభ్యులపై బురదజల్లడం మాజీ ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య దిగజారుడుతనానికి నిదర్శనం అన్నారు. వ్యక్తిగత దూషణలు మానుకోకపోతే తగిన రీతిలో గుణపాఠం తప్పదని తెలియజేశారు. నాయకులపై నోరు పారేసుకుంటే తీవ్ర పరిణామాలు ఉంటాయని అన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ లపై అవాకులు చవాకులు పేలితే కూటమి శ్రేణులు చూస్తూ ఊరుకోరని హెచ్చరించారు. వైకాపా హయాం రాష్ట్రం మొత్తం అవినీతి మయం చేశారని విమర్శించారు. గత ఐదేళ్ల పాలనలో పంచాయతీరాజ్ సహా పలు శాఖల్లో సిమెంట్, ఐరన్ నిధులను ఏ విధంగా పక్కదారి పట్టించి స్వాహా చేశారో రివ్యూ మీటింగులలో ఆధారాలతో సహా రికార్డయిందని తెలిపారు. సరైన సమయంలో ప్రతి అక్రమాన్నీ చట్టం ముందుకు తెచ్చి శిక్షిస్తామన్నారు. సూళ్లూరుపేట నియోజకవర్గంలో అభివృద్ధి పనుల జాతర మొదలైందన్నారు.
సూళ్లూరుపేట, నాయుడుపేట మున్సిపాలిటీల్లో ప్రధాన రహదారుల కోసం 41 కోట్లు మంజూరయినట్లు తెలిపారు. గ్రామీణ రహదారుల కోసం పంచాయతీరాజ్ కింద 9 కోట్లు కేటాయించినట్లు తెలిపారు. కాలంగి బ్రిడ్జి నిర్మాణం, సూళ్లూరుపేట క్లాక్ టవర్, పట్టణ సుందరీకరణ పనులు శరవేగంగా పురోగతిలో ఉన్నాయని తెలిపారు.
20 ఏళ్లుగా ప్రజలను వేధించిన డంపింగ్ యార్డ్‌ను తరలించి, ఆ స్థానంలో ఆహ్లాదకరమైన మోడల్ పార్క్ నిర్మాణం చేపడతామన్నారు. చిల్లర మాటలు ఆపి దమ్ముంటే చర్చకు రండని సవాల్ విసిరారు. గంజాయి, పాన్ పరాక్ అంటూ స్థాయి మరిచి మాట్లాడటం ఆపి, దమ్ముంటే నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధిపై ముఖాముఖి చర్చకు రావాలని సవాల్ విసురుతున్నామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీ నెలవల సుబ్రహ్మణ్యం నాయుడుపేట ఏఎంసీ చైర్మన్ ఉయ్యాల ప్రవీణ్, నాయుడుపేట పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు షేక్ రఫీ, సూళ్లూరుపేట పట్టణం టిడిపి అధ్యక్షులు రమేష్, శ్రీ చెంగాలమ్మ ఆలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ తిరుమూరు సుధాకర్ రెడ్డి పలువురు నాయకులు పాల్గొన్నారు.

# వెలుగోడులో వైఎస్ఆర్ సీపీ శంఖారావం.. భారీ జనసందోహం మధ్య ఘనంగా విస్తృత స్థాయి సమావేశం

**భారీగా తరలివచ్చిన వైఎస్ఆర్ సీపీ నాయకులు, కార్యకర్తలు.. కిక్కిరిసిన ఎస్సార్ ఫంక్షన్ హాల్**





**నంద్యాల పెన్ పవర్ సెప్టెంబర్ 22**
నంద్యాల జిల్లా వెలుగోడు పట్టణంలోని ఎస్సార్ ఫంక్షన్ హాల్‌లో శ్రీశైలం నియోజకవర్గ వైఎస్ఆర్ సీపీ విస్తృత స్థాయి సమావేశం ఘనంగా జరిగింది. శ్రీశైలం నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు శిల్పా చక్రపాణి రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ సమావేశానికి వెలుగోడు పట్టణం, మండలం నుంచి వైఎస్ఆర్ సీపీ నాయకులు, కార్యకర్తలు భారీగా తరలిరావడంతో ఫంక్షన్ హాల్ కిక్కిరిసిపోయింది. పార్టీ శ్రేణుల భారీ హాజరుతో సమావేశ ప్రాంగణం సందడిగా మారింది.
రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని పార్టీ భవిష్యత్ కార్యాచరణ, గ్రామస్థాయిలో పార్టీని మరింత బలోపేతం చేయడం, ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటం చేయడం, కార్యకర్తలను పార్టీ కార్యక్రమాల్లో చురుకుగా భాగస్వామ్యం చేయడం వంటి అంశాలపై శిల్పా చక్రపాణి రెడ్డి నాయకులు, కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. కూటమి ప్రభుత్వం ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన సూపర్ సిక్స్ హామీల అమలుపై శిల్పా చక్రపాణి రెడ్డి ప్రశ్నించారు. ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో ప్రభుత్వం అనుసరిస్తున్న తీరుపై సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వైఎస్ఆర్ సీపీ నాయకులు, కమిటీ సభ్యులకు ఐడీ కార్డులను పంపిణీ చేశారు. ప్రతి గ్రామంలో పార్టీ శ్రేణులను మరింత సమన్వయం చేసుకుంటూ ప్రజలతో మమేకమై పార్టీని బలోపేతం చేయాలని నాయకులు, కార్యకర్తలకు సూచించారు. ఈ సమావేశంలో శ్రీశైలం నియోజకవర్గ నాయకులు శిల్పా భువనేశ్వర్ రెడ్డి తో పాటు మండల వైఎస్ఆర్ సీపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# వంగూర్ మండలంలో ఘనంగా సమీక్ష సమావేశం




**పెన్ పవర్ సెప్టెంబర్ 22**
నాగర్‌కర్నూల్ జిల్లా వంగూర్ మండల ప్రజా పరిషత్ కార్యాలయం (ఐకేపీ బిల్డింగ్) నందు మంగళవారం రోజున స్థానిక అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ గారి సమక్షంలో ప్రత్యేక సమీక్ష సమావేశం ఘనంగా నిర్వహించారు.
ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... మండలంలో చేపడుతున్న వివిధ అభివృద్ధి కార్యక్రమాలను వేగవంతం చేయాలని, ప్రజలకు అందించే ప్రభుత్వ సంక్షేమ ఫలాలు సకాలంలో అందేలా చూడాలని అధికారులను ఆదేశించారు. ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం అందుబాటులో ఉంటూ, మండల ప్రగతికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.

పెన్ పవర్
రాయలసీమ
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా । తిరుపతి । చిత్తూరు । వై.ఎస్.ఆర్. కడప

# ఎమ్మెల్యే చొరవతో 22వ వార్డులో కరెంట్ పోల్స్ ఏర్పాటు

## 30 ఏళ్లుగా నెలకొన్న సమస్యకు పరిష్కారం ప్రజల హర్షం







**శ్రీకాళహస్తి, పెన్ పవర్, సెప్టెంబర్ 22:**
స్థానిక 22వ వార్డు ఎన్టీఆర్ నగర్ కొండ ప్రాంత ప్రజలు గత కొన్ని సంవత్సరాలుగా ఎదుర్కొంటున్న విద్యుత్ స్తంభాల సమస్యకు ఎమ్మెల్యే చొరవతో పరిష్కారం లభించింది. కరెంట్ పోల్స్ లేకపోవడంతో ఇళ్లకు విద్యుత్ సర్వీసులు తీసుకెళ్లేందుకు ప్రజలు కర్రలను ఏర్పాటు చేసుకుని ప్రమాదకర పరిస్థితుల్లో జీవనం సాగించాల్సి వచ్చేది. ముఖ్యంగా వర్షాకాలంలో విద్యుత్ షాక్ ప్రమాదాలపై ప్రజలు ఆందోళన చెందేవారు.
ఈ సమస్యను వార్డు ఇన్‌చార్జ్ నెమళ్లూరు బుజ్జి ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లడంతో ఆయన వెంటనే స్పందించి విద్యుత్ అధికారులతో మాట్లాడి అవసరమైన ప్రాంతాల్లో విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఎమ్మెల్యే ఆదేశాల మేరకు విద్యుత్ అధికారులు అవసరమైన ప్రాంతాల్లో పోల్స్ ఏర్పాటు చేశారు. విద్యుత్ ఏఈ చెంచు కృష్ణ పర్యవేక్షణలో పనులు పూర్తయ్యాయి.
దీర్ఘకాలంగా అపరిష్కృతంగా ఉన్న సమస్యకు పరిష్కారం లభించడంతో ఎన్టీఆర్ నగర్ కొండ ప్రాంత ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. సమస్యను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లిన వార్డు ఇన్‌చార్జ్ నెమళ్లూరు బుజ్జికి, స్పందించి చర్యలు చేపట్టిన ఎమ్మెల్యేకు, విద్యుత్ అధికారులకు ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు. ప్రజల భద్రతకు ప్రాధాన్యతనిస్తూ సమస్యలను పరిష్కరించడంపై ఎమ్మెల్యే పనితీరును అభినందించారు.
ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు చెంబెటి బాలయ్య, శంకరయ్య, శేఖర్, లోకేష్, పవన్, తేజ, లైన్ ఇన్‌స్పెక్టర్ మునిరాజా, వాజిద్, జానకిరామ్, కాంట్రాక్టర్ మునీంద్ర తదితరులు పాల్గొన్నారు.

# "63 కోట్లతో నంద్యాల పట్టణ రూపురేఖల్లో సమగ్ర మార్పు – ప్రజల సహకారంతో నంద్యాలను స్వచ్ఛ, ఆరోగ్యకర పట్టణంగా తీర్చిదిద్దుతాం ఎన్.ఎం.డి.ఫిరోజ్"






**నంద్యాల ప్రతినిధి పెన్ పవర్ సెప్టెంబర్ 22**
నంద్యాల జిల్లాలోని పట్టణాల సమగ్ర అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తూ మున్సిపల్ టౌన్ హాల్‌లో హైబ్రిడ్ యాన్యుటీ మోడల్ పథకం ద్వారా నంద్యాల జిల్లాలోని ఆరు మున్సిపాలిటీల పరిధిలో చేపట్టనున్న రూ.164 కోట్ల విలువైన అభివృద్ధి పనులకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కుప్పం నుంచి వర్చువల్ విధానంలో శంకుస్థాపన చేసిన కార్యక్రమాన్ని నిర్వహించారు.
ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా తెలుగుదేశం పార్టీ నంద్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి ఫిరోజ్, మున్సిపల్ కమిషనర్ బండి శేషన్న, ప్రజా ప్రతినిధులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.
**ఈ సందర్భంగా ఫిరోజ్ మాట్లాడుతూ,**
హైబ్రిడ్ యాన్యుటీ మోడల్ పథకం కింద నంద్యాల జిల్లాలోని వివిధ మున్సిపాలిటీలకు మొత్తం రూ.164 కోట్ల నిధులు కేటాయించడం జరిగిందని నంద్యాల మున్సిపాలిటీకి 63 కోట్ల రూపాయలు కేటాయించడం జరిగిందన్నారు. ఈ అభివృద్ధి పనులకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వర్చువల్ విధానంలో శంకుస్థాపన చేయడం సంతోషకరమన్నారు.
అందులో భాగంగా నంద్యాల పట్టణానికి రూ.63 కోట్ల నిధులతో పట్టణంలోని మౌలిక వసతులను మరింత మెరుగుపరచడంతో పాటు ప్రజలకు మెరుగైన సౌకర్యాలు కల్పించే దిశగా అభివృద్ధి పనులు చేపట్టనున్నట్లు పేర్కొన్నారు.
పథకం కింద కేటాయించిన రూ.63 కోట్లతో పాటు అమృత్ 1.0, అమృత్ 2.0, 15వ ఆర్థిక సంఘం నిధులు, మైనారిటీ సంక్షేమ శాఖ, కాలుష్య నియంత్రణ మండలి, బీపీఎస్, ఎల్లారెస్ తదితర నిధులను సమన్వయం చేస్తూ నంద్యాల పట్టణంలో సుమారు రూ.550 కోట్ల విలువైన వివిధ అభివృద్ధి పనులు చేపట్టేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు ఫిరోజ్ తెలిపారు.
నంద్యాల పట్టణంలో రహదారులు, డ్రైనేజీ, పారిశుధ్యం, మౌలిక వసతులు తదితర రంగాల్లో సమగ్ర అభివృద్ధి చేపట్టి పట్టణ రూపురేఖలను మార్చే దిశగా ముందుకు సాగుతున్నామని అన్నారు. ప్రజల సహకారంతో నంద్యాలను స్వచ్ఛమైన, ఆరోగ్యకరమైన మరియు అభివృద్ధి చెందిన పట్టణంగా తీర్చిదిద్దడమే లక్ష్యమని ఫిరోజ్ పేర్కొన్నారు. రాష్ట్ర మంత్రివర్యులు ఫరూక్ సారథ్యంలో నంద్యాల నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తున్నామని ఆయన తెలిపారు.
నంద్యాల జిల్లాలో అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేసి సహకరిస్తున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రాష్ట్ర మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఫరూక్ , జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా , ఫిరోజ్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ మనియార్ ఖలీల్, ఉప్పర కార్పొరేషన్ డైరెక్టర్ ఉప్పరి సురేష్, దూదేకుల కార్పొరేషన్ డైరెక్టర్ దూదేకుల దస్తగిరి, డీసీ ఛైర్మెన్ చాబోలు ఇలియాస్, మాజీ రాష్ట్ర కార్యదర్శి జిల్లెల్ల శ్రీరాములు, మహిళా విభాగం అధ్యక్షురాలు విజయ గౌరీ, మాజీ కౌన్సిలర్లు ఖండే శ్యాం సుందర్ లాల్, నాగార్జున, శివ శంకర్ యాదవ్, కృపాకర్ , రవి కుమార్, తెలుగుదేశం పార్టీ క్లస్టర్ మరియు వార్డు ఇంచార్జ్ లు తదితరులు పాల్గొన్నారు.

# ఐడి కార్డుల పంపిణీలో పాల్గొన్న ప్రసన్న కుమార్ రెడ్డి





**బుచ్చిరెడ్డిపాలెం పెన్ పవర్ సెప్టెంబర్ 22.**
బుచ్చిరెడ్డిపాలెం మండలంలోని ఇసుక పాలెం లో వైసిపి నాయకులు కోడూరు మధుసూదన్ రెడ్డి నివాసంలో మంగళవారం వైసిపి కార్యకర్తలకు, నాయకులకు ఐడి కార్డుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాజీ మంత్రివర్యులు, వైసిపి రాష్ట్ర పిఏసి సభ్యులు నల్లపరెడ్డి ప్రసన్న కుమార్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికలలో భాగంగా మొదటగా జరిగే మున్సిపల్ ఎన్నికలలో బుచ్చిరెడ్డిపాలెం మున్సిపాలిటీలోని 28 వార్డులలో వైసిపి అభ్యర్థులను గెలిపించుకునేలా కార్యకర్తలు, నాయకులు సమన్వయంతో కష్టపడి పని చేయాలన్నారు. నియోజకవర్గంలోని ఒకే ఒక్క మున్సిపాలిటీ అయిన బుచ్చిరెడ్డిపాలెం ను గెలిపించుకుని జగన్మోహన్ రెడ్డికి బహుమతిగా ఇద్దామని పార్టీ శ్రేణులకు ఆయన పిలుపునిచ్చారు. ఎన్నికలలో నిర్వహించాల్సిన విధివిధానాలను ఆయన నాయకులకు, కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు. ఈ మేరకు బుచ్చిరెడ్డిపాలెం మున్సిపాలిటీ చైర్మన్ అభ్యర్థిగా కడివేటి శ్రీనివాసులు రెడ్డి పేరును ప్రకటించారు. రాష్ట్రంలోనే తొలిసారిగా అభ్యర్థిని ప్రకటించిన పార్టీ వైసిపి అవుతుందని ఆయన పేర్కొన్నారు. సౌమ్యుడు, అందరికీ అందుబాటులో ఉండే వ్యక్తి కడివేటి శ్రీనివాసులు రెడ్డిని గెలిపించుకునేందుకు కార్యకర్తలు నాయకులు అహర్నిశలు కష్టపడాలని కోరారు. అనంతరం పార్టీ కార్యకర్తలకు, నాయకులకు ఐడి కార్డులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వైసిపి పట్టణ అధ్యక్షులు షేక్ షాహుల్, రూరల్ అధ్యక్షులు చెర్లో సతీష్ రెడ్డి, పెద్ద అల్లా బక్షు, వైసిపి కౌన్సిలర్లు, డీసీఎంఎస్ మాజీ చైర్మన్ వీరి చలపతిరావు, ఏపీ ఎల్ డి ఏ చైర్మన్ విజయ్ కుమార్, నియోజకవర్గ పరిశీలకులు కొండూరు అనిల్ బాబు, విడవలూరు మండల నాయకులు నవీన్ రెడ్డి, కోవూరు వైసిపి సీనియర్ నాయకులు పచ్చిపాల రాధాకృష్ణ రెడ్డి, స్థానిక వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పెన్ పవర్
బుధవారం , 23,సెప్టెంబర్ ,2026

# పాత బస్టాండా.. ఆటో స్టాండా..?





-బస్సులు తగ్గాయి -ఆటోలు పెరిగాయి!
-ట్రాఫిక్ గందరగోళం.. అధికారుల మౌనం
-ప్రయాణికులు,
వాహనదారులకు తప్పని తిప్పలు

**గూడూరు, పెన్ పవర్, సెప్టెంబర్ 22:**
గూడూరు పట్టణంలోని పాత బస్టాండు పరిసరాలు రోజురోజుకూ ఆటోల అడ్డాగా మారుతున్నాయి. బస్సులు రాకపోకలు సాగించే ప్రాంతంలోనే పెద్ద సంఖ్యలో ఆటోలు నిలిపివేయడంతో ప్రయాణికులు, ద్విచక్ర వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.
బస్టాండు ప్రాంగణం, ప్రధాన రహదారులపై ఆటోలు ఎక్కడపడితే అక్కడ నిలిపివేయడంతో ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడుతోంది. బస్సుల సంఖ్య తగ్గుతుండగా ఆటోల సంఖ్య పెరగడంతో పాత బస్టాండు పరిస్థితి ఆటో స్టాండ్‌ను తలపిస్తోందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.
ట్రాఫిక్ నియంత్రణ, ఆటోల పార్కింగ్‌పై ఆర్టీసీ, పోలీసు అధికారులు దృష్టి సారించి సమస్యను పరిష్కరించాలని ప్రయాణికులు, వాహనదారులు కోరుతున్నారు.

# రొంపిచర్లలో కొత్త పెన్షన్లకు 847 దరఖాస్తులు.

**పెన్ పవర్ రొంపిచర్ల మండలం సెప్టెంబర్ 22**
రొంపిచర్ల మండలంలో కొత్త పెన్షన్ల కోసం 847 దరఖాస్తులు వచ్చినట్లు ఎంపీడీవో మధుసూదన్ రెడ్డి తెలిపారు. ఓఏపి 409, విడో 162, వికలాంగ 108, మత్స్య కార్మిక కింద ఓ దరఖాస్తు వచ్చిందన్నారు. మిగిలిన 167 దరఖాస్తులు సింగిల్ పర్సన్, డప్పు కళాకారులు వివిధ రకాల పెన్షన్ల కింద ఉన్నాయి. వీటిని వెరిఫికేషన్ చేస్తున్నట్లు పేర్కొన్నారు.



# విద్యార్థులకు 'శక్తి' భరోసా-ఆత్మకూరులో 200 మంది విద్యార్థులకు అవగాహన



**నంద్యాల ప్రతినిధి పెన్ పవర్ సెప్టెంబరు 22:**
నంద్యాల జిల్లా ఆత్మకూరు మహిళలు, బాలికల భద్రత, బాల్యవివాహాలు, సైబర్ నేరాలపై ఆత్మకూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో శక్తి బృందం సుమారు 200 మంది విద్యార్థులకు అవగాహన కల్పించింది. జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్ ఆదేశాల మేరకు డీఎస్పీ రామాంజినాయక్ సూచనలతో, సీఐ ఓ. మహేశ్వర్‌రెడ్డి పర్యవేక్షణలో కార్యక్రమం నిర్వహించారు.
శక్తి యాప్‌తో పాటు అత్యవసర నంబర్లు 112, 100, 181, 1098, 1930 వినియోగంపై వివరించారు. బాల్యవివాహాలు, పోక్సో చట్టం, సైబర్ మోసాల నివారణపై అవగాహన కల్పించారు. మైనర్లు వాహనాలు నడపరాదని, హెల్మెట్ ధరించాలని సూచించారు.

# రక్త సంబంధీకుల వ్యాపారాలతో సంబంధం లేదు. దుష్ప్రచారాలను నమ్మొద్దు: గోళ్ల రాజేష్

**నంద్యాల ప్రతినిధి పెన్ పవర్ సెప్టెంబర్ 22**
తన వ్యాపార లావాదేవీలకు రక్త సంబంధీకులకు చెందిన వ్యాపార సముదాయాలతో ఎలాంటి సంబంధం లేదని ప్రముఖ వ్యాపారవేత్త, సామాజికవేత్త గోళ్ల రాజేష్ స్పష్టం చేశారు. తనపై కొందరు చేస్తున్న దుష్ప్రచారాలను ప్రజలు నమ్మవద్దని కోరారు.
తాను 2000 సంవత్సరం నుంచి వ్యక్తిగత కారణాలతో రక్త సంబంధీకులకు, వారి వ్యాపార లావాదేవీలకు దూరంగా ఉన్నానని తెలిపారు. గత మూడేళ్లుగా తన వ్యాపార ఆదాయంలో కొంత భాగాన్ని నంద్యాల నియోజకవర్గ ప్రజల కోసం సేవా, సంక్షేమ కార్యక్రమాలకు వినియోగిస్తున్నట్లు చెప్పారు.
టెక్కె మార్కెట్ యార్డులో ఇటీవల సూపర్ మార్కెట్‌ను ప్రారంభించామని, పేద, మధ్యతరగతి ప్రజలకు నిత్యావసర సరుకులను 15 శాతం రాయితీతో అందిస్తున్నట్లు తెలిపారు. భవిష్యత్తులో మరిన్ని సంక్షేమ కార్యక్రమాలు చేపట్టి పేద, మధ్యతరగతి కుటుంబాలకు అండగా నిలవడంతో పాటు నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు కృషి చేస్తామని గోళ్ల రాజేష్ తెలిపారు.



# పట్టణాల ముఖచిత్రం మారేలా ప్రపంచ స్థాయి మౌలిక వసతుల అభివృద్ధి



– 26 జిల్లాల్లో 123 మున్సిపాలిటీలకు ముహర్దశ
- 11360 కోట్ల విలువైన అభివృద్ధి పనులకు ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు చే వర్చువల్ శంకుస్థాపనలు



**. పెన్ పవర్ సెప్టెంబర్ 22 బుచ్చిరెడ్డిపాలెం, మేజర్ న్యూస్**
పట్టణాల ముఖచిత్రం మారేలా ప్రపంచ స్థాయి మౌలిక వసతులు అభివృద్ధిదిశగామంగళవారం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు వివిధ అభివృద్ధి పనులకు వర్చువల్ గా శంకుస్థాపనలు చేశారు. ఈ మేరకు బుచ్చిరెడ్డిపాలెం మున్సిపాలిటీ పరిధిలోని కె.వి.ఆర్ ఫంక్షన్ హాల్ నందు మున్సిపల్ కమీషనర్ ఇనమల చిన్నబాబు, చైర్ పర్సన్ మోర్ల సుప్రజా మురళి ల ఆధ్వర్యంలో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రాష్ట్ర అభివృద్ధికి కేటాయించిన మొత్తంలో భాగంగా బుచ్చిరెడ్డిపాలెం మున్సిపాలిటీకి వివిధ అభివృద్ధి పనుల నిమిత్తం 22 కోట్ల రూపాయలు కేటాయించడం జరిగిందన్నారు. ఇంతవరకు ఒక్కసారిగా ఇంత మొత్తం కేటాయించిన చరిత్ర గతంలో లేదన్నారు. కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి, ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డిల సహకారంతో మునిసిపల్ శాఖా మంత్రి పొంగూరు నారాయణ మున్సిపల్ నూతన కార్యాలయం ప్రారంభోత్సవ సమయంలో ఇచ్చిన మాట ప్రకారం ఈ కేటాయింపు జరిగిందన్నారు. ఈ మొత్తంతో వివిధ అభివృద్ధి పనులకు ఉపయోగించి రానున్న రోజుల్లో మున్సిపాలిటీని అభివృద్ధి పథంలోకి తీసుకువెళ్తామన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ టిడిపి అధ్యక్షులు గుత్తా శ్రీనివాసులు, మున్సిపల్ వైస్ చైర్మన్ ఎరటపల్లి శివకుమార్ రెడ్డి, వైస్ చైర్ పర్సన్ పఠాన్ నస్రిన్, క్లస్టర్ ఇంచార్జ్ వింజం రామానాయుడు, టిడిపి నాయకులు మోర్ల మురళి, షేక్ సుబహాని, కె.వి శేషయ్య, మున్సిపల్ అధికారులు, మెప్మా అధికారులు, సిబ్బంది, పొదుపు మహిళలు, స్వయం సహాయక సంఘాల సభ్యులు భారీగా పాల్గొన్నారు.

# ఉయ్యూరు అభివృద్ధికి భారీ నిధులు హ్యామ్ పనులకు శ్రీకారం చుట్టిన సీఎం చంద్రబాబు

**పెన్ పవర్ సెప్టెంబర్ 22**
తాడిగడప మున్సిపాలిటీ పరిధిలో హ్యామ్ పథకం ద్వారా రూ.51 కోట్ల విలువైన అభివృద్ధి పనులకు ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు వర్చువల్ విధానంలో శంకుస్థాపన చేశారు,భారీగా నిధులు కేటాయించిన ముఖ్యమంత్రి పెనమలూరు ఎమ్మెల్యే లిశ్రీ బోడే ప్రసాద్ లి కృతజ్ఞతలు తెలిపారు.ఉయ్యూరు ప్రజల తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపే దిశగా తోట్లవల్లూరు కృష్ణానది నుంచి రూ.98 కోట్లతో పైపులైన్ ద్వారా నేరుగా ఉయ్యూరుకు తాగునీరు అందించేందుకు చర్యలు చేపట్టామని ఎమ్మెల్యే తెలిపారు,ఇప్పటికే సుమారు 2 కిలోమీటర్ల పైపులైన్ నిర్మాణం పూర్తయిందని పేర్కొన్నారు...



# ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తేనే ప్రమాదాలకు అడ్డుకట్ట

## విద్యార్థులకు అవగాహన కల్పించిన ఒకటవ పట్టణ ఎస్ఐ స్వాతి







**శ్రీకాళహస్తి, పెన్ పవర్ ,సెప్టెంబర్ 22:**
రహదారి భద్రత ప్రతి ఒక్కరి బాధ్యతని, ట్రాఫిక్ నిబంధనలను నిష్ఠగా పాటించినప్పుడే రోడ్డు ప్రమాదాలను గణనీయంగా అరికట్టవచ్చని శ్రీకాళహస్తి ఒకటవ పట్టణ ఎస్ఐ స్వాతి పేర్కొన్నారు. వాహనదారులు బాధ్యతాయుతంగా వ్యవహరిస్తూ, తమతో పాటు ఇతరుల ప్రాణాల భద్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని ఆమె సూచించారు.
శ్రీకాళహస్తి పట్టణంలోని శ్రీరాంనగర్ కాలనీలో ఉన్న విద్యాజ్యోతి పాఠశాలలో మంగళవారం విద్యార్థులు, ఉపాధ్యాయులకు ట్రాఫిక్ నిబంధనలపై ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ స్వాతి మాట్లాడుతూ ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, కార్లలో ప్రయాణించే వారు సీటు బెల్టు వినియోగించాలని సూచించారు.మైనర్లకు వాహనాలు ఇవ్వడం చట్టరీత్యా నేరమని, తల్లిదండ్రులు ఈ విషయంలో ప్రత్యేక శ్రద్ధ వహించాలని హెచ్చరించారు. మద్యం సేవించి వాహనాలు నడపడం, అతివేగం, సిగ్నల్ జంపింగ్, డ్రైవింగ్ సమయంలో సెల్‌ఫోన్ వినియోగించడం వంటి నిర్లక్ష్యపు చర్యలు ప్రాణాలకు ముప్పుగా మారతాయని తెలిపారు. రహదారి సంకేతాలను గమనిస్తూ, నిర్దేశిత వేగ పరిమితిలో వాహనాలు నడిపితే సురక్షిత ప్రయాణం సాధ్యమవుతుందని వివరించారు.
ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఎస్ఐ సీహెచ్. గోవిందు, హెడ్ కానిస్టేబుల్ హరినాథ రాజు, ప్రముఖ సంఘ సేవకులు డాక్టర్ యల్లంపాటి కోటేశ్వరబాబు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. విద్యార్థులకు చిన్ననాటి నుంచే చట్టాలు, రహదారి భద్రత, సామాజిక బాధ్యతలపైఅవగాహనకల్పించడం అభినందనీయమని వారు పేర్కొన్నారు.
అనంతరం ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పించేందుకు పాఠశాలకు విచ్చేసిన డాక్టర్ యల్లంపాటి కోటేశ్వరబాబు, ఎస్ఐ స్వాతి, పోలీసు సిబ్బందిని పాఠశాల యాజమాన్యం ఘనంగా సన్మానించింది. కార్యక్రమంలో విద్యాజ్యోతి పాఠశాల కరస్పాండెంట్ సంయుక్తారెడ్డి, హెడ్మాస్టర్ ప్రవీణ్ కుమార్ రెడ్డి, ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్థిక వికాసమే లక్ష్యంగా గ్రామీణ బ్యాంక్ రుణాలు

-ఎస్‌హెచ్‌జీలకు రూ.70 కోట్లు.. ఎంఎస్‌ఎంఈలకు రూ.6 కోట్లు.. రిటైల్ రంగానికి రూ.4.50 కోట్లు
-వ్యవసాయ యాంత్రీకరణకు రూ.87 లక్షల హార్వెస్టర్ రుణం ఏపీ గ్రామీణ బ్యాంక్ ఛైర్మన్ కె. ప్రమోద్ కుమార్ రెడ్డి

**శ్రీకాళహస్తి, పెన్ పవర్, సెప్టెంబర్ 22:**
గ్రామీణ ప్రాంతాల్లోని వివిధ వర్గాల ప్రజలకు సకాలంలో రుణ సదుపాయాలు అందించి, వారి ఆర్థిక స్థితిగతులను మెరుగుపరచడమే ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంక్ ప్రధాన లక్ష్యమని బ్యాంక్ ఛైర్మన్ కె. ప్రమోద్ కుమార్ రెడ్డి తెలిపారు. శ్రీకాళహస్తిలో నిర్వహించిన బ్యాంక్ క్రెడిట్ అవుట్‌రీచ్ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.
ఈ సందర్భంగా స్వయం సహాయక సంఘాలు (ఎస్‌హెచ్‌జీలు), సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమలు (ఎంఎస్‌ఎంఈ), రిటైల్ రంగాలకు చెందిన లబ్ధిదారులకు భారీగా రుణ మంజూరు పత్రాలను అందజేశారు. లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ జె. రవికుమార్, రీజనల్ మేనేజర్ ఎన్. కామేశ్వరరావుతో కలిసి ఛైర్మన్ ప్రమోద్ కుమార్ రెడ్డి లబ్ధిదారులకు రూ.70 కోట్ల ఎస్‌హెచ్‌జీ రుణాలు, రూ.6 కోట్ల ఎంఎస్‌ఎంఈ రుణాలు, రూ.4.50 కోట్ల రిటైల్ రుణాల మంజూరు పత్రాలను పంపిణీ చేశారు.
అదేవిధంగా వ్యవసాయ రంగంలో యాంత్రీకరణను ప్రోత్సహించే దిశగా రూ.87 లక్షల హార్వెస్టర్ రుణాన్ని కూడా అందించారు. గ్రామీణ ప్రాంతాల్లోని రైతులు, మహిళలు, చిన్న వ్యాపారులు, పారిశ్రామికవేత్తలకు బ్యాంకింగ్ సేవలు మరింత చేరువ చేయడంతో పాటు, వారి స్వయం ఉపాధి మరియు వ్యాపార అభివృద్ధికి రుణాలు దోహదపడతాయని ఆయన పేర్కొన్నారు.
మంజూరైన రుణాలను ఉత్పాదక కార్యకలాపాలకు సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా అభివృద్ధి సాధించాలని గ్రామీణ పారిశ్రామికవేత్తలు, రైతులు, మహిళలకు ఛైర్మన్ పిలుపునిచ్చారు. గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతానికి బ్యాంకులు, ప్రజలు పరస్పర సహకారంతో ముందుకు సాగాలని సూచించారు.
ఈ కార్యక్రమంలో బ్యాంక్ అధికారులు, సిబ్బంది, వివిధ రంగాలకు చెందిన రుణ లబ్ధిదారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# గోరుకల్లు పరిస్థితిపై అప్రమత్తం-వెంట్‌గేట్ ఘటనపై విచారణ.

**నంద్యాల ప్రతినిధి పెన్ పవర్ సెప్టెంబరు 22**
పాణ్యం మండలం గోరుకల్లు గ్రామంలో నెలకొన్న పరిస్థితులపై జిల్లా యంత్రాంగం అప్రమత్తంగా ఉందని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి తెలిపారు. మంగళవారం గోరుకల్లు గ్రామాన్ని సందర్శించి పరిస్థితులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ప్రజల భద్రతకు ప్రాధాన్యతనిస్తూ అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని, అవసరమైన ముందస్తు చర్యలు చేపట్టాలని ఆదేశించారు.
గోరుకల్లు రిజర్వాయర్ వెంట్‌గేట్ ఎవరు తెరిచారనే అంశంపై సమగ్ర విచారణ జరుగుతోందని కలెక్టర్ తెలిపారు. బాధ్యులుగా తేలిన వారిపై నిబంధనల ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. వరదల కారణంగా నష్టం జరిగిన ప్రాంతాలను గుర్తించి పునరుద్ధరణ పనులు చేపట్టాలని, పారిశుధ్య చర్యలు ముమ్మరం చేయాలని అధికారులను ఆదేశించారు.
పంట నష్టంపై క్షేత్రస్థాయిలో పరిశీలించి సమగ్ర నివేదిక ఇవ్వాలని అధికారులను ఆదేశించారు. గోరుకల్లు పరిసర ప్రాంతాల్లో నీటిమట్టం సుమారు మూడు అడుగులు ఉన్నందున ఇరిగేషన్ అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు. అత్యవసర పరిస్థితుల్లో ప్రజలకు తక్షణ సహాయం అందించేలా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ ఆదేశించారు.




# ట్రాఫిక్ స్టేషన్‌పై ఎస్పీ తనిఖీ-ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు

**నంద్యాల ప్రతినిధి పెన్ పవర్ సెప్టెంబరు 22**
నంద్యాల ట్రాఫిక్ పోలీస్ స్టేషన్‌ను జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్ మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. స్టేషన్ పరిసరాలను పరిశీలించి పరిశుభ్రతకు ప్రాధాన్యం ఇవ్వాలని సిబ్బందికి సూచించారు. పట్టుబడిన వాహనాల వివరాలు, రికార్డులను ఎప్పటికప్పుడు నవీకరించాలని ఆదేశించారు.
ప్రమాద కేసుల దర్యాప్తు, సిబ్బంది విధుల కేటాయింపు, డ్యూటీ రోస్టర్, సాధారణ డైరీ, ఎఫ్ఐఆర్ రికార్డులను ఎస్పీ పరిశీలించారు. పట్టణంలోని ప్రధాన ట్రాఫిక్ ప్రాంతాలు, ట్రాఫిక్ నియంత్రణకు తీసుకుంటున్న చర్యలపై వివరాలు తెలుసుకున్నారు.
మద్యం సేవించి వాహనాలు నడపడం, ఇతర ట్రాఫిక్ నిబంధనలఉల్లంఘనలపై కఠినంగా వ్యవహరించాలని సూచించారు. ట్రాఫిక్ క్రమబద్ధీకరణ, ప్రమాదాల నివారణతో పాటు ప్రజలకు మెరుగైన సేవలు అందించేలా నిరంతరం చర్యలు చేపట్టాలని ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ సుబ్రహ్మణ్యానికి ఆదేశించారు.



# స్థానిక సంస్థల ఎన్నికలను సమర్థవంతంగా ఎదుర్కొందాం... వైసీపీని అధికారంలోకి తీసుకువద్దాం..



-మాజీ ఎమ్మెల్యే శిల్పా రవి రెడ్డి..
-నంద్యాల నియోజకవర్గం గోస్పాడు మండలం...



**నంద్యాల ప్రతినిధి పెన్ పవర్ సెప్టెంబర్ 22**
కూటమి ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్తాం.. స్థానిక సంస్థల ఎన్నికలను సమర్థవంతంగా ఎదుర్కొని వైసీపీని అధికారంలోకి తీసుకువద్దామని మాజీ ఎమ్మెల్యే శిల్పా రవి రెడ్డి నాయకులకు, కార్యకర్తలకు పిలుపు నిచ్చారు. నంద్యాల పట్టణం అన్నపూర్ణ ఫంక్షన్ హాల్ నందు నేటి సాయంత్రం నిర్వహించిన వైఎస్సార్‌సీపీ నంద్యాల నియోజకవర్గం గోస్పాడు మండల స్థాయి నాయకులు, కార్యకర్తలతో సమీక్షా సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా ప్రసంగించారు. అనంతరం వైసీపీ నాయకులకు, కార్యకర్తలకు పార్టీ గుర్తింపు కార్డులను అందజేశారు. కార్యక్రమంలో వైఎస్సార్సీపీ సీఈసీ సభ్యుడు పీపీ నాగిరెడ్డి, వైసీపీ డోన్ నియోజకవర్గ పరిశీలకుడు పీపీ మధుసూదన్ రెడ్డి, నంది రైతు సమాఖ్య అధ్యక్షుడు బెక్కం రామసుబ్బారెడ్డి, వైసీపీ సీనియర్ నాయకుడు ప్రహల్లాద రెడ్డి , గోస్పాడు మండల అధ్యక్షుడు ఆర్థర్ సైమన్, మండల నాయకులు, సర్పంచ్లు, ఎంపీటీసీలు, కార్యకర్తలునంద్యాల నియోజకవర్గం గోస్పాడు మండలం...
పాల్గొన్నారు.
రానున్న స్థానిక సంస్థల ఎన్నికలకు పార్టీ శ్రేణులను సన్నద్ధం చేయడమే లక్ష్యంగా జరిగిన ఈ సమావేశంలో మాజీ ఎమ్మెల్యే శిల్పా రవి చంద్ర కిశోర్ రెడ్డి మాట్లాడుతూ...స్థానిక సంస్థల ఎన్నికలను వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సమర్థవంతంగా ఎదుర్కొని విజయం సాధించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. పార్టీకి కార్యకర్తలే వెన్నెముక లాంటి వారని, కష్ట పడిన ప్రతి కార్యకర్తకు తగిన గుర్తింపు ఉంటుందని, ప్రాధాన్యత ఉందని పేర్కొన్నారు. రానున్న ఎన్నికలవేల వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ హయాంలో అమలు చేసిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. అలాగే కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలు, పాలనలోని వైఫల్యాలను ప్రజలకు వివరించాలని సూచించారు. ప్రతి కార్యకర్త యోదుల్లా ముందుకు వెళ్లాలని విజయాన్ని అందించాలని కోరారు. పార్టీ అండగా ఉంటుంది అని భరోసా ఇచ్చారు. పార్టీని క్షేత్రస్థాయి నుంచి బలోపేతం చేసి, స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ అభ్యర్థుల విజయమే లక్ష్యంగా ప్రతి నాయకుడు, కార్యకర్త సమన్వయంతో పనిచేయాలని పిలుపునిచ్చారు. అలాగే వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సభ్యత్వం పొందిన ప్రతి ఒక్కరికీ పార్టీ ఐడీ కార్డులు అందజేస్తామని నాయకులు తెలిపారు.

# విద్యా ప్రదాత తాళ్ల మల్లేశం మరణం తీరని లోటు!

**ప్రముఖుల సంతాపం కుటుంబ సభ్యులను పరామర్శించిన రాపోలు ఆనంద భాస్కర్, వన్నాల శ్రీరాములు, సాంబారి సమ్మారావు ప్రముఖ నేతలు!**

**పెన్ పవర్ సెప్టెంబర్ 22**

ఉత్తర తెలంగాణ విద్యా రంగంలో తనదైన ముద్ర వేసి, వేలాది మంది విద్యార్థుల భవితకు బంగారు బాటలు వేసిన విద్యాప్రదాత, వరంగల్ లోని తాళ్ల పద్మావతి విద్యాసంస్థల వ్యవస్థాపక చైర్మన్ స్వర్గీయ తాళ్ల మల్లేశం అకాల మరణం విద్యా రంగానికే కాకుండా యావత్ సమాజానికి తీరని లోటని పలువురు రాజకీయ, సామాజిక రంగాల ప్రముఖులు పేర్కొన్నారు. ఇటీవల అనారోగ్యంతో కన్నుమూసిన తాళ్ల మల్లేశం నివాసానికి మంగళవారం ప్రముఖులు విచ్చేసి ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. అనంతరం ఆయన తనయులు తాళ్ల వరుణ్, తాళ్ల వంశీలతో పాటు కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ దుఃఖ సమయంలో కుటుంబానికి భగవంతుడు మనోధైర్యాన్ని ప్రసాదించాలని ఆకాంక్షిస్తూ వారిని ఓదార్చారు.

పరామర్శించిన వారిలో మాజీ రాజ్యసభ సభ్యులు రాపోలు ఆనంద భాస్కర్, వర్ధన్నపేట మాజీ ఎమ్మెల్యే వన్నాల శ్రీరాములు, ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రజా పరిషత్ మాజీ చైర్మన్ సాంబారి సమ్మారావు, సీనియర్ జర్నలిస్టు, తెలంగాణ ఆన్ లైన్ మీడియా వర్కింగ్ జర్నలిస్టుల అసోసియేషన్ రాష్ట్ర కోశాధికారి మరియు 'ఢీంబాయ్ టీవీ' సీఈవో వేముల సదానందం నేత తదితరులు ఉన్నారు.

ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, నిరంతరం విద్యార్థుల ఉన్నతిని కాంక్షించే గొప్ప దార్శనికుడు తాళ్ల మల్లేశం అని కొనియాడారు. విద్యారంగాన్ని ఒక సేవా యజ్ఞంలా భావించి, తాళ్ల పద్మావతి విద్యాసంస్థల ద్వారా ఎందరో విద్యార్థులను ఉన్నత శిఖరాలకు చేర్చిన



ఘనత ఆయనకే దక్కుతుందన్నారు. అటు విద్యారంగానికి, ఇటు పద్మశాలి సమాజ వికాసానికి ఆయన చేసిన నిస్వార్థ సేవలు ఎల్లప్పుడూ స్మరణీయమని, ఆయన మృతి సమాజానికి తీరని నష్టమని ఆవేదన వ్యక్తం చేశారు. మల్లేశం ఆశయాలను, విలువలను ఆయన తనయులు మరింత ముందుకు తీసుకెళ్లాలని ఆకాంక్షించారు.

# బుచ్చిరెడ్డిపాళెం అభివృద్ధికి మరో అడుగు.. హ్యామ్‌తో రూ.22 కోట్ల పనులకు శ్రీకారం

**తిరుమల నుంచి వర్చువల్‌గా హ్యామ్ ప్రాజెక్టుల శంకుస్థాపనలో పాల్గొన్న కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి**
**బుచ్చిరెడ్డిపాళెం మున్సిపాలిటీ అభివృద్ధికి మరో రూ.22 కోట్లు**
**ఇప్పటికే దాదాపు రూ.68 కోట్లతో వివిధ అభివృద్ధి పనులు**

**కోవూరు పెన్ పవర్ సెప్టెంబర్ 22.**

రాష్ట్రవ్యాప్తంగా జరిగిన హ్యామ్ (హైబ్రిడ్ అన్నుటీ మోడల్ ) ప్రాజెక్టుల వర్చువల్ ఫౌండేషన్ కార్యక్రమంలో కోవూరు శాసనసభ్యులు వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి మంగళవారం తిరుమల నుంచి వర్చువల్‌గా పాల్గొన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కుప్పం నుంచి ఈ కార్యక్రమాన్ని వర్చువల్‌గా ప్రారంభించారు. ఇందులో భాగంగా బుచ్చిరెడ్డిపాళెం మున్సిపాలిటీ అభివృద్ధి పనులకు రూ. 22 కోట్ల నిధులు కేటాయించడంతో ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి హర్షం వ్యక్తం చేశారు.

బుచ్చిరెడ్డిపాళెం అభివృద్ధికి భారీ నిధులు

బుచ్చిరెడ్డిపాళెం మున్సిపాలిటీని అభివృద్ధి చేసే దిశగా ఇప్పటికే దాదాపు రూ. 68 కోట్లతో వివిధ అభివృద్ధి పనులు చేపట్టినట్లు ఎమ్మెల్యే శ్రీమతి వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి తెలిపారు. అధికారంలోకి వచ్చిన రెండేళ్లలో బుచ్చిరెడ్డిపాళెం మున్సిపాలిటీని గ్రేడ్-2 మున్సిపాలిటీగా అభివృద్ధి చేసుకున్నామని అన్నారు. తాజాగా హ్యామ్ విధానంలో భాగంగా మరో రూ. 22 కోట్ల నిధులు కేటాయించడంతో బుచ్చిరెడ్డిపాళెం మున్సిపాలిటీ అభివృద్ధికి మరింత ఊతం లభించిందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఇప్పటికే



చేపట్టిన రూ. 68 కోట్ల పనులకు తాజా రూ. 22 కోట్లను కలిపితే మొత్తం దాదాపు రూ. 90 కోట్లతో బుచ్చిరెడ్డిపాళెం మున్సిపాలిటీలో వివిధ అభివృద్ధి పనులు చేపట్టే అవకాశం ఏర్పడిందని తెలిపారు.

బుచ్చిరెడ్డిపాళెం మున్సిపాలిటీ అభివృద్ధికి నిరంతరం సహకరిస్తూ అవసరమైన నిధులు కేటాయిస్తున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మున్సిపల్, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణ ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. బుచ్చిరెడ్డిపాళెం అభివృద్ధికి ప్రభుత్వం అందిస్తున్న సహకారంతో పట్టణంలో మౌలిక వసతులు మరింత మెరుగుపడతాయని, ప్రజలకు మెరుగైన సౌకర్యాలు అందుబాటులోకి వస్తాయని ఎమ్మెల్యే పేర్కొన్నారు.

# గ్రీవెన్స్ కార్యక్రమంలో రాష్ట్ర న్యాయ మరియు మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్



**పెన్ పవర్, సెప్టెంబర్ 22**

గ్రీవెన్స్ కార్యక్రమంలో రాష్ట్ర న్యాయ మరియు మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ పాల్గొని ప్రజల నుంచి వినతులను నేరుగా స్వీకరించారు.

ఈ కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో హాజరైన ప్రజల నుండి వినతులను మంత్రి ఓర్పుగా విని ప్రతి అర్జీపై ప్రత్యేక దృష్టి సారిస్తూ అక్కడికక్కడే సంబంధిత అధికారులతో ఫోన్‌లో మాట్లాడి సమస్యల పరిష్కారానికి తక్షణ చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ప్రజలకు వేగవంతమైన సేవలు అందించడంతో పాటు పారదర్శకంగా వ్యవహరించాలని అధికారులకు స్పష్టం చేసిన మంత్రి, బాధితులకు త్వరితగతిన ఉపశమనం కల్పించేందుకు కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు.

ఈ సందర్భంగా ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ వారి సమస్యలు పూర్తిగా పరిష్కారమయ్యే వరకు బాధ్యతాయుతంగా పనిచేయడం కూటమి ప్రభుత్వ లక్ష్యమని మంత్రి ఎన్ఎండి ఫరూక్ పేర్కొన్నారు

# చేపల కోసం చేసిన పని.. గోరుకల్లు గ్రామాన్ని వణికించింది...!

**గేట్ల నిర్వహణలో నిర్లక్ష్యం.. గ్రామంలోకి వరద నీరు.. ప్రజల ప్రాణాలతో చెలగాటం వద్దు - కాటసాని..**

**పాణ్యం పెన్ పవర్ సెప్టెంబర్ 22**

గోరుకల్లు: గ్రామంలోకి వరద నీరు చేరడంతో గోరుకల్లు గ్రామస్తులు తీవ్ర ఆందోళనకు గురైన నేపథ్యంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నంద్యాల జిల్లా అధ్యక్షులు, పాణ్యం మాజీ ఎమ్మెల్యే కాటసాని రామభూపాల్ రెడ్డి గ్రామానికి వెళ్లి పరిస్థితిని పరిశీలించారు...

**ఈ సందర్భంగా కాటసాని మాట్లాడుతూ..!**

ప్రజలకు ఎలాంటి ప్రాణ నష్టం జరగకుండా దేవుడిని ప్రార్థించాల్సిన పరిస్థితి రావడం బాధాకరమన్నారు. వరద నీటి కారణంగా రోడ్లు దెబ్బతినడం, పంటలకు నష్టం వాటిల్లే పరిస్థితి ఏర్పడటంతో పాటు గ్రామంలోని మౌలిక వసతులు కూడా దెబ్బతింటున్నాయని తెలిపారు..

చేపల కోసం గేట్లను నిర్వహించిన విధానం వల్లే గ్రామంలోకి నీరు వచ్చే పరిస్థితి ఏర్పడిందని, గేట్లను ఎవరు, ఎందుకు నిర్వహించారనే దానిపై అధికారులు



స్పష్టత ఇవ్వాలని కాటసాని డిమాండ్ చేశారు. ప్రజల భద్రత కంటే ఇతర ప్రయోజనాలకు ప్రాధాన్యత ఇవ్వడం సరికాదన్నారు...

వరద నీటితో ఎలిమెంటరీ స్కూల్ పరిసరాలు, రోడ్లు, గ్రామంలోని ఇతర ప్రాంతాలు ప్రభావితమవుతున్నాయని, విద్యార్థులు మరియు గ్రామస్తుల భద్రతపై అధికారులు తక్షణమే దృష్టి పెట్టాలని కోరారు...

ఉదయం నుంచే అధికారులు, సంబంధిత శాఖల అధికారులకు ఫోన్ చేస్తున్నా స్పందన లేకపోవడం బాధాకరం అని కాటసాని అన్నారు. ప్రజల సమస్యలు



చెప్పేందుకు ఫోన్ చేసినప్పుడు అధికారులు అందుబాటులో ఉండాలని, ప్రజలకు జవాబుదారీగా పనిచేయాలని సూచించారు..జిల్లా కలెక్టర్ గోరుకల్లు గ్రామ పరిస్థితిని ప్రత్యేకంగా పరిశీలించి, అవసరమైన చర్యలు చేపట్టాలని, వరద సమస్యకు శాశ్వత పరిష్కారం చూపేలా నిధులు కేటాయించాలని కాటసాని కోరారు..

"అధికారులు ఎవరి పట్లా పక్షపాతం లేకుండా ఉద్యోగ ధర్మాన్ని నిర్వర్తించాలి. ప్రజలకు న్యాయం చేయడం అధికారుల బాధ్యత. గోరుకల్లు ప్రజల భద్రత విషయంలో ఎలాంటి నిర్లక్ష్యాన్ని సహించేది లేదు" అని కాటసాని రామభూపాల్ రెడ్డి స్పష్టం చేశారు..

# రాష్ట్ర స్థాయి ఒలింపియాడ్ పరీక్షల్లో శాంతినికేతన్, సంకల్ప్ విద్యార్థుల ప్రతిభ




**నంద్యాల ప్రతినిధి పెన్ పవర్ సెప్టెంబర్ 22**

నంద్యాల: ఈ-అభ్యాస్ (ఈ - అభ్యాస్ ) అకాడమీ ఆధ్వర్యంలో నిర్వహించిన 202526 రాష్ట్ర స్థాయి ఒలింపియాడ్ పరీక్షల్లో శాంతినికేతన్ విద్యాసంస్థలు, సంకల్ప్ స్కూల్స్ విద్యార్థులు ప్రతిభ చాటారు. అపుస్మా శాట్ (అపుస్మా సెట్)లో 9 మంది, కలాం సైంటిఫిక్ ఆప్టిట్యూడ్ టెస్ట్ ( కె- సెట్)లో ఇద్దరు విద్యార్థులు రాష్ట్ర స్థాయి ర్యాంకులు సాధించి ఘన విజయం అందుకున్నారు.

అపుస్మా సెట్ రాష్ట్ర స్థాయి ర్యాంకర్లు

శ్రీ శాంతినికేతన్ సీబీఎస్ఈ, ఎస్. హర్షవర్ధన్ 5వ తరగతి స్టేట్ 1వ ర్యాంక్, బి. భవాజ్ఞ 7వ తరగతి స్టేట్ 3వ ర్యాంక్- చెరివిత 9వ తరగతి స్టేట్ 3వ ర్యాంక్

శాంతినికేతన్ ఇంగ్లీష్ మీడియం స్కూల్, క్రాంతినగర్ - ఎస్. లోహిత్ నాయక్ 4వ తరగతి స్టేట్ 3వ ర్యాంక్, ఎస్. కార్తీక్ 8వ తరగతి స్టేట్ 3వ ర్యాంక్, జేసీ సంతోష్ 9వ తరగతి స్టేట్ 2వ ర్యాంక్శాంతినికేతన్ స్కూల్, సంజీవనగర్ - కే.ఎస్. సానియా 4వ తరగతి స్టేట్ 3వ ర్యాంక్

శ్రీ సంకల్ప్ ఒలింపియాడ్ స్కూల్- జి. ఐశ్వర్య రెడ్డి 4వ తరగతి స్టేట్ 3వ ర్యాంక్, సంకల్ప్ ఒలింపియాడ్ స్కూల్- షేక్ శ్రేష్ట 6వ తరగతి స్టేట్ 2వ ర్యాంక్, కె -సెట్ రాష్ట్ర స్థాయి ర్యాంకర్లులి

శ్రీ శాంతినికేతన్ స్కూల్- ఎన్. కార్తీక్ 8వ తరగతి స్టేట్ 1వ ర్యాంక్, ఎస్. హరిచరణ్ 10వ తరగతి స్టేట్ 3వ ర్యాంక్

ఈ సందర్భంగా పాఠశాలలో నిర్వహించిన అభినందన సభలో పాఠశాల చైర్మన్ సుధాకర్, ఈ-అభ్యాస్ అకాడమీ ఏపీ సీఈఓ శ్రీ సాయి రామకృష్ణ పాల్గొని విజేతలను అభినందించారు. విద్యార్థులకు ప్రశంసా పత్రాలు, జ్ఞాపికలతో పాటు నగదు బహుమతులను అందజేశారు.

రాష్ట్ర స్థాయిలో ప్రథమ ర్యాంకు సాధించిన విద్యార్థులకు రూ. 3,000, ద్వితీయ ర్యాంకర్లకు రూ. 2,000, తృతీయ ర్యాంకర్లకు రూ. 1,000 చొప్పున నగదు పురస్కారాలు అందించారు. విజేతలను తీర్చిదిద్దిన ఉపాధ్యాయులను కూడా శాలువాలతో ఘనంగా సత్కరించారు.

ప్రాథమిక స్థాయి నుంచే అందిస్తున్న కాన్సెప్ట్ ఆధారిత బోధన, పటిష్టమైన ఐఐటీ ఫౌండేషన్ శిక్షణ వల్లే విద్యార్థులు రాష్ట్ర స్థాయిలో ఈ అద్భుత విజయాలను సాధించగలిగారని పాఠశాల యాజమాన్యం పేర్కొంది.

ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాళ్లు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.

# 52 వార్డుల్లో 1.99 లక్షల మంది ఓటర్లు-మున్సిపల్ కమిషనర్ బి. శేషన్న

**,నంద్యాల ప్రతినిధి పెన్ పవర్ సెప్టెంబరు 22:**

నంద్యాల పట్టణంలోని 52 వార్డుల్లో మొత్తం 1,99,238 మంది ఓటర్లు ఉన్నారని మున్సిపల్ కమిషనర్ బి. శేషన్న తెలిపారు. ఇందులో 96,672 మంది పురుషులు, 1,02,488 మంది మహిళలు, 78 మంది ఇతరులు ఉన్నారని వెల్లడించారు. మున్సిపల్ కార్యాలయంలో మంగళవారం 52 వార్డుల ఓటర్ల జాబితాను కమిషనర్ బి. శేషన్న అధికారికంగా విడుదల చేశారు.

ఓటర్ల జాబితాలో ప్రతి అర్హుడి పేరు ఉండేలా, అనర్హుల పేర్లు లేకుండా క్షుణ్ణంగా పరిశీలించాలని కమిషనర్



అధికారులను ఆదేశించారు. పేర్లు, చిరునామాలు, ఇతర వివరాల్లో ఏవైనా తప్పులు ఉంటే గుర్తించి సరిదిద్దేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఎన్నికల ప్రక్రియలో ఓటర్ల జాబితా అత్యంత కీలకమని, ఎలాంటి లోపాలకు తావులేకుండా అధికారులు బాధ్యతతో వ్యవహరించాలని బి. శేషన్న స్పష్టం చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ అసిస్టెంట్ కమిషనర్ కె. కళ్యాణిబాయి, ఎంఈ నాగభూషణం రెడ్డి, డీఈలు పవన్ కుమార్, రసూల్, టౌన్ ప్లానింగ్ అధికారి నరసింహమూర్తి, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ విక్రమ్, శానిటేషన్ సూపర్‌వైజర్లు మురళీధర్, శివప్రసాద్ రెడ్డితో పాటు మున్సిపల్ సిబ్బంది. సచివాలయ సిబ్బంది. పాల్గొన్నారు.

# మారుమూల గ్రామం నుంచి రాష్ట్రస్థాయికి.. యువశ్రీ మురళి అక్షర ప్రస్థానానికి ఘన సన్మానం

**తెలుగు భాషకు, ప్రభుత్వ పాఠశాలలకు గౌరవం తీసుకొచ్చారు: సత్యవేడు ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం**

**బుచ్చినాయుడుకండ్రిగ,పెన్ పవర్,సెప్టెంబర్ 22:**

మారుమూల గ్రామంలో పుట్టి తెలుగు భాషపై మక్కువతో ఉపాధ్యాయ వృత్తిలో అడుగుపెట్టి, విద్యార్థుల్లో సృజనాత్మకతను వెలికితీస్తూ రాష్ట్రస్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయుడిగా గుర్తింపు పొందిన యువశ్రీ మురళిని సత్యవేడు ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం ఘనంగా సన్మానించారు.

బుచ్చినాయుడుకండ్రిగ మండలం కళ్లివెట్టు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విధులు నిర్వహిస్తున్న యువశ్రీ మురళిని ఎమ్మెల్యే ప్రత్యేకంగా అభినందించి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. యువశ్రీ మురళికి లభించిన పురస్కారం ఒక్క వ్యక్తికి దక్కిన గౌరవం మాత్రమే కాదని, సత్యవేడు ప్రాంతానికి, బుచ్చినాయుడుకండ్రిగ మండలానికి, తెలుగు భాషకు, ప్రభుత్వ పాఠశాలలకు దక్కిన గౌరవమని అన్నారు.

ఉపాధ్యాయ వృత్తిని అక్షర ఉద్యమంగా మార్చారు

యువశ్రీ మురళి ఉపాధ్యాయుడిగా తన బాధ్యతను కేవలం తరగతి గది వరకే పరిమితం చేయకుండా, విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మక ప్రతిభను వెలికితీసేందుకు కృషి చేశారని ఎమ్మెల్యే కొనియాడారు. పిల్లలతో రచనలు చేయించడం, వారి సృజనకు పుస్తక రూపం కల్పించడం, తెలుగు సాహిత్యాన్ని ప్రజలకు చేరువ చేయడం వంటి కార్యక్రమాలు చేపట్టారని పేర్కొన్నారు.

'బాలల నేస్తం', 'బడి పిల్లల కథా చిత్రాలు', 'తెలుగు మార్గదర్శి' వంటి కార్యక్రమాల ద్వారా విద్యార్థులకు వేదిక కల్పించడంతో పాటు, డిజిటల్ మాధ్యమాల ద్వారా తెలుగు పాఠాలను మరింత మందికి చేరువ చేశారని తెలిపారు. పాఠ్యపుస్తక రచయితగా, రిసోర్స్ పర్సన్‌గా ఉపాధ్యాయులకు మార్గదర్శనం చేయడం అభినందనీయమన్నారు.

"తెలుగును బోధించలేదు.. బతికించారు"

తెలుగు కేవలం ఒక సబ్జెక్టు కాదని, అది మన సంస్కృతి, అస్తిత్వానికి ప్రతీక అని ఎమ్మెల్యే ఆదిమూలం అన్నారు. "తెలుగును బోధించడమే కాకుండా, తెలుగును బతికించేలా యువశ్రీ మురళి చేస్తున్న సేవలు ప్రశంసనీయం" అని అన్నారు.

ఒక మంచి ఉపాధ్యాయుడు విద్యార్థిని పరీక్షలో ఉత్తీర్ణుడిని చేస్తే, గొప్ప



ఉపాధ్యాయుడు విద్యార్థిలోని ప్రతిభను గుర్తించి జీవితానికి దిశానిర్దేశం చేస్తారని, యువశ్రీ మురళి అలాంటి గురువుగా నిలిచారని పేర్కొన్నారు.అక్షర తపస్సుకు దక్కిన గుర్తింపురాష్ట్రస్థాయి పురస్కారం ఒక్కరోజులో వచ్చిన గుర్తింపు కాదని, దాని వెనుక ఎన్నో సంవత్సరాల నిరంతర శ్రమ, అధ్యయనం, విద్యార్థులపై ప్రేమ, తెలుగు భాషపై అభిమానం ఉన్నాయని ఎమ్మెల్యే అన్నారు. "అవార్డు కోసం పనిచేసిన వ్యక్తి కాదు.. పనిచేస్తూ వెళ్లారు.. అవార్డు ఆయనను వెతుక్కుంటూ వచ్చింది" అని ప్రశంసించారు.

మారుమూల కళ్లివెట్టు నుంచి రాష్ట్రస్థాయి గుర్తింపు పొందడం ఈ ప్రాంత యువతకు, ఉపాధ్యాయులకు స్ఫూర్తిదాయకమన్నారు. ప్రాంతం చిన్నదైనా సంకల్పం గొప్పగా ఉంటే ఉన్నత శిఖరాలను చేరవచ్చని, యువశ్రీ మురళి అందుకు ప్రత్యక్ష ఉదాహరణ అని పేర్కొన్నారు.

"మీకు వచ్చిన ఈ గౌరవంతో కళ్లివెట్టు, బుచ్చినాయుడుకండ్రిగ, సత్యవేడు నియోజకవర్గం గర్విస్తోంది. మీ అక్షర ప్రస్థానం మరెన్నో తరాలకు స్ఫూర్తిగా నిలవాలి. ఈ పురస్కారం మీ సేవా ప్రస్థానానికి మైలురాయిగా నిలవాలి.. ముగింపు కాకూడదు" అని ఎమ్మెల్యే ఆకాంక్షించారు.అనంతరం యువశ్రీ మురళిని ఘనంగా సన్మానించి ఆయన విద్యా, సాహిత్య, భాషా సేవలను అభినందించారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, స్థానిక ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

# పట్టణాల అభివృద్ధికి హ్యామ్‌తో మహర్దశ.. నెల్లూరు జిల్లాకు రూ.380 కోట్ల కేటాయింపు

**కుప్పం నుంచి వర్చువల్‌గా హ్యామ్ ప్రాజెక్టులకు శంకుస్థాపన చేసిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు**
**నెల్లూరు నుంచి వర్చువల్‌గా హ్యామ్ ( హెచ్ ఏ ఎం ) ప్రాజెక్టుల ప్రారంభ కార్యక్రమంలో పాల్గొన్న ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి**
**రాష్ట్రవ్యాప్తంగా 123 పట్టణ స్థానిక సంస్థల్లో రూ.11,360 కోట్లతో అభివృద్ధి పనులకు శంకుస్థాపన**

**నెల్లూరు పెన్ పవర్ సెప్టెంబర్ 22.**

నెల్లూరు కార్పొరేషన్‌లో రూ. 240 కోట్లతో అభివృద్ధి పనులకు శ్రీకారంనెల్లూరు జిల్లాలో కార్పొరేషన్, నాలుగు మున్సిపాలిటీలు, ఒక నగర పంచాయతీలో హ్యామ్ పనులురోడ్లు, వీధి దీపాలు, పార్కులు, డ్రైనేజీ వంటి మౌలిక వసతులకు ప్రాధాన్యంపట్టణ ప్రాంతాల్లో అభివృద్ధి పనులకు అవసరమైన నిధులను సమీకరించుకుంటూ పనులను వేగంగా ముందుకు తీసుకెళ్లేందుకు రూపొందించిన హ్యామ్ (హైబ్రిడ్ అన్నుటీ మోడల్ ) విధానం ద్వారా రాష్ట్రంలోని పట్టణ ప్రాంతాల రూపురేఖలు మారనున్నాయని నెల్లూరు పార్లమెంటు సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా 123 పట్టణ స్థానిక సంస్థల్లో రూ. 11,360 కోట్లతో చేపట్టనున్న అభివృద్ధి పనులకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కుప్పం నుంచి వర్చువల్‌గా శంకుస్థాపన చేసిన కార్యక్రమంలో మంగళవారం ఉదయం నెల్లూరు నుంచి ఎంపీ వేమిరెడ్డి పాల్గొన్నారు.

నెల్లూరు జిల్లాకు రూ. 380 కోట్లుహ్యామ్ కింద నెల్లూరు జిల్లాకు రూ. 380 కోట్ల నిధులు కేటాయించినట్లు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి తెలిపారు. ఇందులో భాగంగా నెల్లూరు కార్పొరేషన్‌లో రూ. 240 కోట్లతో అభివృద్ధి పనులకు శంకుస్థాపన జరిగినట్లు చెప్పారు. నెల్లూరు కార్పొరేషన్‌తో పాటు జిల్లాలోని నాలుగు



మున్సిపాలిటీలు, ఒక నగర పంచాయతీలో అభివృద్ధి పనులు చేపట్టనున్నట్లు వెల్లడించారు.

పట్టణ ప్రాంతాల్లో అభివృద్ధి పనులు నిధుల కొరత కారణంగా నిలిచిపోకుండా ముందుకు తీసుకెళ్లాలనే ఉద్దేశంతో హ్యామ్ విధానాన్ని రూపొందించినట్లు ఎంపీ తెలిపారు. ఈ విధానంలో ప్రాజెక్టు మొత్తం వ్యయంలో 40 శాతం ప్రభుత్వ వాటాగా ఉంటుందని, మిగిలిన మొత్తాన్ని ప్రైవేట్ భాగస్వామి ద్వారా సమకూర్చుకునే విధానం ఉంటుందని వివరించారు. ప్రైవేట్ భాగస్వామి భరించిన మొత్తాన్ని 10 ఏళ్ల వ్యవధిలో వాయిదాల రూపంలో వడ్డీతో కలిపి తిరిగి చెల్లించే విధానం ఉంటుందని చెప్పారు.

నెల్లూరు రూపురేఖల్లో మార్పునెల్లూరు నగరంలో ఇప్పటికే దాదాపు రూ. 1,000 కోట్ల విలువైన టెండర్లు పూర్తయినట్లు ఎంపీ వేమిరెడ్డి తెలిపారు. ఆయా పనులు పూర్తయితే నగరంలో రోడ్లు, వీధి దీపాలు, పార్కులు, డ్రైనేజీతో పాటు ఇతర మౌలిక వసతులు మెరుగుపడతాయని చెప్పారు. హ్యామ్ విధానం ద్వారా రాష్ట్రంలోని మున్సిపాలిటీల్లో కూడా పట్టణ మౌలిక వసతుల అభివృద్ధికి అవకాశం ఏర్పడుతుందని పేర్కొన్నారు. ప్రజలకు మెరుగైన పట్టణ వాతావరణం, పర్యావరణం, మౌలిక వసతులు అందించాలనే లక్ష్యంతో ఈ స్థాయిలో అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నట్లు ఎంపీ తెలిపారు. పట్టణాలతో పాటు గ్రామీణ ప్రాంతాల్లోనూ అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయని చెప్పారు.

వీబీ జీ రామ్ జీ ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో అభివృద్ధి ఈ నెల 29వ తేదీన వరికుంటపాడు మండలం రామాపురంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ చేతుల మీదుగా 'పల్లె పండగ 3.0' కార్యక్రమం ప్రారంభం కానున్నట్లు ఎంపీ తెలిపారు. దాదాపు రూ. 10 వేల కోట్లతో గ్రామీణ ప్రాంతాల్లో అభివృద్ధి పనులు చేపట్టనున్నట్లు చెప్పారు. హ్యామ్ ద్వారా పట్టణ ప్రాంతాల్లో, పల్లె పండగ 3.0 ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక వసతుల అభివృద్ధికి అవకాశం ఏర్పడుతోందని ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి పేర్కొన్నారు.

స్థానిక ఎన్నికలకు సిద్ధం కావాలిరాష్ట్రంలో ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై ప్రజలకు అవగాహన కల్పించాల్సిన బాధ్యత ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలపై ఉందని ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి తెలిపారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని పట్టణాల్లో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించాలని సూచించారు. నెల్లూరు కార్పొరేషన్‌లో 72 డివిజన్లలోనూ పార్టీ అభ్యర్థుల విజయానికి సమష్టిగా కృషి చేయాలని ఎంపీ పిలుపునిచ్చారు.

# గ్రామ సేవకుల ఉద్యమం.



**,పెన్ పవర్,సెప్టెంబర్ 22:**

తమ సమస్యలు పరిష్కరించుకోవాలని కోరుతూ రాష్ట్ర గ్రామ సేవకుల సంఘ జేఏసీ ఇచ్చిన పిలుపు మేరకు మండల గ్రామ సేవకులు సహాయ నిరాకరణ ఉద్యమం ఏడవవరోజు మంగళవారం కొనసాగింది. స్థానిక రెవెన్యూ కార్యాలయం వద్ద నల్లబ్యాడ్జీలు ధరించి నిర్వహించిన ఆందోళనలో గ్రామ సేవకులు పాల్గొన్నారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ తమకు పే స్కేల్ అమలు చేయాలని, నామినీ విఆర్వలుగా విధులు నిర్వహిస్తున్నవారిని రెగ్యులర్ చేయాలని, తమకు పదోన్నతి కోటాను 30 నుండి 70 శాతానికి పెంచాలని, కారున్య నియామకాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కోటిపల్లి వేణు, మోటూరి చంటి, కటికరెడ్డి గణేష్, చిలకలపూడి త్రివిక్రమ్, నిప్పులేటి కుమారీ, రావూరి మంగతాయారు, ముచ్చర్ల సత్యనారాయణ, మోటూరి రవి కుమార్, యర్రంశెట్టి ప్రసాద్, నేతల ఏడుకొండలు, బొక్కా ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# ఎలెవన్ స్టార్ యూత్ ఆధ్వర్యంలో ఫోక్ సింగర్ శిరీష సందడి

**పెన్ పవర్ సెప్టెంబర్ 22.**

వేల్పూర్ మండలం కుకునూర్ గ్రామంలోని వినాయక నవరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగానే కుకునూర్ ఎలెవన్ స్టార్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 21-09-2026 నాడు తెలంగాణ జానపద ఫోక్ సింగర్ శిరీష మరియు శిరీష కళా బృందంను ఆహ్వానించారు. గణపతి నవరాత్రి ఉత్సవాల భాగంగానే ఎనిమిదవ రోజు నాడు ఎంతో ఘనంగా కళాబృందం వారు గణపతి భక్తి పాటలతో మొదలుకొని తెలంగాణ జానపద పల్లె పాటలతో డాన్సులతో,కామెడీ మిమిక్రీ తో,బతుకమ్మని గుర్తు చేసుకుని బతుకమ్మ ఆటపాటలతో అక్కడ ఉన్న పిల్లలు పెద్దలు బతుకమ్మ పాటలకు చిందులు వేశారు.ఈ ప్రోగ్రాంను చూడడానికి చుట్టుపక్కల గ్రామాల నుండి చూడడానికి జనాలు అత్యధిక సంఖ్యలో వచ్చారు.ఈ ప్రోగ్రాం గ్రాండ్ సక్సెస్ అయ్యిందని ఎలెవెవన్ యూత్ అసోసియేషన్ సభ్యులు తెలిపారు. ఇలాంటి ఈవెంట్ జరపడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమానికి సహకరించినటువంటి గ్రామ అభివృద్ధి కమిటీ సర్పంచ్, ఉప సర్పంచ్, వేల్పూర్ పోలీసులకు,




గ్రామ ప్రజలకు మరియు ఇందులో పాల్గొన్న వారందరు కూడా కృతజ్ఞతలు తెలిపారు.

# పేటలో నరకయాతనగా మారిన ప్రయాణం... పట్టించుకోని అధికారులు..



**పెన్ పవర్ సెప్టెంబర్ 22.**

చిలకలూరిపేట: పట్టణంలోని భావనరుషినగర్,తండ్రి సన్నిధి చేర్చి ప్రాంతంలో మట్టి రోడ్డుపై వర్షపు నీరు నిలిచిపోవడంతో స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కొద్దిపాటి వర్షాలకి రోడ్డు అంతా జలమయం, బురద కావడంతో రాకపోకలు పూర్తిగా స్థంభించిపోయాయి.

అకాల వర్షాల కారణంగా రోడ్డుపై నిలిచిన నీటితో పాటు చుట్టుపక్కలఅపరిశుభ్రత పెరిగి, ఇళ్లలోకి పాములు,విష పురుగుల పట్లు వస్తున్నాయని స్థానిక ప్రజలు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

**ప్రమాదకరంగా మారిన ప్రయాణం..**

రోడ్డుపై నడవాలంటే పిల్లలు,వృద్ధులు, మహిళలు నానా తంటాలుపడుతున్నారు.బురదమయమైన ఈ దారిలో నడకఓయుద్ధంలామారిందనివాసులువాపోతున్నారు.ఇకనైనా సంబంధిత అధికారులు స్పందించి, తక్షణమే రోడ్డుకు మరమ్మతులు చేపట్టి తమ ప్రాణాలను కాపాడాలని ఆ ప్రాంత ప్రజలు కోరుతున్నారు.

# తాడిగడపఉయ్యూరు అభివృద్ధికి భారీ నిధులు హ్యామ్ పనులకు శ్రీకారం చుట్టిన సీఎం చంద్రబాబు

**పెన్ పవర్ సెప్టెంబర్ 22.**

తాడిగడప మున్సిపాలిటీ పరిధిలో హ్యామ్ పథకం ద్వారా రూ.51 కోట్ల విలువైన అభివృద్ధి పనులకు ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు వర్చువల్ విధానంలో శంకుస్థాపన చేశారు,భారీగా నిధులు కేటాయించిన ముఖ్యమంత్రి పెనమలూరు ఎమ్మెల్యే శ్రీ బోడే ప్రసాద్ కృతజ్ఞతలు తెలిపారు.ఉయ్యూరు ప్రజల తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపే దిశగా తోట్లవల్లూరు కృష్ణానది నుంచి రూ.98 కోట్లతో పైపులైన్ ద్వారా నేరుగా ఉయ్యూరుకు తాగునీరు అందించేందుకు చర్యలు చేపట్టామని ఎమ్మెల్యే తెలిపారు,ఇప్పటికే సుమారు 2 కిలోమీటర్లపైపులైన్‌నిర్మాణంపూర్తయిందని పేర్కొన్నారు...

ఉయ్యూరులో పాత పైపులైన్లను తొలగించి కొత్త పైపులైన్లతో పాటు ఓవర్‌హెడ్ ట్యాంకుల నిర్మాణం చేపడుతున్నామని,హ్యామ్ పథకం కింద రూ.8 కోట్లతో మొదటి దశ రోడ్డు పనులు ప్రారంభించామని తెలిపారు. ఉయ్యూరులోని టిడ్కో ఇళ్లలో సుమారు 400 ప్లాట్లు వచ్చే నెలాఖరుకు ప్రారంభోత్సవానికి సిద్ధం కానున్నాయని వెల్లడించారు,టిడ్కో కాలనీలో రోడ్లు,డ్రైనేజీ,మంచినీటి పైపులైన్ పనులు ఇప్పటికే ప్రారంభమయ్యాయని తెలిపారు.వచ్చే ఏడాది జనవరి 15న సంక్రాంతి సందర్భంగా టిడ్కో ఇళ్లలో సామూహిక గృహప్రవేశాలు నిర్వహించేలా పనులు పూర్తి చేస్తామని బోడే ప్రసాద్ తెలిపారు...

తాడిగడప మున్సిపాలిటీ పరిధిలో హ్యామ్ మొదటి విడతలో రూ.51 కోట్లతో అభివృద్ధి పనులు చేపడుతున్నామని,రాబోయే రోజుల్లో రోడ్లు, డ్రైనేజీ తదితర మౌలిక వసతుల కోసం రూ.294 కోట్ల వరకు నిధులు కేటాయించేలా చర్యలు తీసుకుంటున్నామని



తెలిపారు...

ఇప్పటికే తాడిగడప మున్సిపాలిటీ పరిధిలో రూ.80 కోట్ల విలువైన అభివృద్ధి పనులు పూర్తి చేశామని పేర్కొన్నారు...

అభివృద్ధిలో రాజీ పడే ప్రసక్తే లేదు...ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని దశలవారీగా నెరవేర్చడమే మా లక్ష్యం అని ఎమ్మెల్యే బోడే ప్రసాద్ స్పష్టం చేశారు.

ఈ కార్యక్రమంలో కృష్ణా జిల్లా టీడీపీ అధ్యక్షులు రాష్ట్ర గౌడ సంక్షేమ మరియు అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ శ్రీ వీరంకి వెంకట గురుమూర్తి తాడిగడప మున్సిపాలిటీ అధ్యక్షులు అనుమోలు ప్రభాకర్ రావు రాష్ట్ర గౌడ సంక్షేమ మరియు అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్ శౌంఠి శివరామ ప్రసాద్ గౌడ్ రాష్ట్ర అగ్నికుల క్షత్రియ వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ పీత గోపీచంద్ రాష్ట్ర రజక కార్పొరేషన్ డైరెక్టర్ తాతపూడి గణేష్ రాష్ట్ర సగర కార్పొరేషన్ డైరెక్టర్ తాడిశెట్టి వీరస్వామి బిజెపి నాయకులు ఏకుల విజయేంద్ర ఉయ్యూరు, తాడిగడప మున్సిపాలిటీల డివిజన్ అధ్యక్షులు, కూటమి నాయకులు, మున్సిపాలిటీ అధికారులు తదితరులు పాల్గొన్నారు...

# అనంతపురంలో ఘనంగావడ్డే సంఘం ఆత్మీయ సమ్మేళన





**- ఆలూరు నుండి భారీగా తరలి వెళ్లిన వడ్డే సంఘం నాయకులు కులస్తులు .**

**పెన్ పవర్ సెప్టెంబర్ 22.**

ఆలూరు అనంతపురంలో మంగళవారం రోజున జరిగిన వడ్డె సంఘం ఆత్మీయ సమ్మేళనం ఎమ్మెల్సీ రమాదేవి ఆధ్వర్యంలో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ఆలూరు నుండి వడ్డె శ్రావణి వాసు నాయకత్వంలో సంఘం నాయకులందరూపెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ఈ ఆత్మీయ సమ్మేళనం వడ్డె సంఘం యొక్క ఐక్యతను చాటడమే కాకుండా, కులస్తుల సంక్షేమం మరియు అభివృద్ధి కోసం తీసుకోవలసిన భవిష్యత్ కార్యాచరణపై కీలక నిర్ణయాలు తీసుకోవడానికి ఒక వేదికగా నిలిచింది. ఈ సభలో వడ్డె సంఘం యొక్క సాంస్కృతిక ఐక్యతను చాటిచెబుతూ, సంఘం అభివృద్ధికి తీసుకోవాల్సిన చర్యలపై లోతుగా చర్చించారు. ముఖ్యంగా, ఆలూరు నియోజకవర్గం నుండి హాజరైన నాయకురాలు వడ్డె శ్రావణి వాసు,మాట్లాడుతూ,కులస్తులందరూ విద్యా, ఆర్థిక రంగాల్లో మరింతగా రాణించాలని, సంఘటితమై



ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఇతరనాయకులు సంఘం ఎదుర్కొంటున్న వివిధ సమస్యలపై తమ అభిప్రాయాలను తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు మాట్లాడుతూ, విద్య, ఉపాధి, మరియు సామాజిక రంగాలలో వడ్డె సంఘంఅగ్రగామిగానిలవాల్సినఅవసరాన్నినొక్కి చెప్పారు. వడ్డే శ్రావణివాసు నాయకత్వ పటిమను మరియు ఆమె కులసమాజానికిచేస్తున్నసేవలనుఅందరూప్రశంసించారు.

ఈ కార్యక్రమంలో ఆలూరు నియోజకవర్గం లోని అన్ని గ్రామాలలోని వడ్డెర సంఘం నాయకులు కులస్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు .

# గుంటూరు జిల్లా తుళ్లూరు మండలం మందడం గ్రామ జిల్లా పరిషత్ హై స్కూల్ నందు మద్దుకూరి ఫౌండేషన్ అధినేత మద్దుకూరి అశోక్ గారి ఆధ్వర్యంలో మైఖేల్ పారడే జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి.

**పెన్ పవర్ సెప్టెంబర్ 22.**

ఈ వేడుకలకు ముఖ్య అతిధులుగా శాసనమండలి సభ్యులు మర్రి రాజశేఖర్ గారు, భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు యడ్లపాటి రఘునాథ బాబు గారు, సత్యనారాయణ గారు పాల్గొన్నారు.

విద్యుత్ మోటార్, డైనమో, విద్యుత్ అయస్కాంత ప్రేరణ, బెంజిన్ విజ్ఞాన శాస్త్ర దిగ్గజం మైఖేల్ పారడే గారి లండన్(1791-1867) జయంతి సందర్భంగా శాసనమండలి సభ్యులు శ్రీ మర్రి రాజశేఖర్ గారు మాట్లాడుతూ...

మన అశోక్ గారి గురించి మీకు తెలియజేయాలి. తను మొట్టమొదటి నుండి కూడా శాస్త్రవేత్తలే దేవుళ్ళని, శాస్త్రవేత్తలను గౌరవించుకోవాలని, శాస్త్రవేత్తల గురించి అందరూ కూడా తెలుసుకోవాలని ఈరోజు మనము అనుభవిస్తున్నటువంటి సౌకర్యాలు అన్నీ కూడా అందుతున్నాయని వాళ్ల ద్వారానే ఈరోజు సర్వ మానవాళి జీవనం కొనసాగిస్తుందని తను నమ్మడమే కాకుండా ఆ విషయాలను మనకి తెలియజేస్తూ ఉంటాడు అని అన్నారు. వీటన్నిటిని కూడా ప్రపంచవ్యాప్తంగా అందుబాటులోకి తెచ్చిన శాస్త్రవేత్తలందరి గురించి అందరూ తెలుసుకోవాలనే




ఉద్దేశంతోటి గత 20 సంవత్సరాల నుండి ఈ శాస్త్రవేత్తల విగ్రహాలు ఫైబర్ తో తయారు చేయించి "దిమ్మె మీది - బొమ్మ మాది" అనే నినాదంతో గ్రామ గ్రామాన ఊరేగించాడు. అప్పుడు ఆ ఆలోచన కొత్తగా ఉండేది ఎవరూ చేయని వినూత్న కార్యక్రమం. తను ఎప్పుడూ కూడా ఇలా వినూత్నమైన ఆలోచనలే చేస్తాడు. తన ప్రవర్తన కూడా అందరూ ఆలోచించే విధానానికి భిన్నంగా ఆలోచిస్తాడు. ప్రజలకు తెలియని విషయాలు మీద అవగాహన కల్పిస్తూ, తన సర్వీస్ అంతా కూడా అదే రకంగా చేయడం జరిగిందని అని అన్నారు.

ఈరోజు మైఖేల్ పారడే జన్మదిన వేడుకలు నిర్వహిస్తూ ఆయన ప్రజల కోసం ఏమైతే విద్యుత్ శక్తిలో విజయాలు సాధించాడో వాటి అన్నిటిని కూడా ఈ జన్మదినం వేడుకల్లో మనకు తెలియజేయడం కోసం ఈ కార్యక్రమం ఏర్పాటు చేశాడు అని అన్నారు.

ఈరోజు మన ఇళ్లలో, ఆఫీసుల్లో ఫ్యాన్ తిరుగుతున్న, మోటార్లు పనిచేస్తున్నా, రైతులకు మోటర్ ద్వారా మీరు వస్తుందన్న, ఏసి -లైట్లు వెలుగుతున్నా ఇలా ఇవన్నీ ఆయన కనుగొని మనకు అందిస్తే ప్రపంచ వ్యాప్తంగా ఆయన ద్వారా మనం ఆ సేవలను పొందుతూ ఉన్నాం. అటువంటివారిని మనం మరవకుండా వారిని మనకి గుర్తు చేస్తున్న అశోక్ గారిని అందరూ అభినందించాలి అని అన్నారు.

ఇప్పుడు చదువుకుంటున్న విద్యార్థులంతా ఆ శాస్త్రవేత్తల అందరి గురించి తెలుసుకోవాలని, మీరు కూడా అలా ప్రయోగాలు చేసి విజయం సాధించి ఈ సమాజానికి ఉపయోగపడాలని, వాళ్ళ లాగా తయారు కావాలని మీలో ఒక ఉత్తేజాన్ని మీలో ఒక ఇన్స్పిరేషన్ కలిగించాలానే దేశంతో ఈ కార్యక్రమం ఏర్పాటు చేసిన అశోక్ గారిని అలాగే ప్రధానోపాధ్యాయులు నగేష్ గారిని అందరూ అభినందించాలని అన్నారు.

# చింతపల్లి, వింజమూరులో వైభవంగా గణేష్ వేడుకలు అన్నదానంలో పాల్గొన్న ఎమ్మెల్యే బాలు నాయక్

**--నియోజకవర్గ ప్రజల క్షేమం, రైతుల సుభిక్షం కోరి ప్రత్యేక పూజలు.**

**--దేవరకొండ ఎమ్మెల్యే బాలు నాయక్.**

**పెన్ పవర్ సెప్టెంబర్ 22.**

వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకుని మండల పరిధిలోని చింతపల్లి, వింజమూరు చౌరస్తాలలో ఏర్పాటు చేసిన వినాయక మండపాల వద్ద భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్. చింతపల్లి వర్తక సంఘం, సాయి గణేష్ యూత్ సంయుక్త ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక విగ్రహానికి, వింజమూరు గ్రామంలో ఏర్పాటు చేసిన నాయకునికి ఎమ్మెల్యే బాలు నాయక్ ప్రత్యేక పూజలు చేశారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... దేవరకొండనియోజకవర్గప్రజలందరూఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో సుఖసంతోషంగా వర్ధిల్లాలని, రైతన్నలు పాడిపంటలతో సుభిక్షంగా ఉండాలని ఆ విఘ్నేశ్వరుడిని ప్రార్థించినట్లు తెలిపారు.

పూజా కార్యక్రమాలఅనంతరం అక్కడ నిర్వహించిన మహా అన్నదాన కార్యక్రమంలో పాల్గొని, భక్తులకు స్వయంగా అన్నప్రసాదాన్ని వడ్డించారు. ఆ తర్వాత



భక్తులతో కలిసి అన్నప్రసాదాన్ని స్వీకరించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. "విఘ్నాలను తొలగించే విఘ్నేశ్వరుడి ఆశీస్సులతో నియోజకవర్గ ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని, రైతులకు పాడిపంటలు సమృద్ధిగా పండి ప్రతి కుటుంబంలో ఆనందం, ఆరోగ్యం, ఐశ్వర్యం వెల్లివిరియాలనిఆకాంక్షించారు.అలాగే భక్తులందరూ వినాయకచవితివేడుకలనుప్రశాంతవాతావరణంలో, భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని సూచించారు.

కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు జటావత్ హరినాయక్, ముచ్చర్ల యాదగిరి, అంగిరేకుల నాగభూషణం, కాసారపు శ్రీను, వాంకుడావత్ రవి నాయక్, లింగంపల్లి వెంకటయ్య,గుణమోని కొండల్ యాదవ్, నల్లవెల్లి సదానందం, భోగరాజు మధు,





చెట్లపల్లి హరిప్రసాద్, గోవింద్ రవికుమార్, వందనపు ఆంజనేయులు, ఎల్లంకి రాధా కిషన్, పంబలి వెంకటయ్య, వంగాల రమేష్, దాసరి రాజు, సలీం పాషా, సముద్రాల నాగేష్, తోపాటు ముఖ్య నాయకులు, కార్యకర్తలు, కాలనీవాసులు, యూత్ ప్రతినిధులు, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# గోకవరం తహసీల్దార్ కార్యాలయం ఎదుట వీఆర్ఏల సమ్మె ఉధృతం

**- 6 వ రోజుకు చేరిన సహాయ నిరాకరణ ఉద్యమం ప్రభుత్వంపై పెరుగుతున్న ఒత్తిడి**

**- పే స్కేల్, ప్రమోషన్లు అమలు చేయాలని ప్రధాన డిమాండ్ నామినీ వీఆర్ఏలకు గుర్తింపు ఇవ్వాలని విజ్ఞప్తి స్పందన లేకుంటే ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తాం.**

**- గ్రామ రెవెన్యూ సహాయకుల సంఘం ప్రెసిడెంట్ ర్యాలీ సుబ్బారావు**

**పెన్ పవర్ సెప్టెంబర్ 22.**

తూర్పుగోదావరి జిల్లా జగ్గంపేట నియోజకవర్గం గోకవరం మండల కేంద్రంలో వీఆర్ఏల ఆందోళన రోజు రోజుకు ఉధృతమవుతోంది. తహసీల్దార్ కార్యాలయం ఎదుట గ్రామ రెవెన్యూ సహాయకులు (వీఆర్ఏలు) చేపట్టిన సహాయ నిరాకరణ ఉద్యమ సమ్మె 6 రోజుకు చేరుకోవడంతో ప్రభుత్వంపై ఒత్తిడి పెరుగుతోంది.

తమ దీర్ఘకాలిక సమస్యలను తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ వీఆర్ఏలు శాంతియుత నిరసనలు కొనసాగిస్తున్నారు. ఈ ఆందోళన ద్వారా ప్రభుత్వ దృష్టిని ఆకర్షించాలనే లక్ష్యంతో ముందుకు సాగుతున్నామని వారు తెలిపారు. అయితే ఇప్పటివరకు అధికార యంత్రాంగం నుంచి సరైనస్పందన రాకపోవడంతో వీఆర్ఏల్లో అసంతృప్తి



రోజురోజుకూ పెరుగుతోంది.

ఈ సందర్భంగా గోకవరం మండలం గ్రామ రెవెన్యూ సహాయకుల సంఘం ప్రెసిడెంట్ ర్యాలీ సుబ్బారావు మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాలుగా రెవెన్యూ శాఖలో కీలక బాధ్యతలు నిర్వర్తిస్తున్నప్పటికీ తమకు తగిన గుర్తింపు, వేతన సదుపాయాలు అందడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యంగా పే స్కేల్ అమలు చేయడం, అర్హత కలిగిన వారికి వెంటనే ప్రమోషన్లు కల్పించడం తమ ప్రధాన డిమాండ్లని స్పష్టం చేశారు.అదేవిధంగా, నామినీ వీఆర్ఏలను గుర్తించి వారికి న్యాయం చేయాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు. తమ సమస్యలను పలుమార్లు ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లినా ఎలాంటి పరిష్కారం లభించకపోవడంతోనే ఈ స్థాయికి రావాల్సి వచ్చిందని వారు



తెలిపారు.శాంతియుతంగా నిరసనలు కొనసాగిస్తున్నాం.

అయినా ప్రభుత్వం స్పందించకపోతే ఉద్యమాన్ని మరింత తీవ్రతరం చేస్తాం" అని వీఆర్ఏలు హెచ్చరించారు. అవసరమైతే ఆందోళనను విస్తరించేందుకు సిద్ధమని స్పష్టం చేశారు.

ఈ సమ్మె ప్రభావంతో తహసీల్దార్ కార్యాలయంలో కొంతమేర పనులు అంతరాయం కలుగుతున్నాయి. ప్రజలకుఅందాల్సిన సేవలు ఆలస్యమవుతున్నాయని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి సమస్యలను పరిష్కరించాలని ప్రజలు కోరుతున్నారు.

ఈ సమ్మెలో గ్రామ రెవెన్యూ సహాయకుల సంఘం ప్రెసిడెంట్ ర్యాలీ సుబ్బారావు, వైస్ ప్రెసిడెంట్ ప్రత్తి ప్రశాంత్ కుమార్, కార్యదర్శి కాతేటి శ్యామ్ కుమార్, డివిజన్ వైస్ ప్రెసిడెంట్ పేరారపు రామకృష్ణ పాల్గొన్నారు.

# మండల నాయకుల కలయికతో ముందుకు సాగుతున్న ది గోకవరం ప్రెస్ క్లబ్ ప్రెస్ క్లబ్ అభివృద్ధి, సభ్యుల సంక్షేమమే ప్రధాన లక్ష్యం అధ్యక్షుడు కొంగరపు రాజు

**పెన్ పవర్ సెప్టెంబర్ 22.**

ది గోకవరం ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గం మండలంలోనిపలువురునాయకులనుమర్యాదపూర్వకంగా కలుస్తూ ముందుకు సాగుతోంది. ప్రెస్ క్లబ్ అభివృద్ధికి, సభ్యుల సంక్షేమానికి తమ వంతు సహకారం అందించాలని నాయకులను కార్యవర్గ సభ్యులు కోరుతున్నారు.

ఇందులో భాగంగా ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు కొంగరపు రాజు,ప్రధాన కార్యదర్శి కర్రి శివరామకృష్ణ ఆధ్వర్యంలో ప్రెస్ క్లబ్ సభ్యులు కామరాజుపేట గ్రామంలో జగ్గంపేట నియోజకవర్గమార్కెట్‌యార్డ్‌కమిటీచైర్మన్‌భరత్‌కుమారును మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం గోకవరం మండల టీడీపీ కన్వీనర్ పిల్ల అర్జున్ సారథి (చంటిబాబు) ను, గోకవరం సొసైటీ మాజీ చైర్మన్ దాసరి తమ్మన్న దొరను మర్యాదపూర్వకంగా కలిసి సాల్వతో సన్మానించి సత్కరించారు .ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ అభివృద్ధి, సభ్యుల సంక్షేమం, భవన నిర్మాణం తదితర అంశాలపై నాయకులతో చర్చించారు.

ప్రెస్ క్లబ్ కార్యవర్గంచేస్తున్న కార్యక్రమాలకు నాయకులు సానుకూలంగాస్పందించడం తో సభ్యులు హర్షం వ్యక్తం చేశారు.

నూతన కార్యవర్గాన్ని నాయకులు అభినందించారు ఈ సందర్భంగా అధ్యక్షుడు కొంగరపు రాజు మాట్లాడుతూ.. ప్రెస్ క్లబ్ అభివృద్ధి సభ్యుల సంక్షేమం ప్రెస్ క్లబ్‌కు సొంత భవనం ఏర్పాటు వంటి అంశాలను ప్రధాన అజెండాగాతీసుకునిముందుకుసాగుతున్నామనితెలిపారు. మండలంలోని అన్ని వర్గాల నాయకులు, ప్రముఖులు తమకు సహకరించాలని కోరారు. అందరి సహకారంతో



ప్రెస్ క్లబ్‌ను మరింత అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తామని ఆయన పేర్కొన్నారు.ఈకార్యక్రమంలో ఉపాధ్యక్షులు మద్దాల రాంబాబు సహాయ కార్యదర్శి పెరవల్లి శ్యామలరావు కోఆప్షన్ సభ్యుడు షేక్ గని, డైరెక్టర్లు జాజుల సత్తిబాబు, కింతాడ సిద్దు రాజు, సభ్యులు పట్నాల స్వామి తదితరులు పాల్గొన్నారు..

# సూపర్ సీఎంగా లోకేష్

**విజయవాడ సెప్టెంబర్ 22, పెన్ పవర్:** ఆంధ్రప్రదేశ్ కూటమి ప్రభుత్వంలో కీల మంత్రిగా బాధ్యతలు నిర్వర్తిస్తున్న నారా లోకేష్ పై ఇటీవలి కాలంలో కొన్ని వర్గాలు, మాజీ అధికారులు విపరీతంగా స్పందిస్తున్నారు. వినాయక చవితి ఉత్సవాల వేళ డీజేల నిర్వహణ, శబ్ద నియంత్రణపై ప్రజా ప్రతినిధుల విజ్ఞప్తుల మేరకు హోంమంత్రికివ వినతి చేయడం ద్వారా అనుమతులు ఇప్పించారు. దీంతో ఆయన సూపర్ సీఎంగా వ్యవహరిస్తున్నారంటూ విమర్శలు గుప్పిస్తున్నారు. అయితే, ప్రజల సమస్యలపై తక్షణమే స్పందించి పరిష్కరించే క్రమంలో ఆయన చూపుతున్న క్రియాశీలక చొరవను పాజిటివ్‌గా చూడటానికి బదులు, అధికారాన్ని చెలాయిస్తున్నారంటూ రాజకీయం చేయడం వెనుక బలమైన అసూయే ప్రధాన కారణమని స్పష్టమవుతోంది.పీవీ రమేష్‌తో పాటు రిటైర్డ్ ఐపీఎస్ అధికారి ఏబీ వెంకటేశ్వరరావు ట్విట్టర్ వేదికగా లోకేష్ ప్రాధాన్యతను ప్రశ్నిస్తున్నారు. ప్రభుత్వ ప్రకటనల్లో స్థానిక మంత్రుల ఫోటోలు లేవని, లోకేష్ జోక్యం ఎక్కువైందని రోజువారీ విమర్శలు గుప్పిస్తూంటారు. ప్రభుత్వం ఓ పాలసీ పెట్టుకుంది. ఏదైనా సీఎం , పీఎం, డిప్యూటీ సీఎం ఫోటోలు మాత్రమే ఉంటాయి. దాన్ని గుర్తించడం లేదు. ఈ మాజీ అధికారుల బాధ వేరే ఉంది. ప్రభుత్వంలో తమకు అత్యంత ప్రాధాన్యత దక్కుతుందని అనుకున్నారు కానీ వారిని దూరం పెట్టారు. తమను దూరం పెట్టడానికి నారా లోకేశే కారణం అని వీరనుకుంటున్నారు. ఇలాంటి వర్గాలకు లోకేష్ వేగవంతమైన వర్కింగ్ స్టైల్ ఏమాత్రం జీర్ణమవడం లేదు. లోకేష్ గనుక తమను దగ్గరకు తీసి, తమ సొంత ఎజెండాలకు ప్రాధాన్యత ఇచ్చి ఉంటే.. ఇదే సత్వర నిర్ణయాధికారాన్ని డైనమిక్ లీడర్‌షిప్ అంటూ పొగిడేవారనడంలో సందేహం లేదు. తమకు సందు దొరకడం లేదన్న అసహనమే ఈ సూపర్ సీఎం ప్రచారానికి ప్రధాన ఇంధనంగా మారింది.నిజానికి కూటమి ప్రభుత్వంలో మంత్రిమండలి అంతా ఒకే కుటుంబంలా, ఒకే టీమ్‌లా పనిచేస్తోంది. క్షేత్రస్థాయి నుంచి వినతులు వచ్చినప్పుడు లేదా ప్రజల అత్యవసర సమస్యలు పరిష్కరించాల్సి వచ్చినప్పుడు, కేవలం తన పరిధి కాదని లోకేష్ మిన్నకుండిపోవడం లేదు. సంబంధిత శాఖా మంత్రులను ఆదేశించడం కాకుండా, వారికి పద్ధతిగా విజ్ఞప్తి చేస్తూ సమన్వయం చేసుకుంటున్నారు. వ్యవస్థలో నిర్ణయాల ప్రక్రియ వేగవంతం కావడానికి లోకేష్ తీసుకుంటున్నది బాధ్యత మాత్రమే తప్ప, అధికారం కాదనేది స్పష్టమవుతోంది. కేబినెట్ సహచరులతో సత్సంబంధాలు కలిగి ఉంటూ, ఎవరి పరిధిని ఉల్లంఘించకుండా ప్రజా సమస్యలపై దృష్టి సారించడాన్ని దురాక్రమణ గా చిత్రీకరించడం వారి అసూయేకూటమి అధికారంలోకి వచ్చాక పరిశ్రమలను రప్పించడం, విద్యా వ్యవస్థలో సంస్కరణలు తేవడం, ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థను స్వయంగా పర్యవేక్షించడం ద్వారా లోకేష్ తన ప్రతిభను నిరూపించుకుంటున్నారు. ప్రతిపక్షాలు సృష్టించే మైండ్ గేమ్‌లను , విమర్శకుల వ్యాఖ్యలను పట్టించుకోకుండా, ప్రభుత్వం వేగంగా పరుగెత్తేలా ఒక ఉత్ప్రేరకం లా పనిచేస్తున్నారు. నిర్ణయాధికారం జాప్యం కాకుండా సమన్వయకర్తగా వ్యవహరించడాన్ని ఆధిపత్యంగా అభివర్ణించడం అంటే.. మారుతున్న ఆధునిక రాజకీయ నాయకత్వ శైలిని అర్థం చేసుకోవడంలో విమర్శకులు విఫలమవ్వడమే. లోకేష్ సాధిస్తున్న ప్రజాదరణ, రోజురోజుకూ పెరుగుతున్న రాజకీయ ప్రాధాన్యతనే ప్రత్యర్థులకు, మాజీ అధికారులకు కంటిమీద కునుకు లేకుండా చేస్తోంది. అధికారం చెలాయించడం వేరు, ఒక పక్కా వ్యూహంతో సమర్థవంతంగా పరిపాలనా పగ్గాలను పటిష్టం చేస్తూ ప్రజలకు అందుబాటులో ఉండటం వేరు. దీన్ని విమర్శించేవారు గుర్తించాల్సి ఉంది.



# వైసీపీలో పొంచి ఉన్న సంక్షోభం...

**విజయవాడ సెప్టెంబర్ 22, పెన్ పవర్:** పశ్చిమ బెంగాల్‌లో తృణమూల్ కాంగ్రెస్ పేరు, అధికారిక గుర్తును కేంద్ర ఎన్నికల సంఘం స్తంభింపజేస్తూ తీసుకున్న నిర్ణయం దేశ రాజకీయాల్లో ప్రాంతీయ పార్టీల అధినేతలకు కంటిమీద కునుకు లేకుండా చేస్తోంది. మహారాష్ట్రలో ఉద్ధవ్ ఠాక్రే చేతుల నుంచి శివసేన ఏక్‌నాథ్ షిండే చేతికి, శరద్ పవార్ పట్టు నుంచి ఎన్సీపీ అజిత్ పవార్ చేతికి ఎలాగైతే ప్రజాప్రతినిధుల సంఖ్యాబలం ఆధారంగా వెళ్లిపోయాయో.. ఇప్పుడు బెంగాల్‌లోనూ మమతా బెనర్జీపై రెబల్స్ పైచేయి సాధించి పార్టీని చేజిక్కించుకునే దశకు చేరుకున్నారు. కేంద్ర ఎన్నికల సంఘం నిర్ణయాలు, చట్టపరమైన పూర్వాపరాలను పరిశీలిస్తే.. శాసనసభాపక్షంలో సంఖ్యాబలం ఉన్న వర్గానికే అసలైన పార్టీగా గుర్తింపు దక్కుతోందన్నది కాదనలేని వాస్తవంగా మారింది. ఇదే సూత్రం ఇప్పుడు ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లోనూ సరికొత్త చర్చకు ఆజ్యం పోస్తోంది.ప్రస్తుతం ఏపీ అసెంబ్లీలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ బలం కేవలం 11 మంది ఎమ్మెల్యేలు మాత్రమే. భారత రాజ్యాంగంలోని పదో షెడ్యూల్ నిబంధనల ప్రకారం.. శాసనసభాపక్షంలో మూడింట రెండొంతుల మంది ప్రజాప్రతినిధులు ఒకే తాటిపైకి వస్తే పార్టీ ఫిరాయింపుల నిరోధక చట్టం కింద ఎలాంటి అనర్హత వేటు పడదు. అంటే, మొత్తం 11 మందిలో జగన్‌ను మినహాయించి మిగిలిన 10 మంది ఎమ్మెల్యేలు గానీ, కనీసం 8 మంది సభ్యులు గానీ ఒకే మాటపై నిలబడి తిరుగుబాటు బావుటా ఎగరేస్తే చట్టపరంగా వారి సభ్యత్వాలకు ఎలాంటి ఢోకా ఉండదు. అలాంటి పరిస్థితుల్లో సీనియర్ నేత పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి వంటి వ్యూహకర్త నాయకత్వం వహిస్తే, శాసనసభాపక్షంలో సంపూర్ణ ఆధిక్యతతో అసలైన వైఎస్సార్‌సీపీ తమదేనంటూ స్పీకర్, ఎన్నికల సంఘం ముందు వాదనలు వినిపించే సాంకేతిక వెసులుబాటు స్పష్టంగా కనిపిస్తోంది.ఒకవేళ జగన్ నియంతృత్వ ధోరణికి వ్యతిరేకంగా అసమ్మతి వర్గం బయటకు వస్తే.. పార్టీకి భావోద్వేగ పునాదులైన వైఎస్సార్ కుటుంబ సభ్యులను రంగంలోకి దించడం మరో కీలక వ్యూహం కాగలదు. జగన్ వ్యవహారశైలితో ఇప్పటికే పార్టీకి దూరమైన తల్లి వైఎస్ విజయమ్మ , రాజకీయంగా పోరాడుతున్న వైఎస్ షర్మిలను గౌరవ అధ్యక్షురాలిగానో, అధినేత్రిగానో తెరపైకి తెస్తే.. దివంగత వైఎస్ రాజశేఖరరెడ్డి అభిమానులు, సంప్రదాయ ఓటుబ్యాంకును తమవైపు తిప్పుకోవడం అసమ్మతి వర్గానికి మరింత సులువవుతుంది. వైఎస్సార్ ఆశయాలు, అభిమానుల ప్రాతిపదికనే ఏర్పడిన పార్టీ కావడంతో.. కుటుంబంలో జగన్ మాత్రమే కాకుండా మిగిలిన వారికీ ఆ వారసత్వ హక్కు సహజంగానే దక్కుతుంది. ఇది పార్టీ క్యాడర్‌లో చీలికను సహజమైనదిగా మార్చేందుకు తిరుగులేని అస్త్రంగా మారుతుంది.ఎన్నికల ఓటమి తర్వాత వైఎస్ జగన్ వ్యవహరిస్తున్న ఒంటెద్దు పోకడలు, క్షేత్రస్థాయికి దూరమైన వింత రాజకీయం పార్టీ నాయకులను తీవ్ర నిరాశకు గురిచేస్తోంది. గతంలో అధికారాన్ని అనుభవించిన నేతలు నేడు కేసులు, వ్యాపార నష్టాలు, రాజకీయ భవిష్యత్తు లేని శూన్యతతో కొట్టుమిట్టాడుతున్నారు. భవిష్యత్తులో పార్టీని ఎలా ముందుకు తీసుకెళ్లాలో కార్యాచరణ లేని అధినేతను నమ్ముకుని ఉంటే తమ రాజకీయ మనుగడే ప్రశ్నార్థకమవుతుందని పలువురు ముఖ్య నేతలు భావిస్తున్నారు. ఇలాంటి విపత్కర పరిస్థితుల్లో జగన్ నీడ నుంచి బయటపడి, సొంతంగా పార్టీపై పట్టు సాధించడమో లేదా బలమైన ఫ్రంట్‌గా మారి కేంద్ర, రాష్ట్ర అధికార వర్గాలతో సంప్రదింపులు జరపడమో మాత్రమే వారి ఆస్తులను, రాజకీయ జీవితాలను కాపాడుకునే ఏకైక మార్గంగా కనిపిస్తోంది.అయితే ఈ ఫార్ములా అమలు కావడానికి ప్రధాన అవరోధం ఎమ్మెల్యేలకు ఉన్న రాజకీయ ధైర్యం. జగన్ ఆర్థిక, సామాజిక బలాల ముందు ఎదురునిలిచి బరిలోకి దిగడానికి ఎమ్మెల్యేలు ఇప్పటికీ సంశయిస్తున్నారు. కానీ, రాయలసీమలో తనకంటూ సొంత బలం, విస్తృత ఆర్థిక నెట్‌వర్క్ ఉన్న పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి లాంటి సీనియర్ నేత గనుక తెగించి అడుగు ముందుకు వేస్తే పరిస్థితులు శరవేగంగా తలకిందులవుతాయి. మహారాష్ట్ర, బెంగాల్ ఉదంతాలు నిరూపిస్తున్నట్లుగా.. తిరుగుబాటు చేసి సంఖ్యాబలాన్ని నిరూపించుకుంటే ఎవరి చేతికైనా పార్టీ చిక్కుతుందనే భయం జగన్‌ను వెంటాడక తప్పదు. పెద్దిరెడ్డి ఆలోచన మారితే.. వైఎస్సార్‌సీపీలో పెను భూకంపం ఖాయమని అనుకోవచ్చు.



# ఏఐని శాసిస్తున్న రాజానగరం బుల్లోడు

**రాజమండ్రి, సెప్టెంబర్ 22, పెన్ పవర్:** ప్రపంచ ఏఐ రంగాన్ని ఏలుతున్న ఓపెన్ ఏఐ వంటి గ్లోబల్ టెక్ దిగ్గజ సంస్థ భద్రతా కోటలను ఛేదించడం అంటే సాధారణ విషయం కాదు. కానీ, రాజమహేంద్రవరం సమీపంలోని ఒక చిన్న గ్రామంలో ప్రభుత్వ బడిలో చదివిన తెలుగు కుర్రాడు.. తన అపారమైన నైపుణ్యంతో ఓపెన్ ఏఐ సెక్యూరిటీ సిస్టమ్స్‌లోని తీవ్రమైన లోపాలను బయటపెట్టి ప్రపంచం వైపు తన వైపు తిప్పుకున్నాడు. అతడే రాజానగరం పరిధిలోని సంపత్‌నగరానికి చెందిన పెదపాటి మోహన్ శ్రీరామకృష్ణ . సైబర్ ప్రపంచంలో "ం1తీ1బం"గా సుపరిచితుడు.ఈ విజయం వెనుక ఉన్న అసలైన స్ఫూర్తి అతని నేపథ్యమే. మోహన్ శ్రీరామకృష్ణ రాజమహేంద్రవరంలోని సంపత్‌నగరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లోనే తన ప్రాథమిక, ఉన్నత విద్యాభ్యాసాన్ని పూర్తి చేశారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివితే విదేశీ టెక్నాలజీలు అలవడవు, కార్పొరేట్ స్కూళ్ల చదువులే ముఖ్యం అనుకునే వారికి మోహన్ సాధించిన విజయమే ఒక బలమైన సమాధానం. ఆ తర్వాత నూజివీడు ట్రిపుల్ ఐటీ నుంచి కంప్యూటర్ సైన్స్ పూర్తి చేసిన ఆయన, కోడింగ్, సైబర్ సెక్యూరిటీపై ఉన్న ఆసక్తితో ఎథికల్ హ్యాకింగ్ రంగంలో సరికొత్త శకానికి నాంది పలికారు.మోహన్, అతని సహచరులు హర్ష్ జైస్వాల్, రాహుల్ మైనిలతో కూడిన హ్యాకథాన్ ఏఐ బృందం ఓపెన్ ఏఐ కమ్యూనిటీ ఫోరమ్స్, ఎంప్లాయ్ అకౌంట్లలో ఉన్న సెక్యూరిటీ లోపాలను ప్రయోగపూర్వకంగా నిరూపించారు. ఆంత్రోపిక్ సంస్థకు చెందిన క్లాడ్ అనే మరో ఏఐ మోడల్‌ను ఉపయోగించి, కేవలం 72 గంటల్లో, తక్కువ ఖర్చుతో ఓపెన్ ఏఐ సిస్టమ్‌లోని ప్రైవేట్ గిట్ హబ్ రిపాజిటరీ వరకు యాక్సెస్ సాధించి గ్లోబల్ టెక్ వర్గాలను ఆశ్చర్యంలో ముంచెత్తారు. ఒక ఎథికల్ హ్యాకర్‌గా ఈ భద్రతా లోపాలను గుర్తించిన వెంటనే వారు ఓపెన్ ఏఐ ప్రతినిధులకు సమగ్ర నివేదికను అందించి సిస్టమ్‌ను మరింత పటిష్టం చేయడానికి సహాయపడ్డారు. దీనికిగాను ఓపెన్ ఏఐ నుంచి రివార్డుతో పాటు అంతర్జాతీయ గుర్తింపును పొందారు.చాలామంది టెక్ నిపుణులు ఇటువంటి విజయాలు సాధించాక విదేశాలకు వెళ్లడానికో లేదా మెట్రో నగరాల్లో సెటిల్ అవ్వడానికో ప్రాధాన్యత ఇస్తారు. కానీ, మోహన్ మాత్రం తన సొంత జిల్లాలోనే ఉంటూ ఐటీ రంగంలో అద్భుతాలు సృష్టించవచ్చని నిరూపించారు. తూర్పుగోదావరి జిల్లా రాజానగరం కేంద్రంగానే జుశ్రీవష్తీశీజశీశ్రీ ×అటశీంవష' అనే సైబర్ సెక్యూరిటీ సంస్థను స్థాపించి ప్రపంచ స్థాయి క్లయింట్లకు పెనెట్రేషన్ టెస్టింగ్, సైబర్ ఆడిటింగ్ సేవలను అందిస్తున్నారు. ప్రపంచంలోనే అత్యుత్తమ సైబర్ సెక్యూరిటీ ఆడిటింగ్ సంస్థల్లో ఒకటైన బెర్లిన్‌కు చెందిన జబతీవ53లో సీనియర్ ఆడిటర్‌గా పనిచేస్తూనే, రాజానగరంలోని తన ఆఫీస్ నుంచే అంతర్జాతీయ స్థాయి ఆపరేషన్లను నిర్వహిస్తున్నారు. ప్రభుత్వ బడిలో చదివినా, ప్రతిభకు పేదరికం లేదా ప్రాంతం అడ్డుకాదని, కష్టపడే తత్వంతో గ్లోబల్ లెవెల్‌లో సత్తా చాటవచ్చని మోహన్ శ్రీరామకృష్ణ జీవితం నిరూపిస్తోంది.

## పుట్ట బద్దలు కోడుతున్న రావణ్....

**గుంటూరు, సెప్టెంబర్ 22, పెన్ పవర్:** పవన్ కళ్యాణ్‌ను లక్ష్యంగా చేసుకుని సాగించిన విషప్రచారం, రాజ్యాంగ వ్యవస్థలపై చేసిన తీవ్ర వ్యాఖ్యల కేసులో కస్టడీలోకి తీసుకున్న జోసఫ్ రావణ్ విచారణలో నోరు విప్పినట్లు తెలుస్తోంది. తనను ముందుపెట్టి నడిపించిన అసలు సూత్రధారుల జాతకాలను, కుట్ర కోణాలను పోలీసుల ఎదుట పూసగుచ్చినట్లు వెల్లడిస్తున్నట్లు చెబుతున్నారు. సోషల్ మీడియా వేదికగా సమాజంలో అలజడులు సృష్టించేలా, ఆర్మీ కించపరిచేలా వ్యాఖ్యలు చేయడం వెనుక ఉన్న పొలిటికల్ హ్యాండ్లర్ల వివరాలను ఆరా తీస్తున్న అధికారులకు రావణ్ సంచలన వివరాలను అందించినట్లు సమాచారం.ముఖ్యంగా జనసేన అధినేత, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ లక్ష్యంగా సాగిన వ్యక్తిత్వ హనన కార్యక్రమాలు, దానికి అందిన ఫండింగ్ మూలాల గుట్టు ఇప్పుడు విచారణలో పూర్తిగా రట్టవుతోంది. తాను ఒక వ్యూహం ప్రకారం ఎందుకు పవన్ కళ్యాణ్‌ను లక్ష్యంగా చేసుకోవాల్సి వచ్చింది, డిజిటల్ క్యాంపెయిన్లు నడిపేందుకు నిధులు ఎక్కడి నుంచి ప్రవహించాయి అనే అంశాలపై రావణ్ స్పష్టమైన సమాచారం ఇచ్చాడని తెలుస్తోంది. తాను ఆవేశంలో చేసిన వ్యాఖ్యల వెనుక కొంతమంది వైసీపీ నేతల ఆర్థిక సహకారం, తాము మేధావులం అని చెప్పుకునే కొందరు వ్యూహకర్తల ప్రోత్సాహం బలంగా ఉందనే విషయాన్ని ఒప్పుకున్నట్లు సమాచారం.గతంలో మావోయిస్టులు, నక్సలైట్లకు మద్దతుగా మాట్లాడటం, జాతీయ భద్రతకు ముప్పు కలిగించేలా ఆర్మీపై వివాదాస్పద వ్యాఖ్యలు చేయడం వెనుక ఉన్న నెట్‌వర్క్ నెమ్మదిగా వెలుగులోకి వస్తోంది. తనను రెచ్చగొట్టి, సోషల్ మీడియా వేదికగా తీవ్రమైన కేసుల్లో ఇరుక్కునేలా చేసిన పెద్దలు ఇప్పుడు స్పందించకపోవడం, తనను ఒంటరిని చేయడంతో రావణ్ కస్టడీలో పోలీసుల అడిగిన ప్రశ్నలకు ఏమాత్రం దాచకుండా సమాధానాలు ఇస్తున్నట్లు తెలుస్తోంది. చట్టపరమైన చిక్కుల నుంచి తప్పించుకోవడానికి ఏకైక మార్గంగా అప్రూవర్‌గా మారే యోచనలో ఉన్నట్లు పోలీసు వర్గాలు చెబుతున్నాయి.రావణ్ ఇచ్చిన కస్టడీ వాంగ్మూలం ఆధారంగా రాబోయే రోజుల్లో ఏపీ పోలీస్ యంత్రాంగం కీలక చర్యలకు ఉపక్రమించే అవకాశం ఉంది. కేవలం మైక్ ముందుకు వచ్చి మాట్లాడిన వ్యక్తులనే కాకుండా, తెరవెనుక ఉండి ఫండింగ్ చేసిన వైసీపీ నేతలకు, ప్రోత్సహించిన ఇతర వ్యక్తులకు నోటీసులు ఇచ్చేందుకు అధికారులు సిద్ధమవుతున్నారు. రావణ్ బయటపెట్టిన సమాచారంతో, ఇన్నాళ్లూ సోషల్ మీడియా వేదికగా ఫేక్ నెరేటివ్‌లు నడుపుతూ వ్యవస్థలపై దాడికి దిగిన అసలు సిసలు దొంగలకు శాస్తి జరగడం ఖాయంగా కనిపిస్తోంది.

# జనసేనాని చేతికి మేయర్ స్థానాల లిస్టు.. పవన్ నిర్ణయంపై ఉత్కంఠ!



**విజయవాడ సెప్టెంబర్ 22, పెన్ పవర్:** స్థానిక ఎన్నికల్లో భాగంగా పట్టణ, నగర పాలక సంస్థలలో పోటీపై జనసేన నేతలు ఎక్కువగా ఆసక్తి చూపుతున్నారని అంటున్నారు. మున్సిపాలిటీలు, కార్పొరేషన్లలో పాగా వేయడం ద్వారా క్షేత్రస్థాయిలో పార్టీని మరింత విస్తరించవచ్చన్న భావనతో ఆ పార్టీ నేతలు వీలైనన్ని ఎక్కువ స్థానాలు తీసుకోవాలని అధిష్టానానికి విన్నవిస్తున్నారని చెబుతున్నారు. ఇప్పటివరకు అధినేత పవన్ అందుబాటులో లేకపోవడంతో తమ మనోగతాన్ని బయటపెట్టని నేతలు తాజాగా మనసు విప్పి మాట్లాడుతున్నారని అంటున్నారు. కొద్దిరోజులుగా అనారోగ్య సమస్యలతో కేరళలో విశ్రాంతి తీసుకున్న పవన్ రెండు రోజుల క్రితమే రాష్ట్రానికి వచ్చారు. ప్రస్తుతం తన సొంత నియోజకవర్గం పిఠాపురంలో పర్యటిస్తున్నారు. ఇక పవన్ ను నేరుగా కలుస్తున్న పలువురు జనసేన నేతలు తమ ఆలోచనలను పంచుకుంటున్నారని అంటున్నారు.

రాష్ట్రంలోని ప్రధానమైన మున్సిపల్ కార్పొరేషన్లలో జనసేన పోటీ చేయాలని ఆ పార్టీ సీనియర్ నేతలు అభిప్రాయపడుతున్నారని, ఇదే విషయాన్ని పవన్ దృష్టికి తీసుకువెళ్లారని అంటున్నారు. మొత్తం 17 కార్పొరేషన్లు ఉండగా, కనీసం ఆరేడు చోట్ల జనసేన పోటీ చేయాల్సిందేనని పార్టీ నేతలు స్పష్టం చేస్తున్నారని చెబుతున్నారు. ఇందులో విజయవాడ, మచిలీపట్నం, కాకినాడ, ఏలూరు, ఒంగోలు, తిరుపతితోపాటు రాయలసీమలోని మరో కార్పొరేషన్ అడగాలని జనసేన నేతలు సూచిస్తున్నారని అంటున్నారు. అయితే ఈ విషయంలో పవన్ ఆలోచన బయటపెట్టకపోయినా కీలక మేయర్ స్థానాల విషయంలో ఆయన కూడా ముఖ్యనేతలతో సమాలోచనలు చేస్తున్నట్లు చెబుతున్నారు.ఇక కార్యకర్తల మనోగతాన్ని అర్థం చేసుకున్న పవన్, ఈ విషయమై పిఠాపురం సభలో పరోక్షంగా ప్రస్తావించినట్లు చెబుతున్నారు. తనకు కృతజ్ఞత ఎక్కువ అని, అదే సమయంలో ఆపదలో ఉన్న వారిని ఆదుకునే దయాగుణం కూడా ఉందని పవన్ చెప్పారు. దీంతో తనపై ఆశలు పెట్టుకున్న ప్రతిఒక్కరికి న్యాయం చేస్తానని పవన్ పరోక్షంగా భరోసా ఇచ్చే ప్రయత్నం చేశారని అంటున్నారు. అయితే పవన్ ఏ ఉద్దేశంతో ఈ వ్యాఖ్యలు చేసినప్పటికి పొత్తుల్లో భాగంగా జనసేన తీసుకోవాల్సిన మేయర్ స్థానాలపై ఆ పార్టీ నేతల్లో భారీ ఆశలు ఉన్నాయని అంటున్నారు.మరోవైపు జనసేన కోరుతున్న స్థానాల విషయంలో కూటమిలోని టీడీపీ నేతలు ఆందోళనకు గురవుతున్నారని అంటున్నారు. ప్రధానంగా విజయవాడ, మచిలీపట్నం స్థానాలు కోరుతుండటంతో టీడీపీ నేతల్లో గుబులు ఎక్కువ అవుతోందని చెబుతున్నారు. మచిలీపట్నం విషయంలో ఆ పార్టీకి పెద్దగా అభ్యంతరాలు లేకపోయినప్పటికీ విజయవాడ సీటుపై కర్చీఫ్ వేసిన వారికి మాత్రం జనసేన నేతల ఆలోచనలు చెమటలు పట్టిస్తున్నాయని చెబుతున్నారు. మరోవైపు ఒంగోలు కార్పొరేషన్ పై కూడా టీడీపీ పెద్ద ఆశలు పెట్టుకుందని చెబుతున్నారు. కానీ ఈ సీటును జనసేన కోరుతుందన్న ప్రచారంతో మేయర్ ఆశావహులు తీవ్ర నిరాశకు లోనవుతున్నారని అంటున్నారు.

**వంద శాతం స్ట్రైక్ రేట్**

ఇక పొత్తుల్లో భాగంగా కూటమి పార్టీల చర్చల తర్వాత పోటీపై క్లారిటీ వస్తుందని జనసేన నేతలు చెబుతున్నారు. ఏదిఏమైనా మూడు పార్టీలు కలిసి పోటీ చేయడంపై స్పష్టమైన అవగాహన ఉన్నందున ఎన్నికల్లో వందశాతం సక్సెస్ కావాలనే లక్ష్యాన్ని జనసేన పెట్టుకున్నట్టు చెబుతున్నారు. అధినేత పవన్ సైతం తనను కలిసిన వారికి ఇదే విషయమై దిశానిర్దేశం చేస్తున్నారని సమాచారం. అసెంబ్లీ ఎన్నికల్లో ఏవిధంగా వంద శాతం స్ట్రైక్ రేటుతో విజయం సాధించామో అదేవిధంగా స్థానిక ఎన్నికల్లో ఫలితాలు రావాలని పవన్ సూచిస్తున్నారని చెబుతున్నారు. ఈ లక్ష్యానికి అనుగుణంగా గెలుపు అవకాశాలు ఉన్న మున్సిపాలిటీలు, కార్పొరేషన్ల జాబితాను తయారు చేయాలని పవన్ ఆదేశించినట్లు చెబుతున్నారు. మొత్తానికి ఎన్నికలు సమీపిస్తున్న కొద్దీ జనసేన నేతల్లో హడావుడి ఎక్కువవుతోందని అంటున్నారు.

# ఆంధ్రప్రదేశ్‌లో 'నంది అవార్డు'ల పునరుద్ధరణపై APFDC కీలక ప్రకటన

**విజయవాడ సెప్టెంబర్ 22, పెన్ పవర్:** ఆంధ్రప్రదేశ్‌లో గత కొద్ది సంవత్సరాలుగా ఆగిపోయిన ప్రతిష్టాత్మక నంది అవార్డుల ప్రదానోత్సవానికి రంగం సిద్ధమైంది. ఈ మేరకు నంది అవార్డుల మహోత్సవానికి సంబంధించి ఏపీ ఎఫ్‌డీసీ (ఖీణజ) చైర్మన్ భరత్ భూషణ్ - ఎండీ విశ్వనాథన్ నేడు మీడియా సమావేశంలో కీలక ప్రకటనలు చేశారు. తెలుగు సినీ, టీవీ, నాటక రంగాలు ఎంతో కాలంగా ఎదురుచూస్తున్న ఈ పురస్కారాలను తిరిగి ప్రారంభించాలని కూటమి ప్రభుత్వం నిర్ణయించినట్లు వారు అధికారికంగా వెల్లడించారు.ఈ సందర్భంగా ఏపీ ఎఫ్‌డీసీ చైర్మన్ భరత్ భూషణ్ మాట్లాడుతూ.. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ సహకారంతో పాటు నందమూరి బాలకృష్ణ ప్రత్యేక చొరవతో ఈ అవార్డులను అందజేయనున్నట్లు తెలిపారు. గతంలో 2012 నుండి 2016 వరకు ప్రకటించి ఆగిపోయిన అవార్డులకు బహుమతి ప్రధానం ఉంటుందని.. అలాగే 2017 నుండి 2024 వరకు ప్రతి సంవత్సరానికి నాలుగు అవార్డుల చొప్పున (రెండు ప్రొడక్షన్, రెండు జ్యూరీ) అందజేస్తామని స్పష్టం చేశారు. అంతేకాకుండా 2025 సంవత్సరానికి సంబంధించిన అవార్డులను తాజాగా పరిశీలించి ప్రకటిస్తామని.. పెండింగ్‌లో ఉన్న ఎన్టీఆర్ తదితర నేషనల్ అవార్డులను కూడా డిసెంబర్ 25 నాటికి అందజేస్తామని తెలిపారు.ఈ ప్రక్రియకు సంబంధించిన విధివిధానాలను వివరిస్తూ.. అక్టోబర్ 12 నాటికి అన్ని దరఖాస్తులను స్వీకరించి.. అదే నెల రెండో వారంలో జ్యూరీ .. అలాగే కమిటీ వివరాలను వెల్లడించనున్నట్లు చైర్మన్ పేర్కొన్నారు. గత మూడు నెలలుగా దీనిపై కసరత్తు జరుగుతోందని తెలిపారు. అలాగే తెలుగు సినిమా రంగానికి మరింత ప్రోత్సాహం అందించేలా రానున్న 20 నుండి 30 రోజుల్లో సింగిల్ విండో విధానాన్ని కూడా ప్రకటిస్తామని ఆయన వెల్లడించారు. టీవీ - నాటక రంగానికి కూడా ఇదే తరహాలో అవార్డులు ఇవ్వనున్నట్లు తెలిపారు.ఏపీ ఎఫ్‌డీసీ ఎండీ విశ్వనాథన్ మాట్లాడుతూ.. అవార్డులకు సంబంధించిన సంఖ్యాపరమైన వివరాలను వెల్లడించారు. 2012 నుండి 2016 వరకు అవార్డులు ప్రకటించినా పంపిణీ జరగలేదని. ఇందులో చలనచిత్ర రంగానికి సంబంధించి సుమారు 288 అవార్డులు, 51 జ్యూరీ అవార్డులు, అలాగే టీవీ రంగానికి సంబంధించి 330 అవార్డులు, 54 జ్యూరీ అవార్డులు పెండింగ్‌లో ఉన్నాయని తెలిపారు. 2017-2024 మధ్య కాలానికి ప్రతి ఏటా ఉత్తమ మొదటి, రెండో చిత్రాలతో పాటు రెండు జ్యూరీ అవార్డులను అందించి ఆ తర్వాతి సంవత్సరం నుండి పూర్తిస్థాయిలో అవార్డులను పునరుద్ధరిస్తామని చెప్పారు.ఈ గొప్ప కార్యక్రమం విజయవంతం కావడానికి చైర్మన్ భరత్ భూషణ్, మంత్రి కందుల దుర్గేష్‌తో పాటు సీఎం చంద్రబాబు, పవన్ కళ్యాణ్, బాలకృష్ణల తోడ్పాటు ఎంతో ఉందని విశ్వనాథన్ కొనియాడారు. అన్ని విభాగాలకు సంబంధించిన పూర్తి వివరాలు అధికారిక వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంటాయని తెలిపారు.

# టీమిండియాతో ఓడినా గర్వంగా ఉంది..

## ప్రపంచ అత్యుత్తమ జట్టుకు చెమటలు పట్టించాం: జపాన్ కెప్టెన్

- టీ20 మ్యాచ్‌లో భారత్‌పై జపాన్ అద్భుత పోరాటం
- కేవలం 2 పరుగుల తేడాతో గట్టెక్కిన టీమిండియా
- ప్రపంచంలోనే అత్యుత్తమ జట్టును చివరి బంతి వరకు నిలువరించడం గర్వంగా ఉందన్న జపాన్ కెప్టెన్
- ఈ గెలుపుతో 200వ టీ20 విజయాన్ని నమోదు చేసిన టీమిండియా



**హైదరాబాద్ పెన్ పవర్:** చారిత్రక టీ20 మ్యాచ్‌లో పసికూన జపాన్ చేతిలో టీమిండియాకు అనూహ్య పరాభవం త్రుటిలో తప్పింది. సానో అంతర్జాతీయ క్రికెట్ గ్రౌండ్‌లో జరిగిన ఈ మ్యాచ్‌లో జపాన్ అద్భుత పోరాట పటిమ కనబరిచింది. చివరి బంతి వరకు ఉత్కంఠభరితంగా సాగిన ఈ పోరులో భారత్ కేవలం 2 పరుగుల తేడాతో గెలిచి ఊపిరి పీల్చుకుంది. ఈ విజయంతో భారత్ తన 200వ టీ20 గెలుపును (సూపర్ ఓవర్‌లతో కలిపి) నమోదు చేసుకుంది.మ్యాచ్ అనంతరం జపాన్ కెప్టెన్ కెండెల్ కడోవాకి-ఫ్లెమింగ్ మాట్లాడుతూ.. తమ జట్టు ప్రదర్శన పట్ల గర్వంగా ఉందని అన్నాడు. "ఇంత దగ్గరగా వచ్చి ఓడిపోవడం కాస్త ఎక్కువ బాధ కలిగిస్తుంది. అయినప్పటికీ, నా అభిప్రాయంలో ప్రపంచంలోనే అత్యుత్తమ జట్టును చివరి బంతి వరకు తీసుకురావడం చాలా ప్రత్యేకమైన విషయం. మా జట్టు ప్రదర్శన పట్ల గర్వపడుతున్నాను" అని తెలిపాడు. భారత కెప్టెన్ శ్రేయస్ అయ్యర్ జపాన్ క్రికెట్ పురోగతిని ప్రశంసించడం తమకు దక్కిన గౌరవంగా భావిస్తున్నామని చెప్పాడు.ఆలస్యంగా ప్రారంభమైన ఈ మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన భారత్‌ను జపాన్ బౌలర్లు 32 పరుగులకే కట్టడి చేశారు. అనంతరం 33 పరుగుల లక్ష్య ఛేదనలో 'ఏదైనా సాధ్యమే' అనే నమ్మకంతో బరిలోకి దిగామని కెప్టెన్ ఫ్లెమింగ్ అన్నాడు. అక్షర్ పటేల్, వాషింగ్టన్ సుందర్, రవి బిష్ణోయ్ వంటి ప్రపంచ స్థాయి స్పిన్నర్లను ఎదుర్కోవడం సవాల్‌గా నిలిచిందని, అయినా చివరి వరకు పోరాడామని పేర్కొన్నాడు. ముఖ్యంగా 17 ఏళ్ల యువ బౌలర్ చార్లీ హింజే 17 పరుగులిచ్చి 2 వికెట్లు పడగొట్టడంపై ప్రశంసలు కురిపించాడు.ఈ మ్యాచ్ నిర్వహణకు సహకరించిన టైటిల్ స్పాన్సర్ సుజుకి, బీసీసీఐ, జపాన్ క్రికెట్ అసోసియేషన్‌కు కృతజ్ఞతలు తెలిపాడు. వాలంటీర్లు, గ్రౌండ్ సిబ్బంది రాత్రంతా శ్రమించి మ్యాచ్‌కు మైదానాన్ని సిద్ధం చేశారని గుర్తు చేసుకున్నాడు. ఈ ప్రదర్శనతో తమలో ఆత్మవిశ్వాసం పెరిగిందని, తదుపరి మ్యాచ్‌లలో గెలిచి ఆసియా క్రీడల్లో నాకౌట్ దశకు చేరుకోవడమే తమ లక్ష్యమని ఫ్లెమింగ్ ధీమా వ్యక్తం చేశాడు.

# ఏకపక్ష ఫైనల్.. భారత్‌కు గోల్డ్ మెడల్:

## శ్రీలంకపై 147 రన్స్ తేడాతో విక్టరీ.. ఆసియా గేమ్స్‌లో తొలి స్వర్ణం






**హైదరాబాద్ పెన్ పవర్:** ఆసియా గేమ్స్ 2026 మహిళల క్రికెట్ పోటీలలో భారత జట్టు సరికొత్త చరిత్ర సృష్టించింది. జపాన్‌లోని నిషిన్ నగరం, కోరోగి స్పోర్ట్స్ పార్క్ వేదికగా జరిగిన హై-వోల్టేజ్ ఫైనల్లో హర్మన్‌ప్రీత్ కౌర్ నేతృత్వంలోని టీమిండియా శ్రీలంకను ఏకంగా 147 పరుగుల తేడాతో చిత్తు చేసి చారిత్రాత్మక స్వర్ణ పతకాన్ని కైవసం చేసుకుంది. ఈ విజయంతో ఆసియా గేమ్స్ 2026లో భారత దేశానికి తొలి పసిడి పతకం లభించింది.

**రికార్డు స్కోరుతో శ్రీలంకకు చెక్:**

టాస్ గెలిచి మొదట బ్యాటింగ్‌కు దిగిన భారత మహిళల జట్టు నిర్ణీత 20 ఓవర్లలో 3 వికెట్ల నష్టానికి 216 పరుగుల భారీ రికార్డు స్కోరు సాధించింది.

స్మృతి మంధాన కిరాక్ బ్యాటింగ్: ఓపెనర్ స్మృతి మంధాన కేవలం 45 బంతుల్లో 5 ఫోర్లు, 7 మైండ్ బ్లాకింగ్ సిక్సర్ల సాయంతో 79 పరుగులు చేసి లంక బౌలింగ్‌ను ముక్కలు చేసింది.

రిచా ఘోష్ ఫినిషింగ్: క్రీజ్‌లోకి వచ్చినప్పటి నుంచి బౌండరీల వర్షం కురిపించిన వికెట్ కీపర్ బ్యాటర్ రిచా ఘోష్ కేవలం 22 బంతుల్లో 6 ఫోర్లు, 3 సిక్సర్లతో 49 పరుగులు చేసి అజేయంగా నిలిచింది.

షఫాలీ వర్మ దూకుడు: మరో ఓపెనర్ షఫాలీ వర్మ (48) ధనాధన్ ఇన్నింగ్స్‌తో ఓపెనింగ్ భాగస్వామ్యానికి స్ట్రాంగ్ సపోర్ట్ ఇవ్వడంతో భారత్ భారీ స్కోర్ సాధించడంలో కీలక పాత్ర పోషించింది.

**69 పరుగులకే కుప్పకూలిన లంక:**

217 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన శ్రీలంకకు ఆరంభంలో కెప్టెన్ చమరి అతపత్తు వేగంగా ఆడే ప్రయత్నం చేసినప్పటికీ, భారత బౌలర్ల కట్టుదిట్టమైన బౌలింగ్ ధాటికి లంక బ్యాటింగ్ లైనప్ పూర్తిగా కుప్పకూలింది. భారత బౌలర్లు పిచ్‌ను అద్భుతంగా వాడుకుంటూ లంకను కేవలం 69 పరుగులకే పరిమితం చేశారు. దీంతో భారత్ 147 పరుగుల భారీ తేడాతో విజయాన్ని అందుకుని గోల్డ్ మెడల్‌ను తమ ఖాతాలో వేసుకుంది.

**వరుసగా రెండోసారి పసిడి అందుకున్న భారత్:**

కొద్ది వారాల క్రితమే ముగిసిన ఉమెన్స్ ఆసియా కప్ 2026 ఫైనల్లో శ్రీలంకను ఓడించిన భారత్, ఇప్పుడు ఆసియా గేమ్స్ 2026 ఫైనల్లో కూడా లంకపై ఘన విజయం సాధించి మరోసారి తమ ఆధిపత్యాన్ని ప్రదర్శించింది.

గత ఆసియా గేమ్స్‌లో స్వర్ణం గెలిచిన హర్మన్‌ప్రీత్ సేన, ఈసారి కూడా టైటిల్‌ను నిలబెట్టుకుని వరుసగా రెండోసారి ఆసియా గేమ్స్ గోల్డ్ మెడల్‌ను ముద్దాడింది.

భారత మహిళల జట్టు విజయంపై దేశవ్యాప్తంగా క్రీడాభిమానులు, ప్రముఖులు సోషల్ మీడియా వేదికగా ప్రశంసల వర్షం కురిపిస్తున్నారు.

# రోహిత్, కోహ్లీ క్రేజ్.. 24 గంటల్లో టికెట్లు ఖతం!







**హైదరాబాద్ పెన్ పవర్:** రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ రీఎంట్రీతో భారత్-వెస్టిండీస్ తొలి వన్డేకు భారీ డిమాండ్ ఏర్పడింది. సెప్టెంబర్ 27న తిరువనంతపురంలోని గ్రీన్‌ఫీల్డ్ స్టేడియంలో జరగనున్న మ్యాచ్ టికెట్లన్నీ విక్రయాలు ప్రారంభమైన 24 గంటల్లోనే అమ్ముడయ్యాయి. స్టార్ క్రికెటర్లను ప్రత్యక్షంగా చూసేందుకు ఫ్యాన్స్ ఆసక్తి చూపిస్తున్నారు.

**కింగ్, హిట్ మ్యాన్ రీఎంట్రీ:**

24 గంటల్లో టికెట్లు ఖాళీ: కేరళ క్రికెట్ అసోసియేషన్ సెప్టెంబర్ 17వ తేదీన తమ అధికారిక ఆన్‌లైన్ ప్లాట్‌ఫామ్ ద్వారా టికెట్ల విక్రయాలను స్టార్ట్ చేసింది. బుకింగ్స్ ఓపెన్ అయిన కొద్దిసేపట్లోనే అభిమానులు క్యూ కట్టడంతో, 24 గంటలు తిరిగేసరికి ఒక్క టికెట్ కూడా మిగలకుండా సేల్ అయిపోయాయి.

**స్టేడియం కిక్కిరిసిపోవడం ఫిక్స్:** సుదీర్ఘ విరామం తర్వాత రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీలను మళ్లీ వన్డే జెర్సీలో ప్రత్యక్షంగా చూసేందుకు అభిమానులు వేయికళ్లతో ఎదురు చూస్తుండటంతో ఈ నెల 27వ తేదీన గ్రీన్ ఫీల్డ్ స్టేడియం హౌస్‌ఫుల్ కానుంది.

**సెప్టెంబర్ 23న తిరువనంతపురం రాక:**

షెడ్యూల్ ప్రకారం, 3 వన్డేల సిరీస్ కోసం భారత్, వెస్టిండీస్ జట్లు ఈ నెల 23వ తేదీ వరకు తిరువనంతపురం చేరుకోనున్నాయి. అనంతరం గ్రీన్ ఫీల్డ్ స్టేడియంలో ప్రాక్టీస్ సెషన్లలో పాల్గొని సెప్టెంబర్ 27న జరగబోయే తొలి పోరుకు సిద్ధమవుతాయి. రీఎంట్రీలో రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీలు విజృంభించి భారీ స్కోర్లు సాధిస్తారని క్రికెట్ ఫ్యాన్స్ ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

# బెబో త్రోబ్యాక్ లుక్‌పై ఫ్యాన్స్ డిబేట్

ప్రముఖ బాలీవుడ్ నటి కరీనా కపూర్ ఖాన్ దేవతా సుందరి రూపాన్ని ఆరాధించని అభిమానులు లేరు. బెబో కరీనా ప్రతి పుట్టినరోజును డెడికేటెడ్ గా జరుపుకునే ఫ్యాన్స్ ఉన్నారు. ఈ ఏడాది మరో కొత్త జన్మదినం సందర్భంగా కరీనాను అభినందిస్తూ -హార్పర్ బజార్- ఒక ప్రత్యేక పోస్ట్‌ను షేర్ చేయగా ఫ్యాన్స్ ఈ పోస్ట్ ని ఇందులోని ఫోటోషూట్ ని వైరల్ గా షేర్ చేస్తున్నారు.-జబ్ వి మెట్- చిత్రంలోని గీత్, -కభీ ఖుషీ కభీ ఘమ్- చిత్రంలోని పూ వంటి యువతరం హృదయాలను దోచిన పాత్రల నుండి.. ఇటీవలి క్రూ, దాయరా సినిమాల వరకు బెబో తన అద్భుతమైన నటనతో దశాబ్దాలుగా మోడరన్ బాలీవుడ్ ఐకాన్‌గా నిలిచిందనడంలో ఎలాంటి సందేహాలు లేవు. కరీనా పుట్టినరోజు సందర్భంగా ఒక పాత కవర్ పేజీకి సంబంధించిన ఫోటోలను గుర్తుచేసుకుంటూ కరీనా గ్లామర్-చరిష్మాను కొనియాడుతూ ఫ్యాన్స్ పోస్టులు పెడుతున్నారు.సోషల్ మీడియాలో ఈ పోస్ట్‌కు అభిమానుల నుంచి విభిన్న స్పందనలు వచ్చాయి. చాలామంది నెటిజన్లు కరీనా కపూర్ గ్లామర్‌ను ప్రశంసిస్తూ హార్ట్- ఫైర్ ఎమోజీలతో తమ ప్రేమను చాటుకున్నారు. బోబో ఉఫ్, దివా అంటూ ఆమె స్టైల్‌ను కొనియాడారు. అయితే









మరికొందరు నెటిజన్లు మాత్రం ఈ లుక్‌పై భిన్నమైన అభిప్రాయాలను వ్యక్తం చేశారు. మొదటి ఫోటో సరిగ్గా లేదని.. ఆ లుక్ కొంచెం భయంగా లేదా గందరగోళంగా ఉందని కామెంట్లు పెట్టారు. మొత్తానికి కరీనా పుట్టినరోజు సందర్భంగా హార్పర్స్ బజార్ ఇండియా పోస్ట్ చేసిన ఈ జ్ఞాపకం నెట్టింట బాగా చర్చనీయాంశంగా మారింది.బాలీవుడ్ బ్యూటీ కరీనా కపూర్ ఖాన్ పుట్టినరోజు సందర్భంగా గ్లోబల్ స్టార్ ప్రియాంక చోప్రా జోనాస్ కూడా ప్రత్యేకంగా జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. సోషల్ మీడియా వేదికగా కరీనా ఫోటోను షేర్ చేస్తూ, --పుట్టినరోజు శుభాకాంక్షలు కరీనా... మీలాంటి వారు ఇంకొకరు ఎప్పటికీ ఉండరు-- అంటూ ప్రశంసలు కురిపించారు. ఈ పోస్ట్‌లో కరీనా ధరించిన కలర్‌ఫుల్ రెయిన్‌బో టోన్డ్ లెహరియా చీర ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఇది తను నటించిన -దాయరా- సినిమా ప్రమోషన్స్‌కు సంబంధించినదిగా కనిపిస్తోంది.

అంతేకాకుండా ఈ లుక్ 2001లో వచ్చిన -జుబైదా- చిత్రంలో కరీనా సోదరి కరిష్మా కపూర్ ధరించిన ఐకానిక్ లెహరియా చీరను (ధీమే ధీమే గావో పాటలో) గుర్తుకు తెచ్చేలా ఉండటం విశేషం.

ఒకానొక కాలంలో కరీనా- ప్రియాంకలను బాలీవుడ్ ప్రత్యర్థులుగా భావించేవారు. -కాఫీ విత్ కరణ్- షోలో కరీనా, ప్రియాంక యాసపై సెటైర్ వేయగా... ప్రియాంక కూడా అంతే ధీటుగా సమాధానం ఇచ్చారు. అయితే కాలక్రమేణా వీరిద్దరి మధ్య ఎలాంటి మనస్పర్థలు లేవని... అంతా సవ్యంగానే ఉందని స్పష్టం చేశారు. ఇక సినిమాల విషయానికి వస్తే.. 2004లో అబ్బాస్-మస్తాన్ దర్శకత్వంలో వచ్చిన సంచలన థ్రిల్లర్ -ఐత్‌రాజ్- చిత్రంలో అక్షయ్ కుమార్ సరసన ఈ ఇద్దరు భామలు కలిసి నటించి ప్రేక్షకులను అలరించారు.

Printed By Published By Gantyada Apparao On Behalf Of Gantyada Apparao, Printed At Sri Sai Ganga Printers And Publications D.No: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Prakasam, Andhra Pradesh - 523001 And Published At published at D.No:10-11G-60/1, Flat No.4, Keelapatla Road Cross, Bangalore ByPass Road,Gangavaram MDL,Palamaneru Chittoor Dist, Editor Gantyada Apparao. PRGI Registration No. " APTEL/25/A4274 " e-mail : editorpenpower@gmail.com, Mobile: 9059465965